

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-8-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 191 పేజీలు : 10+4 వెల : 6.50



పార్లమెంటు వద్ద బిజెపి ఎంపీల 'క్విట్ ఇండియా' 5లో

'కేరళం'గా మారుతున్న కేరళ రాష్ట్రం


## సభలో మణిపూర్ మంటలు



# చర్చకు సిద్ధం

**న్యూఢిల్లీ,ఆగస్టు9:** మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండ జాతుల వైరం అని జాతులమధ్య రగులుతున్న ఈ మారణకాండను సమూలంగా అణిచివేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. లోక్‌సభలో ఇండియా కూటమి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై అధికారపక్షంనుంచి కేంద్రమంత్రి అమిత్‌షా సుదీర్ఘ వివరణ ఇచ్చారు. రెండున్నర గంటలపాటు ప్రసంగించిన ≫2

### మణిపూర్‌లో అగ్గి రాజేయొద్దని విపక్షాలకు అమిత్‌షా హితవు

**సమస్యను రాజకీయం చేస్తున్న రాహుల్**

మైతీ, కుకీ తెగలతోనూ చర్చిస్తున్నాం

లోక్‌సభలో సుదీర్ఘ వివరణ ఇచ్చిన కేంద్ర హోంమంత్రి



# మీరు విద్రోహులు

### భరతమాతను చీలుస్తున్నారు

### అవిశ్వాసంపై చర్చలో ధ్వజమెత్తిన రాహుల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** దేశంలోని భారతీయ జనతాపార్టీ మణిపూర్‌లో భరత మాతను హత్యచేసిందని ఇపుడు హర్యానాను కూడా మంటల్లో కల్చివేస్తోందని కాంగ్రెస్ నాయకుడు ఎంపి రాహుల్‌గాంధీ ధ్వజమెత్తారు. నరేంద్రమోడీప్రభుత్వంపై ఆయన తన వాగ్దాటితో ధ్వజమెత్తారు. అవిశ్వాస తీర్మానంపై ఆయన లోక్‌సభలో జరిగిన చర్చలో పాల్గొంటూ బిజెపి ≫2


రాహుల్ గాంధీపై 'ఫ్లయింగ్ కిస్' ఆరోపణ

స్పీకర్‌కు మహిళా ఎంపిల ఫిర్యాదు! 2లో


## నిధుల కోసం

# సర్కార్ వేట




### నెలకు రూ.25 వేల కోట్ల లక్ష్యం

### వివిధ శాఖలకు టార్గెట్లు

### దగ్గరకొస్తున్న ఎన్నికల పండుగ

**హైదరాబాద్, అగస్టు 9, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నాటికి సంక్షేమ, అభివృద్ధి పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు తెలంగాణ సర్కార్ అవసరమైన నిధులను సమకూర్చునే ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులోభాగంగా ఈ నెల లక్ష్యం 25 వేల కోట్ల రూపాయల మేర రెవెన్యూను అదనంగా సమకూర్చాలని ఎక్సైజ్, రవాణా, వాణిజ్య పన్నులు, భూముల రిజిస్ట్రేషన్లు తదితర కీలకమైన శాఖలకు టార్గెట్లు ఇచ్చింది. కాగా రాష్ట్రంలో అమలు చేయబోతున్న కొత్త, ఇప్పటికే అమలు చేస్తున్న పాత పథకాల నిమిత్తం పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేయాల్సి ఉందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రతీ నెలా ఉద్యోగులకు వేతనాలు, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షన్ సొమ్ములను సకాలంలో ఇచ్చేందుకే ప్రభుత్వానికి గగనమవుతోంది. రాష్ట్ర ఖజానాకు ఆదాయం ఆశాజనకంగా ఉన్నప్పటికీ ఎక్కువ మొత్తం తీసుకొచ్చిన అప్పులు, వాటి కిస్తీలు, వడ్డీలు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు, సామాజిక పెన్షన్లు తదితర వాటికే సరిపోతోంది. ప్రభుత్వానికి నెల నెలా సగటున పన్నులు, పన్నేతర ఆదాయం కింద దాదాపు 11 వేల కోట్ల రూపాయల వరకూ వస్తోంది. వీటికితోడు అప్పులు సగటున 3 నుండి 4 వేల రూపాయల వరకూ చేస్తోంది. అలాగే సంక్షేమ కార్యక్రమాల అవసరాలను తీర్చడానికి వస్తున్న ఆదాయం సరిపోవడం లేదు. దీంతో వివిధ అవసరాలను తీర్చడానికి రిజర్వ్ బ్యాంక్ అందించే ఆర్థిక సహకారంపైన కూడా నిధులకు సంబంధించి తెలంగాణ ఆధారపడి ఉంది. ప్రత్యేక డ్రాయింగ్ సౌకర్యం, అడ్వాన్స్‌లు, ఓవర్ డ్రాఫ్ట్ తదితర వాటిని వినియోగించుకుంటోంది. ఈ విధంగా నెలనెల రాష్ట్రానికి దాదాపు 15వ వేల కోట్ల రూపాయలు సమకూరుతుండగా, ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లకు 4 వేల కోట్లు, అప్పులు, వాటి కిస్తీలకు మరో 4 వేల కోట్ల రూపాయలు, అప్పులకు చెల్లించాల్సిన వడ్డీల కింద ఇంకో 1,800 కోట్ల రూపాయలు, సామాజిక పెన్షన్లకు 1,200 కోట్ల రూపాయలు విధిగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇలా నిధుల సమస్య కారణంగా ప్రస్తు వానాకాలం సీజనుకు సంబంధించి రైతు బంధు నత్తనడకగా అమలవుతోంది. ఇటీవల ప్రారంభించిన ≫2

### చంద్రయాన్-3 రైజింగ్ ఆపరేషన్ విజయవంతం



## జాబిల్లికి ఇక 1437 కి.మీ

# దూరంలోనే..

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 9 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరోసారి చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని జాబిల్లికి దగ్గరగా మళ్లించింది. బుధవారం మధ్యాహ్నం 1 గంట నుంచి రైజింగ్ ఆపరేషన్ జరిపారు. ఇప్పటిదాకా చంద్రునికి దూరంగా 4313 కిలోమీటర్ల పరిభ్రమిస్తున్న ఈ ఉపగ్రహాన్ని 1437 కిలోమీటర్ల దూరం వైపు మళ్లించారు. బుధవారం నాటికి 174 కిలోమీటర్ల దగ్గర దూరం, 1437 కిలోమీటర్ల దూరపు కక్ష్యలో చంద్రయాన్-3 ప్రయాణిస్తోంది. ఈ నెల 14న మధ్యాహ్నం 11.30 గంటల నుంచి 12.30 గంటల వరకు మరోసారి రైజింగ్ ఆపరేషన్ నిర్వహించి జాబిల్లికి అత్యంత సమీప కక్ష్యలోకి చంద్రయాన్-3ని మళ్లిస్తామని ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. 16న ఇంకో ప్రయోగం ఉంటుందని పేర్కొన్నారు. అంతా విజయవంతమైతే ఈ నెల 23న సాయంత్రం 5.47 గంటలకు చంద్రునిపై చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ అవుతుందని ఇస్రో ప్రకటించింది. చంద్రయాన్-3 ప్రయోగంపై ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. పొరపాటు లేకుండా సాఫ్ట్ ల్యాండింగ్ జరిగేలా ప్రణాళికలుసిద్ధంచేసినట్లుఆయన పేర్కొన్నారు. ≫2

# బిఆర్ఎస్‌కు బాస్‌లు గల్లీలో..

### కాంగ్రెస్, బిజెపికి ఢిల్లీలో

### డిపాజిట్లు గల్లంతు చేసి మోడీకి బుద్ధి చెప్పాలి

**నిజామాబాద్‌లో ఐటి టవర్ ప్రారంభించిన మంత్రి కెటిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగసు9:** రాష్ట్రంలో అధికార పక్షంపై ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ గల్లీలో బాసులు ఉంటే... కాంగ్రెస్,.బిజెపోళ్లకు ఢిల్లీలో బాసులు ఉన్నారని పేర్కొన్నారు. ఆఖరికి అది పోయాలన్నా కూడా ఢిల్లీకి పోవాలే అని కాంగ్రెస్,బిజెపి పార్టీలను ఉద్దేశించి కెటిఆర్ విమర్శలు చేశారు. నిజామాబాద్ జిల్లాలో ఐటీ టవర్, న్యాక్ భవనం ప్రారంభించిన అనంతరం పాలిటెక్నిక్ కాలేజీ మైదానంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ సభలో కెటిఆర్ ప్రసంగించారు. బిఆర్ఎస్ పార్టీకి బాసులు తెలంగాణ గల్లీల్లో ఉన్నారని కెటిఆర్ తెలిపారు. మాకు బాసులు ఎక్కడ్నో ఢిల్లీలో లేరని, గల్లీలో ఉన్నారని, మీరు ఒక్కడ చెప్పడమే ఆలస్యం, వెంటనే పనులు అవుతాయన్నారు. రైతుబంధు,రైతుభీమా, దళితబంధు ఆలోచన రాగానే కెసిఆర్ అమలు చేశారు. కల్యాణలక్ష్మీ,షాదీముబారక్ ఆలోచనకు రాగానే అమలు చేసి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం చేశారు. కెసిఆర్ కిట్లు అందుతున్నాయని, 24 గంటల కరెంట్ ఇవ్వాలని ఆలోచన రాగానే వెంటనే అమలు చేశారని తెలిపారు. అదే ఈ ఢిల్లీ పార్టీలకు అవకాశం ఇస్తే ఏమైతదో ఆలోచన చేయండని కెటిఆర్ సూచించారు. బిజెపోళ్లు,కాంగ్రెసోళ్లు నిలబడాలంటే, కూర్చోవాలంటే ఢిల్లీకి పోవాలని అని కెటిఆర్ పేర్కొన్నారు, వాళ్లు ఒక్క హామీ ఇవ్వాలన్నా... దాని అమలు చేయాలన్నా ఢిల్లీకి పోవాలి. వాళ్లు నోరు తెరవాలంటే... తెరిచిన నోరు మూయాలంటే కూడా ఢిల్లీకి పోవాలి. ఎన్నికల్లో సీటు కావాలంటే ఢిల్లీ పోవాలి.గాంధీభవన్ గేటు దాటాలంటే ఢిల్లీ పోవాలి. ఒక రోడ్డు వేయాలంటే ఢిల్లీకి పోవాలి. అదే రోడ్డు మీద కాంగ్రెసోళ్లు,బిజెపోళ్లు తన్నుకుంటే ఆ పంచాయతీ కూడా ఢిల్లీకి పోవాలి. ఈ గబ్బుగాళ్లు నలుగురు ఒక దగ్గర కూర్చోలేరు కానీ, ఇవాళ కెసిఆర్‌ను ఓడగొట్టి,ఏదో పీకి పందిరి వేస్తామని చెప్పి మళ్లా లొల్లి పెగుతున్నారన్నారు. ఢిల్లీ బానిసలైనా కాంగ్రెస్, బిజెపి... తెలంగాణ ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న పోట ఈ రాబోయే ఎన్నిక. పౌరుషం ఉన్న తెలంగాణ బిడ్డలు ఈ ఢిల్లీ గద్దలను తరిమికొట్టాలి అని కెటిఆర్ పిలుపునిచ్చారు. బిజెపి గల్లా పట్టి గల్లీలో నిలదీయాలని, డిపాజిట్లు గల్లంతు చేసి మోదీకి బెద్ది చెప్పాలని మంత్రి కెటిఆర్ విమర్శించారు. అభివృద్ధి చేసే వారిని కులమతాలకు అతీతంగా గెలిపించాలని.. ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చే వారిని ప్రజలు అసలు నమ్మొద్దని అన్నారు. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని దాశరథి జైల్లో బొగ్గుతో రాశారని... అలాంటి



నిజామాబాద్‌లో ఐటి టవర్ ప్రారంభించిన అనంతరం ఉద్యోగులతో మంత్రి కెటిఆర్

పట్టణానికి రూ.50 కోట్లతో కళాభారతి నిర్మిస్తామని మంత్రి కెటిఆర్ హామీ ఇచ్చారు. ఒకప్పుడు నెర్రలు వారిన నేలల్లో నేడు జలధారలు పారుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్‌ను అధిగమించామని...ఇక్కడ ధాన్యం ఉత్పత్తి 69వేల టన్నుల నుంచి 3.5లక్షలకు చేరిందని పేర్కొన్నారు. గత 60 ఏళ్లలో చూడని వాటిని ఈ 9 ఏళ్లలో చూస్తున్నామన్నారు. పెద్దలకు గౌరవించడం హిందూ సంప్రదాయం,ఆధునికుల నాగరికత అని కెటిఆర్ హితబోధ చేశారు. అలాంటిది నిజామాబాద్ ఎంపీకీ పెద్దలను గౌరవించడం కూడా తెలియదని విమర్శించారు. మతం గురించి మాట్లాడి రెచ్చగొట్టడం ఒక్కటే ఎంపీ ఆర్వింద్‌కు తెలుసని ధ్వజమెత్తారు. ప్రతిదానికి హిందూ,ముస్లిం అని మాట్లాడుతూ ప్రజల మధ్య విద్వేషాలు పెంచుతున్నారన్నారు. ఈసారి ≫2

### 'గృహలక్ష్మి' నిరంతర ప్రక్రియ


**-మంత్రి వేముల**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు9:** గృహలక్ష్మి పథకం కింద నిరంతర ప్రక్రియ అని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దరఖాస్తుల విషయంలో ప్రతిపక్షాలు, కొన్ని పత్రికలు అసత్య ప్రచారం చేస్తున్నాయని, వాటిని నమ్మొద్దని ప్రజలకు సూచించారు. ఖాళీ స్థలం ఉన్న ఎవరైనా సరే గృహలక్ష్మి కింద దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుదారులు తమ ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తులు పంపించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం మొదటి దశలో ప్రతి నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు పూర్తయితే... రెండో దశలో దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఇల్లులేని పేదలు ఆందోళన చెందవద్దని.. దశలవారీగా ఇంటి నిర్మాణాల కోసమే ఈ పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. ఈనెల 20వ తేదీలోగా గృహలక్ష్మి పథకం మొదటిదశ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి లబ్ధిదారుల జాబితాను ప్రకటించాలని అధికార యంత్రాంగం నిర్ణయించింది. 10వ తేదీ వరకు వచ్చిన దరఖాస్తులకు మొదటి విడతలో అవకాశం కల్పిస్తారు. పదో తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులను రెండో విడతలో పరిశీలించాలని నిర్ణయించారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో దరఖాస్తులను పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తారు. జిల్లా మంత్రి ఆమోదంతో లబ్దిదారుల జాబితాను సిద్ధం చేస్తారు.

# 'కరెంటు' లడాయి

### ఎపి విద్యుత్ బకాయిలపై కఠిన చర్యలొద్దని కేంద్రానికి హైకోర్టు ఆదేశం

### గడువు పొడిగింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్



**హైదరాబాద్, అగస్టు 9, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌కు చెల్లించాల్సిన విద్యుత్ బకాయిల విషయమై గడువు ముగియడంతో దాన్ని పొడిగించాలంటూ తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో మధ్యంతర పిటీషన్ దాఖలు చేసింది. విద్యుత్‌ను సరఫరా చేసినందుకుగాను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలకు బకాయిలు కింద ఉన్న 6,756.92 కోట్ల రూపాయలను చెల్లించాలంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై తెలంగాణ ప్రభుత్వం గత ఏడాది హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటీషన్‌పై జరిగిన విచారణ సందర్భంగా తెలంగాణపై కఠిన చర్యలు తీసుకోరాదంటూ ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మధ్యంతర ఉత్తర్వుల గడవు ముగుస్తున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు వాటిని హైకోర్టు పొడిగిస్తూ వచ్చింది. ఈ మధ్యంతర ఉత్తర్వుల గడువు కూడా ముగిసిపోవడంతో వాటిని పొడిగించాలంటూ తెలంగాణ ప్రభుత్వం మధ్యంతర పిటీషన్‌ను తాజాగా దాఖలు చేసింది. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల సందర్భంగా రాజ్యసభలో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్కే సింగ్ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బకాయిల విషయమై ఒక ప్రకటన చేస్తూ కోర్టు ఉత్తర్వుల గడువు ముగిసిన నేపథ్యంలో వాటిని వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంతేకాకుండా రాష్ట్రాలకు విడుదల చేసే పనుల వాటా కింద తెలంగాణకు ఇచ్చే నిధుల్లో విద్యుత్ బకాయిలను తగ్గించుకునే సాధ్యాసాధ్యాలపై రిజర్వ్ బ్యాంక్‌కు సైతం ఒక లేఖ రాయనున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో న్యాయ, ఆర్థిక శాఖలతో సంప్రదింపులు జరిపి ఆంధ్రప్రదేశ్‌కు చెల్లించాల్సిన బకాయిలను తెలంగాణ నుండి వసూలు చేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని హైకోర్టు ధర్మాసనం దృష్టికి తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చింది. ప్రస్తుతం మధ్యంతర ఉత్తర్వులు పొడిగించని పక్షంలో కేంద్రం తమపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపింది. ఈ మధ్యంతర పిటీషన్‌పై ప్రధాన న్యాయమూర్తి అలోక్‌అరాధే, జస్టిస్ టివినోద్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం ≫2


అందుకే శరద్ పవార్ ప్రధాని కాలేదు: ప్రధాని మోడీ 5లో


### బియ్యం దారిలో..

# చక్కెర ఎగుమతిపై నిషేధం?



### ధరల నియంత్రణకు ప్రభుత్వం కసరత్తు


**హైదరబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ప్రపంచవ్యాప్తంగా చక్కెర కొరత ఉంది. పండుగల సీజన్ ఇక వినాయక చవితితో ప్రారంభం కాబోతున్నది.ధనిక పేద అనే తారతమ్యం లేకుండా చక్కెర అవకాశలు అందరి ఇంటా పెరిగే అవకాశం ఉంది. పండుగల సీజన్ మొదలు కావ డంతోనే కింటాల్‌కు చక్కెర ధర రూ.200 పెరిగింది. రీటైల్ గా కిలోకు 42 కనిష్ఠంగా 45 గరిష్ఠకు విక్రయిస్తున్నారు. ఇది ఇంకా పెరిగే అవకాశం వుంది. దీనితో కేంద్రం అప్రమ త్తం అవుతోంది. బియ్యం దారిలో చక్కెర ఎగుమతులు కూడా కేంద్రం నిషేధం విధించేం దుకు ప్రకృతి ప్రేరేపిస్తున్నది.మహారాష్ట్ర కర్నాటలక ప్రధాన ఉత్పత్తి ప్రాంతాల్లో చెరుకు సాగుకు అవసమైన వర్షాలు ఈ యేడు కూడా కురియలేదు. ఇది చెరుకు పంట దిగుబడిపై ప్రభావం చూపేలా తయారైందని ఇండియన్ షుగర్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆది త్యజున్‌జున్‌వాలా తెలిపారు.2023-24 సంవత్సరంఓ 3.4శాతం తగ్గుద వుండే అవకాశం వుంది. ఏడాదికి చక్కెర ఉత్పత్తి 31.7 మిలియన్ టన్నులు మాత్రమే ఉంది. దేశీయ అవస రాలకు అందించగలమని ఆయన అన్నారు.అయితే చక్కెర ఉత్పాదక ధరలు ఫ్యాక్టరీవద్దనే గత రెండు మూడు నెలల నుంచి 5-6శాతం క్రమంగాపెంచారు. ప్రపంచవ్యాప్తంగా చెరుకు పంట దిగుబడి తగ్గి శర్కర దిగుబడి తగ్గడంతో ప్రపంచదేశాలు చక్కెర దిగుమతి చేసుకొనేం దుకు దక్షిణ ఆసియా వైపు చూస్తున్నాయి. భారతదేశం కూడా వర్షాభావ పరిస్థితులు తలె త్తడంతో చెరుకు దిగుబడి వరుసగా రెండో సంవత్సరం కూడా తగ్గే అవకాశం వుంది. దీనితో ప్రభుత్వం ఫ్యాక్టరీల వారిగా శర్కర నిలువలు జూలై చివరి వారం నుంచి లెక్కలు తీసుకో వడం ప్రారంభించింది.అక్టోబర్‌నెల నుంచి పంట దిగుబడి చెరుకు గానుగ ఆడించడం ప్రారం భం అవఉతుంది. ప్రభుత్వం దేశీయంగా ధరలు నియంత్రించడానికి చక్కెర ఎగుమతులపై నిషేధం విధించే అవకాశం వుండటంత చెర్కర ఎగుమతి వ్యాపారవర్గాలు ఆందోళన చెందుతున్నాయి.2022-23సంవత్సరంలో కేంద్రప్రభుత్వం 11మిలియన్ టన్నుల చెర్కర ఎగుమతులను కుదించి 6.1మిలియన్ టన్నులకు మాత్రమే పరిమితం చేసింది.

# విలీనం బాటలో షర్మిల పార్టీ?

### కాంగ్రెస్‌తో చేయి కలిపేందుకు సిద్ధం!

### 12న ముహూర్తం ఖరారైందని ప్రచారం

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** కాంగ్రెస్, వైఎస్ఆర్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీని తనలో విలీనం చేసుకొని రెండువైపులా పదునైన కత్తితో ప్రమాదకరమైన సాహసోపేత యుద్ధం చేయడానికి మానసికంగా సన్నద్ధమైనట్లు కనిపిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబుకు స్నేహహస్తం అందించి మహాకూటమి కట్టి విఫలమైన అనుభవనంను త్రోసిరాజని మళ్ళీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం కొంచెం భయం కొంచెం సంతోషం అన్నట్లు సగటు కాంగ్రెస్ కార్యకర్తలో నెలకొంది. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కాంగ్రెస్ పార్టీలో విలీనంపై విభిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. ఆగస్టు 12 షర్మిల పార్టీని విలీనం చేయనున్నారనే ప్రచారం ఊపందుకుంది. 2018లో టిడిపితో పొత్తుపెట్టుకొని మహాకూటమికట్టడమే కొంపముంచిన అనుభవాన్ని క్షేత్రస్థాయి కార్యకర్తలు నెమరేసుకుంటూ భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం నల్లగొండ జిల్లాల కాంగ్రెస్ నాయకత్వం మినహా మిగితా జిల్లాల్లో ఆమెచేరిక వల్ల కలిగే లాభం కంటే నష్టం తీవ్రతపై బెంగపడుతున్నారు. మరోవైపు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కూడా షర్మిలను ఏపి రాజకీయాలకు పరిమితం చేయాలనే కోరుకుంటున్నారు. వైఎస్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి, కర్నాటక కాంగ్రెస్ చీఫ్ డికె శివకుమార్ కూడా ఆమెను ఆంధ్రప్రదేశ్ బాధ్యతలు స్వీకరించేందుకు ఒత్తిడి చేశారు.వైఎస్



చరిష్మాకు ఆయన కూతురు షర్మిల తోడైతే సంస్థాగతంగా కాంగ్రెస్ నిలదొక్కుకుంటుందని తెలంగాణలో ఆమె అవసరం లేదనే రేవంత్ అభిప్రాయం.కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద ఒకవైపు కెవిపి, మరోవైపు పొంగులేటి చర్చలు ఆమె కాంగ్రెస్‌లోకి రావడానికి మార్గం సుగమం అయింది. తెలంగాణలో ఉన్న ప్రత్యేక పరిస్థితిని వివరించడంతో సోనియాగాంధీ కూడా తెలంగాణలో షర్మిల అవసరం పెద్దగాలేదని ఆమెను ఏపి క్రాంగెస్ పార్టీకిఅధ్యక్షురాలుగా నియమిస్తామని చెపినట్లు సమాచారం. షర్మిల ఈ ప్రతిపాదనకు ససెమిరా అనడంతో కాంగ్రెస్ హైకమాండ్ షర్మిల విషయంను కొద్దిరోజులు పక్కన బెట్టారు. గత వారం రోజులుగా ఢిల్లీలో షర్మిల మాకం వేసివుండటంతో ఆమె పార్టీ విలీనంకు పరిస్థితులు మెరుగుపడ్డాయని ప్రచారం జరుగుతోంది. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తే తన కుటుంబానికి సన్నిహితుడైన ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన గెలుపునకు కృషిచేస్తారని ఆమె గట్టి నమ్మకంతో తెలంగాణలో అవకాశం కోసం పట్టుపట్టింది. ఆగస్టు 12న కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో షర్మిల చేరి తన పార్టీవిలీన ప్రకటన చేసే అవకాశం వుందని సమాచారం. కాంగ్రెస్ ఏలాంటి షరతులు లేకుండానే విలీనంకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఐతే షర్మిల కానీ, వైఎస్ఆర్‌టిపివర్గాలుకానీ అధికారికంగా ఇంకా విలీనం, ఆమె చేరిక రోజు విషయం ప్రకటించలేదు.


'మణిపూర్'పై అట్టుడికిన ఉభయసభలు 2లో

# రెండోరోజూ మణిపూర్ సంక్షోభంపై అట్టుడికిన ఉభయసభలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** అవిశ్వాస తీర్మానంపై చర్చ ప్రవేశపెట్టిన రెండోరోజు కూడా పార్లమెంటు ఉభయసభల్లో గందరగోళం నెలకొంది. ప్రశ్నోతరాలసమయం పూర్తిగా కొట్టుకుపోయింది.ఇ మణిపూర్‌లో హింసపూ చర్చకు పట్టుబట్టడంతో రాజ్యసభ కూడా తరచూ వాయిదాలు పడుతూ వచ్చింది. మధ్యాహ్నం 12 గంటలవరకూ మణిపూర్‌మీదనే చర్చనడవాలని పట్టుబట్టిన ప్రతిపక్ష నిరసనలకు వాయిదాపడింది లోక్‌సభలో రాహుల్ మాట్లాడుతూ మీరు భరత మాతను మణిపూర్‌లో హత్యచేసారని పేర్కొనడంపై అధికారపక్షంనుంచి కేంద్రమంత్రి స్మృతి ఇరాని మాట్లాడుతూ మీరు ఎంతమాత్రం ఇండియా కాదనిపరోక్షంగా విపక్ష కూటమిని ప్రస్తావిస్తూ పేర్కొన్నారు. అనేక మంది విపక్ష ఎంపిలు మోడీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మణిపూర్‌సంక్షోభంపై ప్రధాని మౌనవ్రతం వీడాలని, ప్రధానిదే బాధ్యత అని పట్టుబట్టారు. అనంతరం హోంమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రగతిని వివరించారు. గడచిన తొమ్మిదేళ్లలోప్రవేశపెట్టిన ప్రగతిపథకాలను ఏకరువు పెట్టారు. మణిపూర్‌లో హింస అనేది ఇప్పటికిప్పుడు వచ్చింది కాదని, జాతుల వైరమని ఆయన అన్నారు. అశాంతి, దాడులు,హత్యలు, ప్రభుత్వ కార్యాచరణ,శాంతిచర్చలు వంటి వాటిని అమిత్‌షా ప్రస్తావించారు. మణిపూర్‌లో శాంతిస్థాపనకు అన్ని పక్షాలు కలిసి రావాలని తీర్మానించాలన్న విజ్ఞప్తిమేరకు దిగువసభలో తీర్మానం ఆమోదించారు. తర్వాత లోక్‌సభ గురువారానికి వాయిదాపడింది. అదే రాజ్యసభలో ప్రతిపక్షం మొత్తం వాకౌట్‌చేసింది. మణిపూర్ హింసపై సభలో చర్చించేందుకు ప్రభుత్వం వముఖత వ్యక్తంచేస్తోందని పేర్కొంటూ విపక్ష ఎంపిలు వాకౌట్‌చేసారు. ప్రభుత్వం రాజ్యాంగపరంగా ఎస్సీ ఆర్డర్ సవరణ బిల్లు 2023, అనుసంధాన్ నేషనల్ రీసెర్చి ఫౌండేషన్ బిల్లు 2023, డిజిటల్ పర్సనల్ డేటా పరిరక్షణబిల్లు 20న23, కోస్తా అక్వా అధారిటీ సవరణ బిల్లులను ఎగువసభలో బుధవారం ఆమోదించింది. అంతకుముందురాజ్యసభలో మణిపూర్ హింసపైనే విపక్ష సభ్యులు, అధికారపక్షం మధ్య చర్చ సాగింది. ప్రధాని నరేంద్రమోడీ స్వయంగా సభకు హాజరయి మణిపూర్‌పై ప్రకటనచేయాలనికోరారు.

## విపక్షం పై కేంద్ర మంత్రుల బెదరింపులు

### మొన్న మీనాక్షి లేఖి.. నేడు నారాయణ్‌రాణె

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** పార్లమెంటులో కేంద్ర మంత్రులు బెదిరింపులకు పాల్పడటం ఇపుడు దేశవ్యాప్తంగా చర్చకు తావిచ్చింది మొన్న కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి ప్రతిపక్ష సభ్యులకు హెచ్చరికలుచేస్తే తాజాగా మరో కేంద్ర మంత్రి నారాయణ్ రాణే అదే కోవలోకి వచ్చారు. తోటి ఎంపిపై ఆగ్రహం వ్యక్తంచేయడంతో సభా పతి ఓం బిర్లా నారాయణ్‌రాణేను మందలించారు. దీనితోప్రతిపక్షాలు కేంద్రంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తాయి. అవిశ్వాసంపై చర్చలోభాగంగా లోక్‌సభలో కేంద్ర మంత్రి నారాయణ్‌రాణె సంయమనం కోల్పోయారు. ఉద్ధవ్‌ఠాక్రే వర్గానికి చెందిన శివసేనెంపి అర్వింద్ సావంత్‌పై తీవ్ర వ్యాఖ్యలుచేసారు. మోడీ అమిత్‌షాలపై విమర్శలుచేసే స్థాయి అర్వింద్ సావంత్‌కు లేదంటూ లోక్‌సభలో తీవ్ర ఆగ్రమం వ్యక్తంచేసారు. సావంత్‌మీరు కూర్చోండి ప్రధానిమోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షాలపై వ్యాఖ్యలుచేసే స్థాయి మీకులేదు. ఒకవేళ మీరు మాట్లాడితే దానిపరిణామాలు తప్పకుండా ఎదుర్కొంటారని బెదిరించారు.

ఈ సందర్భంగా కలగచేసుకున్న స్పీకర్ ఓం బమిర్లా రాణే చేసిన వ్యాఖ్యలపై మంత్రిని మందలించారు. సరైన పదజాలం ఉపయోగించాలని సూచించారు. సహచర ఎంపిపై నారాయణ్‌రాణె బెదిరింపులకు దిగడంపై విపక్షాలనుంచి విమర్శలు వ్యక్తం అయ్యాయి. నారాయణ్‌రాణె లోక్‌సభలో ఒక కేంద్ర మంత్రిగా కాకుండా రౌడీలా బెదిరించారని, ఆప్ మండిపడింది. మోడీసర్కార్‌నుప్రశ్నిస్తే వెంటనే సభనుంచి సస్పెండ్‌చేస్తారు. ఇలాంటి భాషను వినియోగించిన బిజెపి కేంద్ర మంత్రిని సస్పెండ్‌చేస్తారా అని ఆప్‌నేతలుప్రశ్నించారు. కేంద్ర మంత్రి తన వ్యాఖ్యలతోమోడీప్రభుత్వ స్థాయి ప్రమాణాలను చూపిస్తున్నారని ఠాక్రే వర్గానికి చెందిన శివసేన ఎంపి ప్రియాంక చతుర్వేది ఆగ్రహం వ్యక్తంచేసారు. కొన్నిరోజులక్రితమే కేంద్ర మంత్రి మీనాక్షి లేః చేసిన వ్యాఖ్యలు కూడా ప్రతిపక్షాలకు ఆగ్రహం రప్పించాయి. ఆమె మాట్లాడుతున్న సమయంలో విపక్ష సభ్యులు నిరసనలు తెలపడంతో సైలంట్‌గా ఉండాలి లేకపోతే మీ ఇళ్లకు ఈడీ, సిబిఐ, ఐటిలు వస్తాయని అని బెదిరించారు. ఈవ్యాఖ్యలతో విపక్ష సభ్యులు మొత్తం ఆగ్రహం వ్యక్తంచేసారు.

# రాహుల్‌పై 'ఫ్లయింగ్ కిస్' ఆరోపణ

### స్పీకర్‌కు మహిళా ఎంపిల ఫిర్యాదు!



**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** అవిశ్వాసంపై చర్చ సందర్భంగా లోక్‌సభలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ అనుచితంగా ప్రవర్తించారంటూ బిజెపికి చెందిన మహిళా ఎంపిలు ఆరోపించారు. అవిశ్వాసంపై తన ప్రసంగం పూర్తికాగానే రాహుల్ గాంధీ లోక్‌సభ నుంచి బయటకు వెళుతూ వెళుతూ ఫ్లయింగ్ కిస్ ఇచ్చారంటూ కేంద్రమంత్రి స్మృతిఇరానీ పేర్కొన్నారు. దీనిపై ఆ పార్టీ మహిళా ఎంపిలతో కలిసి స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. అవిశ్వాసంపై చర్చ సందర్భంగా తొలుత రాహుల్ మాట్లాడారు. తన ప్రసంగం ముగిసిన కాసేపటికే ఆయన బయటికి వెళ్లారు. వెళుతూ వెళుతూ ఫ్లయింగ్ కిస్ ఇచ్చారంటూ కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ఆరోపించారు. రాహల్ వైఖరిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. స్త్రీ వ్యతిరేకి మాత్రమే పార్లమెంట్‌లో మహిళా ఎంపిలకు ఫ్లయింగ్ కిస్ ఇవ్వగలరు. అలాంటి విపరీతాలను ఇంతవరకు ఎన్నడూ చూడలేదు. ఆయన మహిళల గురించి ఏం ఆలోచిస్తున్నారో ఈ ప్రవర్తన తెలియజేస్తోంది. ఇది అసభ్యకరమైంది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన తన ప్రవర్తనతో మహిళలను అవమానించారని ఆరోపిస్తూ బిజెపి మహిళా ఎంపీలు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన లేఖపై 20 మంది మహిళా సభ్యులు సంతకాలు చేశారు. స్మృతి ఇరానీని ఉద్దేశిస్తూ ఆయన అసభ్యకరమైన సంజచేశారని అందులో పేర్కొన్నారు. సిసిటివి ఫుటేజీ పరిశీలించి కాంగ్రెస్ నేతపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై బిజెపి ఎంపి పూనమ్ మహాజన్ మీడియాతో మాట్లాడుతూ ప్రెస్ గ్యాలరీలో కూర్చున్నవారికి ఆయన వ్యవహరించిన తీరు కనిపించి ఉంటుంది. ఆ ప్రవర్తన సిగ్గుచేటు. ఒక పార్లమెంట్ సభ్యుడిగా ఎలా ప్రవర్తించాలో తెలిసుండాలి అని విమర్శించారు. ఈ ఆరోపణలను కాంగ్రెస్ వర్గాలు తోసిపుచ్చాయి. ఆయన ఏ ఒక్కరినో ఉద్దేశించి ఆ సంజ్ఞచేయలేదని పేర్కొన్నాయి.

## ఇక 1437 కి.మీ దూరంలోనే..

≫ దిశ భారత్ అనే సంస్థ నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చంద్రయాన్-3లో ల్యాండర్ తన వైఫల్యాలను తానే సరి చేసుకోగలదని, సెన్సార్లతో సహా అందులోని అన్నీ ఫెయిలైనా కూడా ల్యాండర్ చంద్రుని మీద సాఫ్ట్ ల్యాండింగ్ కావడం ఖాయమని స్పష్టం చేశారు. ల్యాండర్ చంద్రునిపై దిగేటప్పుడు గతంలో జరిగిన పొరపాటు పునరావృతం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఇస్రో ఛైర్మన్ వివరించారు.

## 'కరెంటు' లడాయి

≫ విచారణ చేపట్టింది. దీనిపై కౌంటరు దాఖలు చేయడానికి గడువు కావాలని ఆంధ్రప్రదేశ్ తరపు న్యాయవాది కోరగా అందుకు అనుమతినిస్తూ విచారణను ఈ నెల 24వ తేదీ నాటికి వాయిదా వేసింది. అప్పటి వరకూ తెలంగాణపై కఠిన చర్యలు చేపట్టరాదంటూ కేంద్రానికి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

# మీరు విద్రోహులు

≫ ప్రభుత్వంపై నిప్పులు కురిపించారు. భారత్ అంటేనే ఒక వాణి అని హృదయ స్పందన అని మణిపూర్‌లో మీరు ఆ భారత వాణిని చంపివేసారని పేర్కొన్నారు.భరత మాతను మీరు మణిపూర్‌లో చంపేసారని, మీరు విద్రోహులని ఆరోపించారు. నాతల్లి ఒకరు ఇక్కడే ఉన్నారని, మరో తల్లి భరత మాతను మీరు మణిపూర్‌లో చంపేసారని ఆగ్రహం వ్యక్తంచేసారు. అందువల్లనే ప్రధాని మణిపూర్‌కు వెళ్లడంలేదని, మీరు భరత మాత పరిరక్షకులు కాదని, హంతకులని ఆయన మండిపడ్డారు. ప్రధానిమోడీ మణిపూర్‌కువెళ్లడంలేదని, ఎందుకంటే ఆయన మణిపూర్ భారత్‌లో అంతర్భాగంగా గుర్తించడంలేదన్నారు. మణిపూర్‌ను రెండుగా చీల్చేసారని రాహుల్ పేర్కొన్నారు. ఆర్మీని పిలవడం ద్వారా ఒక్కరోజులోనే మణిపూర్ హింసను కట్టడిచేయవచ్చని కానీ అలా చేయలేదని, హింసను రెచ్చగొట్టిందే బిజెపి అని మండిపడ్డారు. రావణుడు రాముడిచే అంతం కాలేదని, ఆతని అహంకారమే ఆతడిని చంపిందని భారత్‌లో మీరు ప్రతిచోటా కిరోసిన చల్లారని, మణిపూర్‌లో మంటలు రేపారని, ఇపుడు హర్యానాలో కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. గురుగ్రామ్, నూహ్ ఘర్షణలను ప్రస్తావించిన రాహుల్ కేంద్ర ప్రభుత్వ వైఫల్యమేనని మండిపడ్డారు. కన్యాకుమారినుంచి జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్‌వరకూ నిర్వహించిన భారత్‌జోడోయాత్రపరంగా తాను ఫిట్‌నెస్‌పై నమ్మబకంతో ఉన్నానని అందువల్లనే తనకు కష్టం కాలేదన్నారు. అయితే ఈ దేశం అహంకారాన్ని ఎంతమాత్రం సహించదని పేర్కొన్నారు. జోడోయాత్రలో తాను కలిసిన ప్రజలనుంచే తనకు బలం వచ్చిందని, వారి బాధలు కష్టాలు తనకు తెలిసాయన్నారు. అప్పట్లో నాలో అహంకారం ఉందని, కానీ ఆ హంకారాన్ని భారత్ ఒక్క క్షణంలో మాయంచేస్తుందని, రెండుమూడురోజుల్లోనే నాకు ఒళ్లు నొప్పులు వచ్చాయని, నాలో అహంకారం మాయం అయిందని, యాత్రలోప్రజలు నాకు అండగా నిలిచారన్నారు. నావద్దకు వచ్చిన ఒకరైతును పంటలబీమా దక్కిందా అని అడిగానని లభించలేదని అన్నాడని, క్షణంలోరైతు మనసులోని బాధను గమనించినట్లుచెప్పాడు. ఆతడి ఆకలిభాధ తనకు తెలిసొచ్చిందన్నాడు. మణిపూర్‌లో హింసకు బలయి నిరాశ్రయులయినవారికోసం నిర్వహిస్తున్న శిబిరాల్లో ఇద్దరిని కలిసానని వారి బాధలు తనను కలిచివేసాయన్నారు. మణిపూర్‌రాష్ట్రాన్ని రెండు ముక్కలుగా వేరుచేసారని, అక్కడి శిబిరాల్లో మహిళలు పిల్లలతో మాట్లాడానని తన ఏకైక బిడ్డను తన ఎదుటే కాల్చి చంపేసారని ఒకమహిళ ఏడుస్తూ చెప్పిందని, రాత్రంతా నాబిడ్డ శవంవద్దనేపడి ఉన్నానని, తర్వాత భయంతో కట్టుబట్టలతో వెళ్లిపోయానని చెప్పింది. మణిపూర్‌లో హింసను కట్టడిచేయ డంలో పూర్తిగా విఫలం అయ్యారని, మీరు దేశభక్తులు కాదని, దేశద్రోహులని మోసగాళ్లని రాహుల్ అధికారపక్షంపై మండిపడ్డారు. ప్రధాని మోడీ దేశ హృదయస్పందన వినడంలేదని, ఆయన ఇద్దరి మాటలు మాత్రమే వింటారని, ఒకరు అమిత్‌షా, రెండోవ్యక్తి ఆదాని అని ఎద్దేవాచేసారు.రావణాసురుడు మేఘనాథుడు, కుంభకర్ణుడి మాటలే వింటాడని అలాగేమోదీ ఆదాని అమిత్‌షా మాటలే వింటారనిఅన్నారు. రాహుల్ వ్యాఖ్యలతో సభలో ఒక్కసారిగా గందరగోళం చెలరేగింది. ప్రసంగం మధ్యలో కేంద్ర మంత్రి కిరణ్‌రిజిజు జోక్యంచేసుకని గతంలోకాంగ్రెస్ పాలకులుచేసిన దానికి రాహుల్ గాంధీ దేశానికి క్షమాపణలుచెప్పాలన్నారు.



నేపాల్‌లో భారీ వర్షాలకు చెరువును తలపిస్తున్న కఠ్మాండులోని రహదారులు

# నిధుల కోసం సర్కార్ వేట

≫ రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం కూడా దాదాపు నిలిచిపోయింది. దళిత బంధు పథకం కూడా అమలు పెండింగ్‌లో పడిపోయింది. వ్యవసాయ రుణాల మాఫీ గత రెండేళ్ల నుండి అమలు చేయకుండా నిలిపివేసింది. ప్రతిపక్షాల వత్తిడితే ఇప్పుడు దీన్ని నెల రోజుల్లోగా పూర్తి చేసేందుకు సిద్ధమైంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఆర్థిక శాఖ 18,241.94 కోట్ల రూపాయల మేర బడ్జెట్ రిలీజ్ ఆర్డర్‌ను ఇటీవల జారీ చేసింది. వాస్తవానికి 2023-24 రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో వ్యవసాయ రుణాల మాఫీకి 6,385.20 కోట్ల రూపాయలను కేటాయించింది. అయితే వార్షిక బడ్జెట్‌లో రుణ మాఫీకి కేవలం 6,385 కోట్ల రూపాయలనే కేటాయించింది. ఇది రుణ మాఫీకి మూలకూ సరిపోదు. రుణ మాఫీ కావాలంటే దాదాపు 20 వేల రూపాయల వరకూ అవసరం ఉంటుందని అంచనా. మరోపక్క తాజాగా వృత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం కూడ ఆగింది. స్థలాలు ఉన్న వారికి ఇళ్ల నిర్మించుకునేందుకు అవసరమైన నిధులు కూడా లేకుండా పోయింది. అలాగే కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సమ్మక సాగర్ తదితర సాగు నీటి ప్రాజెక్టుల పనులను కొంత వరకూ అయినా చేపట్టాల్సి ఉంటుంది. ఇక దళిత బంధు పథకాన్ని 118 నియోజకవర్గాల్లోని 1.30 లక్షల మంది లబ్దిదారులకు అమలు చేయాలంటే భారీగా నిధులు అవసరం ఉంది. అంతేకాకుండా సొంత జాగా ఉన్నవారికి ఇండ్లు కట్టుకునేందుకు గృహలక్ష్మి, మరోపక్క పీఆర్సీ విషయంలో విద్యుత్ ఉద్యోగులు, ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించి రాష్ట్ర ఖజానాకు మరింత నిధుల అవసరం ఏర్పడింది.

# బిఆర్‌ఎస్‌కు బాస్‌లు గల్లీలో..

≫ అర్వింద్ ఎక్కడ నుంచి పోటీ చేసిన డిపాజిట్లు గల్లంతు అవ్వడం ఖాయమని హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్ ధర రూ.450 ఉన్నప్పుడు సిలిండర్‌కు మొక్కాలని అనాడు మోడీ అన్నారని, కానీ ఇవాళ అదే సిలిండర్ ధర రూ.1200కు మోదీ పెంచారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.పెట్రోల్,డీజిల్ ధరలు పెరగటం వల్లే అన్ని నిత్యావసరాల ధరలు పెరిగాయని కెటిఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ వాళ్లు కూడా కెసిఆర్ మీద ఎగబడి మాట్లాడుతున్నారని, కొత్తగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అంటున్నారని ఎద్దేవా చేశారు. 50 ఏళ్ల అధికారంలో ఉన్నది వాళ్లే కదా అని మంత్రి కెటిఆర్ గుర్తు చేశారు. ప్రజలు సంతోషంగా ఉంటే ప్రతిపక్షాలకు చూడ బుద్ధి అయిత లేదని,కాంగ్రెస్ వాళ్లు కూడా కెసిఆర్ మీద ఎగబడి మాట్లాడుతున్నారన్నారు. ఉద్యమకారుల మీద రైఫిల్ తీసుకుని వెళ్లిన రేవంత్‌రెడ్డి తెలంగాణ వాదిని అంటున్నాడని, మూడు గంటల కరెంట్ ఇస్తానన్న కాంగ్రెస్ పార్టీనా.. మూడు పంటలకు నీళ్లు ఇస్తున్న కెసిఆర్‌నా.... మతాల మధ్య మంటలు పెడుతున్న బిజెపినా.. ఎవరు కావాలో ఆలోచించుకోవాలని మంత్రి ప్రజలను ఉద్దేశించి సూచనలు చేశారు.

## కన్వీనర్ కోటాలో 13,139 ఇంజనీరింగ్ సీట్లు ఖాళీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగసు9:** తెలంగాణలో ఇంజనీరింగ్ తుది విడత సీట్లు కేటాయింపు పూర్తయింది. ఇంజనీరింగ్ కన్వీనర్ కోటాలో 70,627 సీట్లను భర్తీ చేశారు. తుది విడత కౌన్సెలింగ్ పూర్తయ్యాక కన్వీనర్ కోటాలో 13,139 సీట్లు మిగిలిపోయాయి. సీటు పొందిన విద్యార్థులు ఈనెల 9 నుంచి 11వ తేదీలోపు కాలేజీల్లో చేరాలి. కన్వీనర్ కోటాలో మిగిలిన సీట్ల భర్తీకి ఈనెల 17 నుంచి ప్రత్యేక విడత కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ఇప్పటికే కన్వీనర్,విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ తెలిపారు. భారీ వర్షాలు, వరదల కారణంగా మరో విడత కౌన్సెలింగ్ నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈనెల 17న స్లాట్ బుకింగ్,18న ధృవపత్రాల పరిశీలన ఉంటుంది. ఈనెల 17 నుంచి 19 వరకు తుది విడత వెబ్ ఆప్షన్లు స్వీకరించి... 23న సీట్లు కేటాయిస్తారు.

## వారం - వర్జ్యం

**10-8-2023 గురువారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
నవమి ఉ.07-32; కృత్తిక ఉ.06-42
వర్జ్యం రా.11-02 ల 12-40
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రశాంతత కరువవుతుంది. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**వృషభం:** కుటుంబ సౌఖ్యం. ఉద్యోగులకు ఉన్నతాధికారుల వత్తిడి అధికం.

**మిథునం:** స్థిరత్వం లోపిస్తుంది. భాగస్వామ్య వ్యాపారులకు సమస్యలు.

**కర్కాటకం:** విద్యార్థులకు శ్రమ అధికం. ఉన్నతాధికారులను కలుస్తారు.

**సింహం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కన్య:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**తుల:** విద్యార్థులకు శ్రమ అధికం. వ్యాపారులు రుణాలు చేయాల్సి వస్తుంది.

**వృశ్చికం:** విదేశీ వస్తువులు కొనుగోలు. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**ధనుస్సు:** కుటుంబ సౌఖ్యం. ఉద్యోగులు ఉన్నతాధికారుల ప్రశంసలు పొందుతారు.

**మకరం:** వ్యాపారులకు బాగుంటుంది. దుర్వ్యసనాలకు దూరంగా వుంటే మంచిది.

**కుంభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# చర్చకు సిద్ధం

≫ అమిత్‌షా విపక్షాల అవిశ్వాసం అర్ధరహితమనిప్రజలను తప్పుదోవ పట్టించేందుకేనని మండిపడ్డారు. మణిపూర్‌పై చర్చకు కేంద్రం సిద్ధంగా ఉందని ఆరుఏన్నరేళ్లగా మణిపూర్‌లో బిజెపి ప్రభుత్వమే ఉందని, మణిపూర్‌లోని తాజా సంఘటనలు బాధకరమని అమిత్‌షా అన్నారు. మణిపూర్‌పై చర్చకు సిద్ధమేనని మొదటినుంచి చెపుతున్నామని ఆయన చెప్పారు. మణిపూర్‌లో అల్లర్లుజరిగినప్రాంతాల్లో పర్యటించిన వారిలో నేను కూడా ఉన్నానని, మొట్టమొదటిసారి పర్యటించింది మంత్రిగా తానేనని అమిత్‌షా వివరించారు. మణిపూర్ సమస్యను రాహుల్ రాజకీయంచేస్తున్నారనిమండిపడ్డారు. మణిపూర్ హింసను కట్టడిచేసేందుకు అక్కడ యుద్ధకాండ కొనసాగిస్తున్న వర్గాలతో చర్చలుజరుపుతున్నామని, హింసాకాండ ఎక్కవ జరిగినా కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకు దాఖలయిన ఎఫ్ఐఆర్‌లు, అరెస్టులే నిదర్శనమని పేర్కొన్నారు. రెండే రెండు తెగలమధ్య ఈ వివాదం సాగుతోందని,మైయిటీ, కుకీలమధ్యనే ఈవైరం నడుస్తున్నందున ఉభయులతోనూ చర్చలుజరుపుతున్నామన్నారు. మణిపూర్‌పై చర్చను నిర్వహించాలని స్పీకర్‌కు సైతం లేఖరాసామని అమిత్‌షా స్పష్టంచేసారు. హింసాకాండను రాజకీయం చేయడం తగదని, శాంతిస్థాపనకు అన్ని పార్టీలు కలిసి రావాలని ఆయన కోరారు. మణిపూర్ అల్లర్లలో 152 మంది చనిపోయారని, 14,898 మందిని అరెస్టుచేసారన్నారు. మణిపూర్ ఘటనలపై 1106 కేసులునమోదయినట్లు చెప్పిన అమిత్‌షా మణిపూర్‌లో ఇద్దరు మహిళల నగ్నఊరేగింపు విడియోను రాజకీయంచేస్తున్నారని, విడియో వెలుగులోకి వచ్చాయచక చర్యలు తీసుకున్నామన్నారు. మైన్మార్, మిజోరాంనుంచి కుకీ ఆదివాసీ శరణార్థులు మణిపూర్‌కు వస్తున్నారని, వేలాదిగా తరలిరావడంతో ఇతర వర్గాల్లో అభద్రతా భావం ఏర్పడిందని, అదే మెయిటీ కుకీలమధ్య దాడులకు దారితీసిందన్నారు. యుపిఎ హయాంలోకూడా జరిగిందని, 1993లో జరిగిన ఘర్షణల్లో 700 మందిచనిపోయారన్నారు. ఏడాదిన్నరపాటు అక్కడ హింస కొనసాగిందని, చాలా సందర్భాల్లో సహాయ మంత్రులే లోక్‌సభలో జవాబిచ్చారని, ఇపుడు ప్రధాని మాట్లాడాలని విపక్షాలు పార్లమెంటు ఉభయసభలను స్తంభింపచేస్తున్నాయని,మే 3వరకూ అక్కడ కర్ఫ్యూవిధించాల్సిన అవసరం రాలేదని,మణిపూర్‌లో ఆరేళ్లుగా బిజెపి ప్రభుత్వం ఉందని, ఉగ్రవాదుల హింసను అంతంచేసిందన్నారు. మణిపూర్ హింసనేపథ్యంలో ప్రధాన కార్యదర్శి, డిజిపిని బదలీచేసామని, సిఎం బీరేన్‌సింగ్ సహకరిస్తున్నారని అందుకే తొలగించలేదన్నారు. ఇపుడు పరిస్థితులు కుదుటపడుతున్నాయని అన్నారు. చర్చలతోనే పరిష్కారం లభిస్తుందని మైయిటీ,కుకీ తెగలకు విజ్ఞప్తిచేస్తున్నామని, హింసనువీడి ప్రభుత్వంతోచర్చలకు రావాలనే కోరుతున్నామని అమిత్‌షా చెప్పారు. షాప్రసంగం తర్వాత లోక్‌సభ గురువారానికి వాయిదాపడింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:09/08/23

DAY - SINGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 371717
2nd Prize Rs.7000/- 04418
3rd Prize Rs.3500/-
11525 22151 23148 38771 46030
47164 60730 75528 85160 99108
4th Prize Rs.200/-
0022 0396 0772 3422 4541 4545 6400
6485 6582 7140
5th Prize Rs.100/-
2079 2452 3796 5436 6534 6728 6858
8206 9327 9839
6th Prize Rs.50/-
0265 1015 3178 4830 6247 8120 9389
0284 1069 3191 4835 6297 8272 9404
0330 1200 3225 4868 6305 8309 9416
0350 1349 3277 4970 6620 8384 9566
0443 2456 3379 5078 6678 8410 9591
0448 2480 3399 5145 6787 8422 9689
0546 2629 3467 5183 6848 8435 9805
0571 2654 3718 5285 7118 8554 9906
0589 2675 3767 5326 7139 8581 9921
0639 2685 3813 5506 7224 8790 9938
0725 2912 4065 5558 7322 8856
0753 2966 4070 5631 7332 8976
0805 3084 4434 6052 7852 9117
0959 3104 4631 6132 7865 9280
0989 3127 4635 6198 8010 9343

DAY - KUIL SERIES Dr No:199
1st Prize Rs.100000/- 966689
2nd Prize Rs.7000/- 71542
3rd Prize Rs.3500/-
17328 18401 41236 51541 60938
67815 70662 83080 94656 98273
4th Prize Rs.200/-
0405 1006 1788 2286 3639 4479 4880
6044 7096 9787
5th Prize Rs.100/-
0505 1389 2623 3034 3285 3881 6586
6943 7376 7895
6th Prize Rs.50/-
0155 1528 2937 5483 6948 7882 8864
0280 1751 3043 5488 7228 7931 9026
0296 1842 3089 5515 7233 7949 9106
0415 1855 3256 5619 7318 8174 9204
0479 1885 3270 5728 7377 8179 9228
0513 1966 3669 5733 7522 8298 9407
0685 2359 3987 5768 7524 8406 9465
0740 2403 4353 5786 7549 8472 9531
0751 2413 4611 6170 7555 8578 9556
0817 2417 4650 6314 7582 8579 9652
0864 2456 4717 6342 7620 8612
0959 2458 4784 6445 7652 8717
1118 2625 4889 6458 7811 8730
1208 2729 4896 6529 7825 8831
1311 2765 5275 6538 7834 8845

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:09/08/23

DAY - ROSA SERIES Dr No:199
1st Prize Rs.100000/- 277316
2nd Prize Rs.7000/- 40168
3rd Prize Rs.3500/-
05961 06470 23641 35384 39228
40288 54617 64644 69165 84466
4th Prize Rs.200/-
0313 1332 3365 4080 4975 5162 5644
6226 7601 8472
5th Prize Rs.100/-
0970 1301 1815 1893 2088 4006 4561
5431 6014 8709
6th Prize Rs.50/-
0101 1066 2919 4754 6929 7944 9027
0181 1186 2951 4883 7031 8114 9032
0254 1192 3217 4987 7203 8313 9166
0334 1261 3298 5004 7233 8391 9329
0456 1341 3328 5049 7287 8436 9364
0464 1511 3330 5437 7397 8454 9536
0467 1722 3353 5746 7464 8482 9567
0522 1813 3527 5865 7475 8496 9584
0572 2117 3581 5988 7729 8499 9866
0705 2420 3691 6239 7730 8618 9981
0725 2452 3798 6704 7775 8619
0734 2543 3942 6723 7820 8648
0768 2641 4052 6742 7821 8666
0807 2747 4226 6829 7902 8782
1010 2758 4491 6894 7939 8845

DAY - DEAR SERIES Dr No:199
1st Prize Rs.100000/- 934651
2nd Prize Rs.7000/- 02226
3rd Prize Rs.3500/-
22974 25178 33644 40400 44825
54405 74502 75384 80336 91561
4th Prize Rs.200/-
0168 1600 2412 2644 2889 3366 7945
8223 9582 9858
5th Prize Rs.100/-
0075 1045 1151 1703 2923 3492 3587
4113 9618 9900
6th Prize Rs.50/-
0068 1520 3326 4938 6866 8672 9383
0197 1887 3329 5222 6882 8773 9461
0201 1965 3645 5355 7021 8866 9483
0337 2018 3667 5477 7045 8995 9529
0438 2206 3798 5540 7051 9045 9538
0604 2216 3824 5570 7439 9114 9546
0617 2246 3825 5741 7472 9133 9552
0781 2325 3862 5785 7571 9138 9866
0957 2523 4119 5862 7888 9152 9955
1017 2781 4203 6124 8037 9197 9965
1025 2807 4301 6223 8284 9226
1034 3071 4306 6322 8394 9234
1251 3124 4584 6529 8464 9267
1450 3223 4639 6589 8610 9293
1514 3261 4791 6792 8668 9357

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:09/08/23

DAY - THANGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 165684
2nd Prize Rs.7000/- 48824
3rd Prize Rs.3500/-
09643 10924 21758 26791 36019
43375 57992 68868 77317 79743
4th Prize Rs.200/-
4440 4777 5432 6191 6544 6789 7370
8114 8618 9958
5th Prize Rs.100/-
0508 0772 2303 2440 2967 5015 6589
7726 8669 9339
6th Prize Rs.50/-
0036 1488 2701 4531 6247 7402 9185
0129 1498 2770 4650 6309 7478 9201
0147 1858 2877 4714 6367 7582 9345
0165 2068 3126 4747 6405 7730 9516
0351 2173 3334 4755 6463 7846 9614
0427 2174 3353 4770 6467 8065 9674
0511 2267 3427 4801 6475 8317 9700
0553 2340 3860 5238 6582 8381 9843
0765 2355 3864 5239 6584 8399 9852
0806 2420 3868 5387 6595 8469 9971
0826 2433 4053 5415 6615 8638
0840 2461 4117 5460 6720 8707
0871 2579 4138 5680 6807 8904
0918 2691 4225 5749 6892 9151
1483 2698 4375 6035 7091 9163

DAY - VAIRAM SERIES Dr No:58
1st Prize Rs.50000/- 386428
2nd Prize Rs.7000/- 22982
3rd Prize Rs.3500/-
05675 07599 10274 21826 35302
39268 40699 60834 91696 99731
4th Prize Rs.200/-
0555 2439 2507 3437 6480 7622 8438
9443 9558 9598
5th Prize Rs.100/-
0176 0599 1117 2397 4077 5602 5943
7291 7481 8888
6th Prize Rs.50/-
0342 2225 3397 5494 6777 8270 9250
0357 2236 3416 5801 6779 8288 9287
0406 2245 3685 5974 6867 8358 9437
1191 2253 3715 5978 6977 8523 9454
1331 2261 3784 6009 7183 8597 9461
1337 2276 3864 6119 7294 8607 9478
1351 2373 4211 6188 7329 8691 9793
1382 2379 4276 6191 7417 8698 9863
1840 2490 4459 6366 7557 8706 9881
1974 2533 4466 6377 7797 8897 9920
2072 2704 4469 6397 7940 8957
2101 2879 4672 6597 7998 9024
2141 2994 4951 6718 8081 9049
2187 3203 5196 6763 8083 9082
2188 3346 5354 6766 8103 9239

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:09/08/23

DAY - NALLANERAM SERIES Dr No:199
1st Prize Rs.50000/- 147187
2nd Prize Rs.7000/- 47792
3rd Prize Rs.3500/-
16736 36212 44490 47979 52002
53898 55214 73617 95005 97183
4th Prize Rs.200/-
0056 0786 0903 1065 1716 1845 2817
2935 5219 6656
5th Prize Rs.100/-
1455 3240 3619 4307 4322 4517 4580
5880 6494 7691
6th Prize Rs.50/-
0365 1747 3678 4485 6380 8357 9365
0418 1770 3692 4655 6476 8467 9374
0423 1907 3736 4743 6521 8530 9639
0446 2098 3765 4763 7203 8554 9653
0749 2208 3779 4859 7272 8578 9728
0912 2305 3823 4937 7550 8600 9766
0970 2309 3836 4956 7556 8636 9791
1113 2458 3992 5240 7689 8790 9809
1206 2544 3993 5346 7876 8913 9811
1328 2697 4004 5628 7993 8944 9911
1394 2750 4137 5630 8076 9081
1415 2805 4147 5821 8161 9125
1673 2878 4253 5958 8207 9166
1699 3259 4401 5990 8286 9337
1746 3677 4436 6192 8331 9353

DAY - MANI SERIES Dr No:58
1st Prize Rs.50000/- 218545
2nd Prize Rs.7000/- 78556
3rd Prize Rs.3500/-
20532 27949 32354 37433 60915
72847 87203 89340 96582 99261
4th Prize Rs.200/-
0170 1181 1891 2800 4737 6056 8023
8947 9047 9094
5th Prize Rs.100/-
2052 2461 2544 5074 5633 5862 6995
7920 8413 9418
6th Prize Rs.50/-
0029 2115 2926 3970 4964 6708 8739
0131 2126 3130 4092 5044 6735 8814
0197 2222 3147 4108 5431 7095 9092
0597 2235 3248 4237 5715 7236 9114
0665 2261 3281 4317 5783 7391 9116
0752 2273 3340 4344 5832 7455 9371
0889 2286 3417 4358 5838 7460 9641
0975 2310 3436 4410 5915 7549 9753
1021 2353 3523 4501 5919 7702 9873
1218 2376 3652 4554 6096 7867 9977
1228 2432 3744 4558 6113 7944
1461 2515 3762 4681 6128 7977
1816 2583 3789 4724 6315 8011
1828 2584 3910 4931 6562 8492
2067 2748 3925 4948 6607 8636

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:09/08/23

DAY - KUMARAN SERIES Dr No:199
1st Prize Rs.50000/- 635817
2nd Prize Rs.7000/- 56721
3rd Prize Rs.3500/-
03965 20068 41210 47838 48611
52707 55839 82846 82964 93719
4th Prize Rs.200/-
0663 2996 3038 3229 3749 3937 4753
6402 8045 8072
5th Prize Rs.100/-
0385 1079 1337 2313 3592 4935 7780
8527 9477 9536
6th Prize Rs.50/-
0084 1719 3857 5873 6988 7766 9430
0308 1769 3915 5887 7094 7853 9497
0537 2041 4052 5993 7102 8003 9624
0581 2073 4179 6026 7173 8068 9628
0611 2141 4268 6038 7176 8195 9730
0648 2215 4304 6149 7323 8437 9842
0783 2311 4481 6294 7339 8445 9853
1324 2364 4581 6467 7417 8449 9919
1352 2392 4836 6508 7442 8539 9969
1383 2703 4918 6565 7447 8547 9984
1431 2910 5115 6612 7469 8784
1464 3200 5117 6621 7500 9197
1569 3372 5173 6644 7505 9240
1578 3564 5607 6863 7547 9297
1589 3577 5868 6938 7750 9373

DAY - VISHNU SERIES Dr No:199
1st Prize Rs.50000/- 554340
2nd Prize Rs.7000/- 73206
3rd Prize Rs.3500/-
04018 10884 24052 24842 35546
42238 45260 54971 82105 96221
4th Prize Rs.200/-
0142 0341 3733 3814 4407 5461 6378
6506 7594 9366
5th Prize Rs.100/-
0010 1371 1625 4020 4197 4557 5419
6672 6780 8023
6th Prize Rs.50/-
0014 1257 2315 3521 6082 7769 9634
0129 1304 2431 3942 6302 8001 9635
0225 1308 2455 4361 6311 8038 9659
0273 1365 2529 4541 6484 8107 9720
0473 1391 2566 4615 6504 8208 9746
0523 1597 2596 4759 6617 8322 9764
0577 1644 2598 4932 6798 8908 9882
0638 1786 2619 5171 7109 8952 9909
0707 1792 2721 5176 7326 8980 9987
0738 2177 2975 5273 7330 9240 9992
0845 2203 3009 5506 7383 9303
0910 2209 3045 5526 7450 9355
0987 2253 3147 5622 7455 9396
1123 2265 3356 5708 7524 9488
1135 2305 3388 5863 7764 9621

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:09/08/23

SWARNALAXMI SERIES Dr No:199
1st Prize Rs.50000/- 843241
2nd Prize Rs.7000/- 54809
3rd Prize Rs.3500/-
19935 21439 32372 43429 43830
54109 65239 76405 87628 98301
4th Prize Rs.200/-
1005 1064 2748 3000 3609 4841 6250
6552 7376 7786
5th Prize Rs.100/-
0986 2461 5154 8057 8526 8687 9020
9383 9449 9477
6th Prize Rs.50/-
0136 1553 3209 5341 6627 8028 9331
0150 1735 3274 5362 6770 8088 9437
0258 1783 3451 5508 6809 8174 9457
0461 1822 3752 5582 6865 8214 9521
0498 1992 3771 5905 7053 8235 9524
0582 2427 3949 5931 7171 8350 9697
0705 2523 3954 5942 7270 8482 9711
0845 2640 4436 6084 7271 8527 9768
0880 2654 4513 6144 7371 8583 9823
1056 2740 4648 6275 7429 8628 9923
1067 2894 4792 6371 7490 8629
1265 2949 4909 6447 7615 8787
1334 2968 5110 6453 7671 8995
1437 3047 5192 6476 7958 9004
1524 3166 5299 6561 7976 9156

DAY - LION SERIES Dr No:58
1st Prize Rs.50000/- 929245
2nd Prize Rs.7000/- 75913
3rd Prize Rs.3500/-
18188 18774 29484 31405 42552
53922 64496 75341 86847 97582
4th Prize Rs.200/-
0508 1449 1921 2170 3776 4364 6326
6645 7767 9668
5th Prize Rs.100/-
0124 0569 0862 1747 3428 8044 8225
8318 9485 9840
6th Prize Rs.50/-
0015 1523 3027 4491 6271 7720 9059
0265 1525 3108 4493 6384 8036 9093
0384 1600 3192 4637 6476 8326 9179
0400 1709 3410 4647 6478 8415 9359
0417 1979 3706 4744 6484 8420 9467
0428 2057 3802 5062 6563 8475 9557
0481 2079 3915 5564 6567 8477 9830
0510 2216 3942 5604 6601 8503 9869
0860 2424 4009 5729 6657 8512 9944
0888 2649 4023 5798 6958 8562 9961
1004 2680 4179 5838 7102 8685
1027 2777 4192 5895 7306 8717
1204 2822 4199 5996 7363 8723
1416 2861 4281 6070 7445 8746
1488 2905 4449 6085 7581 8908

# బిఆర్ఎస్‌కు బి టీం కాంగ్రెస్: బిజెపి రాష్ట్ర ఇంచార్జి తరుణ్‌చుగ్

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), ఆగస్టు 9 ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ తరుణ్ ఛుగ్ అన్నారు. రంగారెడ్డి అర్బన్ జిల్లా పర్యటన సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం దిల్‌సుఖ్‌నగర్‌లోని హోటల్ బృందావన్ ప్రైడ్‌లో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి అధ్యక్షతన జిల్లా ముఖ్య నాయకుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోవైపు కాంగ్రెస్ పార్టీ 2014లో, 2018లో బీఆరెస్‌కి బీ బీటీంలాగా వ్యవహరిం చిందని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు బీఆరెస్ పార్టీలోకి మారారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అవినీతి, కుటుంబ పాలన నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలంటే అది కేవలం బీజేపీతో మాత్రమే సాధ్యం అవుతుందని అన్నారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వ పథకాల ద్వారా దేశ వ్యాప్తంగా ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని వివరించారు. ఎంఐఎం పార్టీ చేతిలో కార్ స్టీరింగ్ ఉందని, అందుకే రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ధ్వజమెత్తారు. క్విట్ ఇండియా మూవ్మెంట్ ద్వారా కుటుంబ పాలనను, అవినీతి, అహంకార పూరిత పాలనను అంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్య దర్శి ప్రదీప్‌కుమార్, కాసం వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, రంగ నరసింహగుప్తా, జిల్లా ప్రధానకార్యదర్శి పిట్టా ఉపేందర్‌రెడ్డి, రాష్ట్రకార్యవర్గ సభ్యులు, జిల్లాపదాధికారులు, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తరుణ్‌చూగ్

# ఆదివాసీల పట్ల ప్రధానికి చులకన భావం

## లిక్కర్ నిక్కర్ పార్టీలు తెలంగాణను దోచుకుంటున్నాయి

## లోక్‌సభలో టిపిసిసి అధ్యక్షుడు ఎంపి రేవంత్ వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఆగస్టు9 ప్రభాతవార్త :** ఆదివాసులు గిరిజనుల పట్ల ప్రధానమంత్రికి చులకన భావమని టిపిసిసి అధ్యక్షుడు, మల్కాజ్‌గిరి ఎంపి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. లోక్‌సభలో అవిశ్వాసన తీర్మాణంపై చర్చలో పాల్గొంటూ నిక్కర్‌పార్టీ, లిక్కర్ పార్టీలు కలిసి తెలంగాణను దోచుకుంటున్నాయని విమర్శించారు. జాతుల మధ్య విభజనను తీసుకొచ్చి మారణహోమంకు కారణమైన ప్రధానమంత్రి నరేంద్రమోడిపై ఆయన మంత్రి మండలిపై ప్రజలకు విశ్వాసం పోయిందని ఆయన ఆరోపించారు. మణిపూర్‌లో కుకిలు మైతీల మధ్య విభజన తీసుకొచ్చారని ఇది గతంలో బ్రిటీష్‌వారు విభజించు పాలించు అనే సిద్ధాంతకు అనుగుణంగా ఇపుడు విభజించు విద్వేషం పెంచు ఓట్లుదండుకో అనే దుర్మార్గపు రాజనీతి అనసురిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో మారణ హోమం జరుగుతుంటే ప్రధాని, హోం మంత్రి కర్నాటకలో ప్రచారంకు వెళ్ళారని ఎన్నికలు ఓట్లు రాజకీయ ప్రయోజనాలే కానీ దేశ ప్రజల మాన ప్రాణాలు రక్షించేందుకు వాళ్ళు దృష్టిపెట్టలేదని అన్నారు. ప్రధానమంత్రి మోడి సభకు రాకుండా తప్పించుకుంటున్నారని ఆదివాసి సమస్యలు వారికి పట్టవని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆదివాసి దినోత్సవం రోజన సభకు రాకుండా ఆదివాసిలను అవమాన పరిచారని ఆయన అన్నారు. వన్‌నేషన్ వన్‌పర్సన్ అనే విధానం మోడి అమలు చేస్తున్నారని బిజెపి సీనియర్‌లను పక్కన బెట్టారని ఆయన అన్నారు.పది సంవత్సరాలుగా ఇచ్చిన హామిలు అమలు చేయలేదని విమర్శించారు.



# నర్సంపేటలో ఘోర ప్రమాదం

## స్కూల్ బస్సును ఢీకొట్టిన జడ్పిఫ్లోర్‌లీడర్ వాహనం

## పెద్ది స్వప్నకు తప్పిన పెను ప్రమాదం, 15మంది పిల్లలకు గాయాలు

**నర్సంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:** నర్సంపేట పట్టణంలో ప్రైవేటు స్కూల్ బస్సును వేగంగా వస్తున్న ఇన్నోవా కారు ఢీకొట్టిన సంఘటన కమలాపూర్ గ్రామ సమీపంలో బుదవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాలు ఈవిధంగా ఉన్నాయి. పట్టణంలోని పాత్‌ఫైండర్ స్కూల్‌కు చెందిన బస్సు 30 మంది పిల్లతో బయలుదేరి పోతుండగా కమలాపురం గ్రామానికి వెళ్లే మూల మలుపు వద్ద జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్నకు చెందిన ఇన్నోవా కారు స్కూల్ బస్సును ఢీకొట్టింది. ఈ బస్సులో 30మంది పిల్లలు ఉండగా దీంట్లో 15మందికి గాయాలయ్యాయి. ఇదిలా ఉండగా పెద్ది స్వప్న కారులోనే స్పృహ తప్పి పడిపోవడంతో ఆమెతో పాటు డ్రైవర్‌ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. గాయపడిన పిల్లలను పట్టణంలోని అమ్మా ఆసుపత్రిలో చేర్పించారు. ఇన్నోవా వాహనంలోని బెలూన్‌లు తెరుచుకోవడంతో పెద్ది స్వప్న ప్రమాదం నుండి బయటపడింది. సంఘటన జరిగిన వెంటనే చుట్టుపక్కల ప్రజలు వందల సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఇంతలో స్థానిక పోలీసులు వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కాగా జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్నను వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా ఆమెకు కాలు ఫ్యాక్చర్ అయినట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గురైన ఇన్నోవా కారు నుజ్జునుజ్జయింది. పోలీసులు విచారణ చేపట్టారు.

# సుబ్రమణ్యస్వామి ఆశీస్సులందరిపై కలగాలి

## తిరుత్తణి మురుగన్‌కు టిటిడి పట్టువస్త్రాలు



**తిరుమల, ఆగస్టు 9ప్రభాతవార్త ప్రతినిధి:** తమిళనాడులోని తిరుత్తణిలో కొలువైన వళ్ళీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామికి తిరుమల తిరుపతి దేవస్థానం పట్టువస్త్రాలు సమర్పించింది. ప్రతి ఏడాది ఆడి మాసంలో ఆడికృత్తిక పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ సాంప్రదాయాన్ని ఆచరి స్తోంది. బుధవారం ఆడికృత్తిక సందర్భంగా సుబ్రమణ్య స్వామికి టిటిడి నుండి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం పట్టు వస్త్రాలను, పండ్లు, పూలు భక్తితో తీసుకెళ్ళి తని కేశన్‌కు సమర్పించారు. తిరుత్తణి ఆలయం వద్దకు చేరుకున్న టిటిడి అధికారులకు తిరుత్తణి ఆలయ ఛైర్మన్ శ్రీధరన్, ఇఒ విజయ,ఇతర అధికారులు స్వాగతం పలికారు. అనంతరం టిటిడి నుంచి అందిన పట్టువస్త్రాలను స్వామివారికి అలంక రించారు. స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసా దాలు అందజేశారు.

తిరుత్తణి ఆలయ అధికారులు టిటిడి ఇఒ ధర్మారెడ్డిని ఆలయసాంప్రదాయంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి తిరుమల ఆలయ పారుపత్తేదార్ తులసీప్రసాద్, అర్చకులు పాల్గొన్నారు. 2006వ సంవత్సరం నుండి తిరుమల ఆలయం నుండి తిరుత్తణి మురుగన్‌కు పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.

# చంద్రబాబు, టిడిపి ముఖ్యనేతలపై కేసు నమోదు

**రాయచోటి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలాగే టిడిపి ముఖ్య నాయకులు 20 మందిపై కేసు నమోదు చేసినట్లు అన్నమయ్య జిల్లా ఎస్పీ గంగాధర్ రావు బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ నెల నాలుగో తేదీన మదనపల్లెల సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ చూసేందుకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుమతి పొందినప్పటికీ ఆకస్మాత్తుగా ప్లాన్ మార్చుకొని మొలకల చెరువు అంగళ్ళ మీదుగా చిత్తూరు జిల్లాలోకి వెళ్లేందుకు ప్రయత్నించారని ఎస్పీ తెలిపారు. నాయనవారి చెరువు వద్ద అక్కడి ఎమ్మెల్యేని కించపరిచేలా చంద్రబాబు వ్యాఖ్యలు చేశారన్నారు. ముదివేడు పరిధిలోని పిచ్చలవాండ్లపల్లి ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకోవద్దని పనులు 90 శాతం పూర్తయ్యాయని చంద్రబాబుకు వినతిపత్రం ఇచ్చేందుకు అంగళ్లలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉమాపతి రెడ్డి 40 మంది వైఎస్సార్సీ కార్యకర్తలతో రోడ్డుపైకి వచ్చారన్నారు. ముందస్తు ప్రణాళికతో భారీగా చేరుకున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వారిపై రాళ్లు కర్రలు, చెప్పులు, కొడవళ్ళు, రాడ్లు ఇతర ఆయుధాలతో దాడి చేసి తరిమికొట్టి గాయపరిచారని ఎస్పీ తెలిపారు.

అంతే కాకుండా చంద్రబాబు నాయుడు కొట్టండి తట్టండి తరమండి వేసేయండి అంటూ కార్యకర్తలను ఉసిగొలిపాడని ఈ దాడిలో వైఎస్సార్సీకి చెందిన అర్జున్ రెడ్డి, మహేష్, చంద్రశేఖర్, శ్రీనివాసులుతో పాటు మరో రైతు గాయపడినట్లు ఎస్పీ తెలిపారు.

ఈ సంఘటన నేపథ్యంలో కురబలకోట మండలం దాదంవారి పల్లెకి చెందిన బి.ఆర్.ఉమాపతి రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముదివేడు పోలీసు స్టేషన్‌లో చంద్రబాబు నాయుడు మరియు మాజీ మంత్రి దేవినేని ఉమా, అమర్నాథ్‌రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, షాజహాన్ బాష, దొమ్మల పాటి రమేష్, కిషోర్ కుమార్ రెడ్డి, గంటా నరహరి, శ్రీరామ్ చినబాబు, శ్రీధర్ వర్మ, ఆర్.శ్రీనివాసుల రెడ్డి, పులపర్తి నాని, ఎం. రాంప్రసాద్ రెడ్డి, ఖాదర్ ఖాన్, వై.సి. రమణ, వైజి సురేంద్ర, రాచకొండ మధుబాబు, పర్వీన్ తాజ్, ఏలగిరి దొరస్వామి నాయుడు, నారాయణస్వామి రెడ్డితో పాటు మరి కొందరిపై క్రైమ్ నెంబర్ 79/2023, 120బి 147, 145, 153, 307, 115, 109, 323, 324, 506 ఆర్/డబ్ల్యు. 149 ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్పీ గంగాధర్‌రావు తెలిపారు. ఈ కేసును ముదివేడు ఎస్.ఐ. షేక్ మోబిన్ తాజ్ విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎపి ఎస్పీ గంగాధర్ రావు

# విజయ్ కుటుంబాన్ని ఆదుకోవాలి: టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లురవి

**హైదరబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త :** హైదరాబాద్ మలక్‌పేట పోలీసుల నిర్లక్ష్యం వల్ల విజయ్ ప్రాణం బలైపోయిందన సకాలంలో స్పందించక దళిత యువకుడిని పోలీసులు అవమాన పరచడంతో ఆత్మహత్యచేసుకున్నారని టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లురవి ఆరోపించారు. దళితుడి ఆత్మహత్యకు కారణమైన పోలీసు అధికారులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. విజయ్ వాళ్ళ అన్నను ఫారూక్ అనే యువకుడు దాడి చేసి గాయపరిస్తే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు పిటి కేసు పెట్టారు. దీనితో ఫారుక్ మళ్ళీ విజయ్‌కు ఫోన్ చేసి గర్భవతి అయిన నీ భార్యను బండరాయితో కొట్టిచంపుతా అని బెదిరించాడు. అంతేకాదు ఫారుక్ కులంపేరుతో తిట్టారు. పోలీసులు స్పందించలేదు. పోలీస్టేషన్ ముందు ఆత్మహత్యకు ఒడిగట్టగా ఆయన ఆసుపత్రిలో చికిత్సపొందుతూ బుధవారం మృతిచెందారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంలో నిరసన తెలిపిన కాంగ్రెస్ దళిత విభాగం ఛైర్మన్ ప్రీతమ్ నాయ్యవాది ఉదయ్‌లను పోలీసు స్టేషన్‌లో ఉంచారని వారిని వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు.

## జవహార్‌నగర్ కీచక పర్వంపై మహిళా కమిషన్, గవర్నర్ సీరియస్

# వివరణ ఇవ్వాలని డిజిపికి ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** నగర శివార్లలోని జవహర్ నగర్‌లో నాలుగు రోజుల క్రితం తప్పతాగిన వ్యక్తి రోడ్డుపై వెళుతున్న మహిళపై అమానుషంగా దాడి చేయడంతో పాటు ఆమెను వివస్త్ర చేసిన ఘటనపై జాతీయ మహిళా సంఘం తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై వెంటనే నివేదిక ఇవ్వాలని రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్‌ను ఆదేశించింది. మరోవైపు ఈ ఘటనపై రాష్ట్ర గవర్నర్ తమిళిసై కూడా ఆరాతీశారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో పాటు నిందితుడిపై తీసుకున్న చర్యలను వెంటనే తనకు తెలపాలని డిజిపికి గవర్నర్ ఆదేశించారు.

# ఎన్నికల్లో మద్యం, డబ్బులు పంచనని కెటిఆర్ ప్రకటించడంపై ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ హర్షం

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాను ఎవరికీ మద్యం పోయించడ ం లేదా డబ్బులు పంచడం వంటివి చేయనని, ప్రజల ఆశీర్వాదం వుంటే గెలుస్తానని లేకుంటే ఇంట్లో కూర్చుంటానని మంత్రి కెటిఆర్ ప్రకటించడంపై ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సమకాలీన రాజకీయాల్లో మంత్రి స్థాయిలో వున్న కెటిఆర్ ఇలాంటి ప్రకటన చేయడం అభినందనీయమని ఆయన తెలిపారు. అయితే ఇదే సమయంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంఎల్ఎలు ఇతర నాయకులు కూడా రాబోయే ఎన్నికల్లో ఇదే విధంగావుంటామని ప్రకటన చేయించాలని ఆయన కోరారు. మద్యం,డబ్బులు పంచకుండా, న్యాయబద్దంగా ప్రచారం చే సే విధంగా తమ పార్టీ నాయకులను బిఆర్ఎస్ పార్టీ కోరాలని ఆయన కోరారు. సక్రమమైన పాలన జరగాలం టే ప్రజలు కూడా ఎన్నికల్లో పోటీచేసే వారి నుంచి ఏమీ ఆశించకుండా ఓటు వేయాలని, అప్పుడే గెలిచిన అభ్యర్థులను ప్రజలు అభివృద్ధి విషయంలో ప్రశ్నించేందుకు అవకాశం వుంటుందని పద్మనాభ రెడ్డి తెలిపారు.




# బాసర ఆర్జీయుకేటి వద్ద ఉద్రిక్తత, టీజెఎస్ విద్యార్థి నాయకుల అరెస్ట్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** బుధవారం రోజున బాసర ట్రిపుల్ ఐటీ వద్ద ఉద్రిక్త వాతాకరణం నెలకొంది. బాసర ట్రిపుల్ ఐటీ ముట్టడి కార్యక్రమం చేపట్టిన టీజేఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ వినోద్ కుమార్ విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి బాసర పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సర్దార్ వినోద్ కుమార్ మాట్లాడుతూ బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థి జాదవ్ బబ్లూ మరణం మీద అనేక అనుమానాలు ఉన్నాయని, ట్రిపుల్ ఐటీ నిత్యం విద్యార్థుల ఆత్మహత్యలకు అడ్డాగా మారిందని, ఒక సంవత్సర కాలంలో నలుగురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడినా కూడా కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటి దాకా కనీసం స్పందించలేదని ఆరోపించారు. విద్యార్థుల ఆత్మహత్యల మీద హైకోర్టు సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపించాలని, జాదవ్ బబ్లూ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ట్రిపుల్ ఐటీ ముట్టడి కార్యక్రమం నిర్వహించి టీజేఎస్ విద్యార్థి విభాగం నేతలను అరెస్ట్ చేసి బాసర పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో వి.జే.ఎస్ రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసిరాం, నాయకులు మినాజ్,రాజు, శ్రీనివాస్, చందు తదితరులు ఉన్నారు.

# నేడే టిటిడి నూతన ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి బాధ్యతలు

**తిరుమల,ఆగస్టు 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వ రస్వామి సేవకుడిగా, టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా నియమితులైన తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి గురువారం (నేటి ఉదయం)ఆలయంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఉదయం 11.44 గంటలకు సుముహూర్తాన భక్తులసేవకు పునరంకితం కానున్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు టిటిడి అధికారులు చేపట్టారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి భూమన చేత ప్రమాణస్వీకారం చేయించనున్నారు.

# టిటిడికి ఝులారియా మఠం విరాళం



**తిరుమల,ఆగస్టు 9ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ ధార్మికసంస్థ తిరుమలతిరుపతి దేవస్థానంకు ఝులారియా మఠం విరాళాలందించింది. మఠం తరపున ఘనస్వామ్చారి స్వామి 11లక్షల రూపాయలు డిడిని బుధవారం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. తిరుపతిలో జరుగుతున్న మహాలక్ష్మియజ్ఞం కార్యక్రమంలో భాగంగా ఈ విరాళాలను అందించారు.

# ఎపి మాజీ సిఎంపై తప్పుడు కేసులు బనాయిస్తారా!?

## తిరుపతిలో టిడిపి ఎఫ్ఐఆర్ నమూనా కాపీలు దగ్ధం



**తిరుపతి,ఆగస్టు 9ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నాలుగేళ్ల వైఎస్సార్సీ ప్రభుత్వంలో సాగు,తాగునీటి ప్రాజెక్టుల నిర్వాకంపై పరిశీలించేందుకు యాత్రచేపట్టిన టిడిపి జాతీయ అధ్యక్షుడు,మాజీ సిఎం చంద్రబాబునాయుడు పర్యటనలో ఈనెల 4వతేదీ అంగళ్ళులో దాడిజరగడం,తదనంతరం పోలీసులు ఏకంగా చంద్రబాబు,మరికొందరు నేతలపై కేసులు నమోదు చేయడాన్ని టిడిపి నేతలు మండిపడ్డారు.ప్రధాన ప్రతిపక్షనేత పర్యటన సమయంలో పోలీసులు భారీ భద్రత కల్పించి, అధికార వైసిపి నేతలు కవ్వింపు చర్యలకు పాల్పడకుండా గృహనిర్భందం చేయాల్సిన పోలీసులు దగ్గరుండి వైసిపి నేతలతో దాడిచేయించడం జరిగిందని ఆరోపించారు. దీనిపై నాలుగురోజుల తరువాత అన్నమయ్యజిల్లా పోలీసులు చంద్రబాబుపై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ తిరుపతిలో బుధవారం ఉదయం టిడిపి నేతలు ఇన్‌ఛార్జి సుగుణమ్మ, నరసింహయాదవ్, ఆర్‌సి మునికృష్ణ, సూరాసుధాకర్‌రెడ్డి, ఆర్‌పి శ్రీనివాసులు, వట్టికుంట చిన్నబాబు, మహేశ్‌యాదవ్, ఊకా విజయకుమార్, దంపూరి భాస్కర్‌యాదవ్, కుమారమ్మనల్లజెండాలు చేతబట్టి ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అంతేగాక ఎఫ్ఐఆర్ నమూనా కాఫీలను దగ్ధం చేశారు. వైసిపి పాలనలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారని, వైసిపి నేతలు ,కార్యకర్తలు పథకం ప్రకారం టిడిపి నేతలపై దాడులు చేసి, పోలీసులపై రాళ్ళు రువ్వడం, పోలీసులు టిడిపినేతలపై రాళ్ళు రువ్వారన్నారు. దీనిపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి డైరెక్షన్‌లో పోలీసులు దాడికి దిగడం హేయమైన చర్యఅన్నారు.ఏకంగా నాలుగురోజుల తరువాత టిడిపి నేతలపై కేసులు నమోదు చేయడం వైసిపి నేతలకు ప్రజల్లో ఆదరణ లేదనే భయంకు నిదర్శనమన్నారు. ఈ అక్రమకేసులు ఇలాగే కొనసాగితే ప్రజలు తిరగబడుతారన్నారు.

# విశాఖ ఎన్ఐఎ కోర్టులో 29న కోడికత్తి కేసు విచారణ

**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్‌పై కోడికత్తితో హత్యాయత్నం కేసు తాను విచారణ చేపట్టడం సాధ్యం కాదని విజయవాడ ఎన్ఐఏ కోర్టు న్యాయమూర్తి స్పష్టం చేసారు.సీఎం జగన్‌పై విశాఖ ఎయిర్ పోర్టులో శ్రీను అనే వ్యక్తి కోడికత్తితో హత్య చేసేందుకు ప్రయత్నం చేసారు. ఈ కేసును విచారిస్తున్న విజయవాడ ఎన్ఐఏ కోర్టు విచారణకు విశాఖ ఎన్ఐఏ కోర్టుకు బదిలీ చేసింది.విజయవాడలోని ఎన్ఐఏ కోర్టులో విచారణ బాధ్యతలను చూడాలంటూ నిందితుడు తరపు న్యాయవాది సలీం న్యాయమూర్తి ఏ.సత్యా నంద్‌ను కోరుతూ పిటిషన్ వేసారు.కర్తార్ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసులో జడ్జి పదవి విరమణ చేసినా విచారణ చేపట్టారని గుర్తు చేసారు.

యితే కోడికత్తి కేసు విచారణపరిధి వేరే కోర్టుకు మారుస్తూ ఉత్తర్వు వచ్చినందున తాను విచారణ చేపట్టడం సాధ్యం కాదని న్యాయమూర్తి ఏ.సత్యానంద్ స్పష్టం చేసారు.ఈ కేసువిచారణ ఈ నెల 29న విశాఖ కోర్టులో జరుగుతుందని న్యాయమూర్తి స్పష్టం చేసారు.

# నీటి గుంతలో పడి ఇద్దరు విద్యార్థులు మృతి

## అక్రమ తవ్వకాలతో అమాయక విద్యార్థులు బలి

## రెండు కుటుంబాల్లో విషాదం మిగిల్చిన మట్టి గుంతలు

**కోదాడ రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త :** ప్రైవేట్ వ్యక్తులు, కాంట్రాక్టర్లు తమ స్వలాభం కోసం స్వంత పనులకై ప్రభుత్వ భూములలో అక్రమంగా మట్టిని తవ్వడంతో ఏర్పడిన నీటి గుంతలో పడి ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామ శివారులో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రెడ్లకుంట గ్రామానికి చెందిన చిర్రా తిరపయ్య సునీత జీవాలు సాదుకుంటూ జీవనం సాగించే వారు. కోదాడలో ప్రభుత్వ హాస్టల్‌లో ఉండి హైస్కూల్‌లో 7వ తరగతి చదువుతున్నాడు. జ్వరం రావడంతో గ్రామంలోని ఇంటికి వచ్చాడు. పోలంపల్లి స్వామి దంపతులకు ఇద్దరు కుమారులు కాగా వారిలో పెద్ద కుమారుడైన పోలంపల్లి అనిల్‌కుమార్(13) కాపుగల్లు గ్రామంలో పదవ తరగతి చదువుతున్నాడు. అనిల్, ఉపేందర్‌లు స్నేహితులు కావడంతో అనిల్‌కు సంబంధించిన గేదెలు మేపడానికి వచ్చి మట్టి తీసిన గుంతలో పడి మృతి మృతి చెందారు. అనిల్‌కుమార్ తల్లి అన్నపూర్ణ అనిల్‌ను ఇంటికి పంపిద్దామని గేదెల వద్దకు వెతుక్కుంటూ వచ్చింది. గేదెలు మాత్రమే కనిపించడంతో కంగారు పడి వారి కోసం వెతుకుతున్న క్రమంలో మట్టి గుంట వద్ద పిల్లల ఆనవాళ్లు, చెప్పులు కనిపించడంతో తల్లి కేకలు వేయడంతో గ్రామస్తులు హుటాహుటిన సంఘటనా స్థలానికి వచ్చి గుంతలో దిగి పిల్లల మృతదేహాలను బయటకు తీశారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. ప్రభుత ్వ స్థలంలో కొంత మంది అక్రమార్కులు మట్టి తవ్వకాలు చేపడుతూ గుంతలు పూడ్చకుండా వదిలేయడంతో వాటిలో పడి అనేక మంగది మృత్యువాత పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, బంధువులు ఆందోళన నిర్వహించారు. అక్రమ తవ్వకాలకు కారణమైన వారిపై ఫిర్యాధు చేస్తే వారిపై చట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.


**ZUARI FARMHUB LTD.**
Regd. Office: Jai Kisaan Bhawan, Zuarinagar, Goa - 403726, INDIA

**100% నీటిలో కరిగే ఎరువుల మిశ్రమాల నిలువ మరియు అమ్మకం గురించి సూచన**

FarmHUB

సాధారణ ప్రజానికానికి మేము సంతోషిస్తూ తెలుపుతున్నదేమనగా, వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా 24 అక్టోబర్ 2015 నాడు జారీచేసిన ఆర్డర్ నం.2900 (E) ప్రకారం మరియు దాని సవరణను రెఫర్ చేస్తూ జువారి ఫామ్ హబ్ (ZFL) వారు 100 శాతం నీటిలో కరిగిపోయే ఎరువుల మిశ్రమాల నిలువ ఇంకా అమ్మకం తెలంగాణలో ప్రారంభిస్తున్నారు.

| | Grades | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Specification / Composition | NPKS with Micronutrients 15:05:20:06 | NPKS with Micronutrients 15:10:15:05 | NPKS with Micronutrients 14:06:21:04 | NPKS with Micronutrients 12:08:24:03 | NPKS with Micronutrients 12:27:00:08 | NPK with Micronutrients 05:14:30 | NPK with Micronutrients 05:30:28 | NPKS with Micronutrients 05:05:44:7.0 | NPKS with Micronutrients 00:20:40:8.0 | NPK with Micronutrients 05:25:35 | NPK 15:05:20 | NPK 15:10:15 | NPK 14:06:21 | NPK 12:08:24 | NPK 12:27:00 | NPK 05:14:30 | NPK 05:30:28 | NPK 05:05:44 | NPK 00:20:40 | NPK 05:25:35 | NPK 15:15:15 | NPK 05:25:15 | NPK 06:12:36 | NPK 28:28:0 | NPK 14:14:14 |
| 1 | Moisture per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 2 | Total Nitrogen per cent by weight, minimum | 15.0 | 15.0 | 14.0 | 12.0 | 12.0 | 5.0 | 5.0 | 5.0 | - | 5.0 | 15.0 | 15.0 | 14.0 | 12.0 | 12.0 | 5.0 | 5.0 | 5.0 | - | 5.0 | 15.0 | 5.0 | 6.0 | 28.0 | 14.0 |
| 3 | Water soluble Phosphorous(as P2O5) per cent by weight, minimum | 5.0 | 10.0 | 6.0 | 8.0 | 27.0 | 14.0 | 30.0 | 5.0 | 20.0 | 25.0 | 5.0 | 10.0 | 6.0 | 8.0 | 27.0 | 14.0 | 30.0 | 5.0 | 20.0 | 25.0 | 15.0 | 25.0 | 12.0 | 28.0 | 14.0 |
| 4 | Water soluble Potassium(as K2O) per cent by weight, minimum | 20.0 | 15.0 | 21.0 | 24.0 | - | 30.0 | 28.0 | 44.0 | 40.0 | 35.0 | 20.0 | 15.0 | 21.0 | 24.0 | - | 30.0 | 28.0 | 44.0 | 40.0 | 35.0 | 15.0 | 15.0 | 36.0 | - | 14.0 |
| 5 | Sodium(as Nacl) per cent by weight on dry basis, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 6 | Matter insoluble in water per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 7 | Sulphur (as S) per cent by weight, minimum | 6.0 | 5.0 | 4.0 | 3.0 | 8.0 | - | - | 7.0 | 8.0 | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - |
| 8 | Magnesium(as MgO) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - |
| 9 | Zinc (as Zn) per cent by weight, minimum | 1.0 | 1.0 | 1.0 | 1.0 | 1.0 | 1.0 | 1.0 | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - |
| 10 | Iron (as Fe) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - |
| 11 | Boron(as B) per cent by weight, minimum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.1 | 0.1 | 0.1 | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - |
| 12 | Molybdenum (as Mo) per cent by weight, minimum | - | - | - | 0.001 | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - |
| 13 | Total chloride(as Cl) per cent by weight on dry basis, max | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 |
| 14 | Lead(as Pb) per cent by weight, maximum | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 |
| 15 | Cadmium(as Cd) per cent by weight, maximum | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 |
| 16 | Arsenic(as As) per cent by weight, maximum | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 |

వార్త

నాలుక పొడవు మూడు అంగుళాలే అయినా, ఆరడుగుల ఎత్తు మనిషిని అవలీలగా చంపగలదు.

- జపాన్ సూక్తి

# చూసేవారే కానీ చేసేవారేరి?

అవసరానికి రాని చుట్టాన్నే కాదు దేవుడిని కూడా వదిలేయమని సుమతీ శతకకారుడు అన్నారు. ఎంతో అనుభవంతో చెప్పిన మాటలివి. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాల్సిన బాధ్యతను గుర్తు చేసేందుకే సుమతీశతకకారుడు ఈ వ్యాఖ్యలు చేశారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిన గురుతర బాధ్యత పాలకులపై ఉంది. హోదా అనేది సౌకర్యాలు అనుభవించడానికి కాదు. అంతకుమించిన బాధ్యత ఉంది. ప్రస్తుతం గోదావరి వరదలు సృష్టించిన బీభత్సంలో సర్వంకోల్పోయి కట్టుబట్టలతో మిగిలిపోయి అల్లాడుతున్న బాధితులను ఆదుకోవడంలో పాలకులు ఆశించినమేరకు వ్యవహరించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. వరద ప్రాంతాల్లో అధికారుల, నాయకులు పర్యటనకు కొదవ లేదు. తెలుగురాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు అంతోఇంతో తక్షణ సహాయం అందించి చేయూతనిస్తున్నా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు గురవుతున్నది. ఇంతపెద్దఎత్తున భారీ నష్టం జరిగి, సర్వం కోల్పోయి సహాయం కోసం ఎదురుచూస్తున్న వారిని కనీసం ఆకాశమార్గంలో వచ్చి అయినా హెలికాప్టర్ నుంచి తొంగిచూసే సమయం, తీరిక కేంద్ర పెద్దలకు లేకుండాపోవడం పట్ల విమర్శలు వెల్లుబుకుతున్నాయి. అయితే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాత్రం తన శక్తివంచన లేకుండా తిరుగుతున్నారు.ప్రకటనలు ఇస్తున్నారు. కష్టాల కడలిలో ఉన్నవారిని తక్షణం ఆదుకునేందుకు కేంద్రం తాత్కాలిక సహాయం ఇప్పటివరకు ప్రకటించకపోవడం అత్యంత దురదృష్టకరం. అయితే విపత్తులకు సంబంధించిన నిధులు రాష్ట్రప్రభుత్వం వద్ద ఉన్నాయని వాటిని వెచ్చించాల్సిందిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సూచిస్తున్నా అందుకు ఎన్నో నిబంధనలున్నాయని రాష్ట్రప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. ఏమైతేనేం ఎట్టకేలకు ఉన్నత అధికారుల బృందాన్ని కేంద్రం పంపింది. వరద ప్రాంతాల్లో వారు తిరిగి కష్టనష్టాలను ప్రత్యక్షంగా చూసి పర్యటన ముగించుకొని ఢిల్లీ చేరుకున్నారు. వారు నివేదికలు అందించిన తర్వాత పరిశీలించి కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తుంది. గతంలో ఎన్నోసార్లు ఇలాంటి ఎన్నో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులను ఆదుకునేందుకు తాత్కాలిక సహాయం ప్రకటించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇక రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహాయసహకారాలు కూడా బాధితులు ఆశించిన స్థాయిలో లేవు. గతంలో ఇలాంటి విపత్తులు సంభవించినప్పుడు ఆయా జిల్లా కలెక్టర్లు ఎంతో కొంత చొరవ తీసుకొని పరిస్థితులు పరిశీలించి అప్పటికప్పుడు అన్నార్తులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టేవారు. అవసరం అనుకుంటే అక్కడికక్కడే కొన్ని నిధులు మంజూరు చేసి బాధితులకు అందించే ప్రయత్నం చేసేవారు. ఇప్పుడు కూడా కొందరు కలెక్టర్లు అలాంటి ప్రయత్నం చేస్తున్నా చాలామంది పై అధికారుల ఆదేశాల కోసంఎదురుచూస్తున్నారు. ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. ఇక ప్రజాప్రతినిధులు ఎందరో పరామర్శల పేరుతో వరద ప్రాంతాల్లో పర్యటించి బాధితులను ఓదార్పులతో వాచావాత్సల్యం చూపిస్తున్నారు. వచ్చి వెళ్లేవారే తప్ప తమను ఆదుకునేవారు కన్పించడం లేదని బాధితులు వాపోతున్నారు. గ్రామాలకు గ్రామాలే మునిగిపోయి బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి సర్వం కోల్పోయిన ప్రజలను ఆదుకోవడంలో విఫలమవుతున్నారనే విమర్శలు వెల్లుబుకుతున్నాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అవసరం మేరకు యుద్ధ ప్రాతిపదికపై చేపట్టాల్సిన యంత్రాంగం ఆదేశాల కోసం ఎదురుచూడడం విడ్డూరంగా ఉందని బాధితులు వాపోతున్నారు. ఇప్పటికీ ఈ పరిస్థితులు కొన్ని గ్రామాల్లో దారుణంగా ఉన్నట్లు వార్తలు అందుతున్నాయి. గోదావరితోపాటు ఉపనదులు, వాగులు, వంకలలో వరద తగ్గుముఖం పట్టినా బురద నీరు ఇంకా గ్రామాలను పూర్తిగా వదిలిపెట్టలేదు. ఎవరికి వారు ఇళ్లల్లో నుంచి నీరు బయటకు తోడిపోసుకుంటున్నారు. మరికొందరు ఈ బురదను బయటకు చేర్చేందుకు వేలాది రూపాయలు ఖర్చు చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మరోవైపు దోమలు ప్రబలి వ్యాధులు సోకు తున్నట్లు వార్తలు అందుతున్నాయి. వైద్యబృందాలను ఆ ప్రాంతాలకు పంపినట్లు చెప్తున్నారు కానీ అవి క్షేత్రస్థాయిలో ఎలా పనిచేస్తున్నాయనడంలో పర్యవేక్షణ లోపం కన్పిస్తున్నది. ఇది ఇప్పుడు వర్షాకాలం ఆరంభంలోనే ఉంది. సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు మొదటివారం వరకు వర్షాలు విజృంభించే అవకాశాలున్నాయనే వార్తలు బాధితులను మరింత ఆందోళనకు గురిచేస్తున్నది. ఇప్పటికే వందలాది ఇళ్లు కూలిపోయాయి. అధికార లెక్కల ప్రకారం నాలుగు డజన్ల మంది ప్రాణాలు కోల్పోయారు. నీళ్లల్లో నాని నామమాత్రంగా నిలిచిఉన్న ఇళ్లు ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి. మళ్లీ వర్షాలకు ఇవి తట్టుకోగలుగుతాయా అనేది అనుమానమే. వరద ప్రాంతాల్లో రోజువారీ కూలీలు, చిన్నాచితక వ్యాపారుల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. పొయ్యి మీదికే కాదు పొయ్యి కిందికి కూడా దొరకని పరిస్థితులున్నాయి. మరొకపక్క పశుగ్రాసం కొరత తీవ్రంగా ఉంది. తాగునీటి సమస్య తారాస్థాయిలో ఉంది. బోరుబావులతోసహా మంచినీటి వనరులు కలుషితమయ్యాయి. ఇలాంటి సమస్యలు ఎన్నోఉన్నాయి. దీనిని రాజకీయంగావాడుకునేందుకు ఎందరో నాయకులు, పార్టీలు ఉండనే ఉన్నాయి. పాలక పెద్దలు క్షేత్రస్థాయిలో బాధితులు పడుతున్న కష్టనష్టాలను పరిగణనలోకి తీసుకుని తక్షణ సహాయానికి నడుం కట్టాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా అక్కరకు రాని చుట్టం ప్రజలకు గుర్తురాక తప్పదు.

మంచి మాటలకు అధిక యోగ్యత, స్వల్ప వ్యయం ఉంటుంది.



జార్జి హెర్బర్ట్

ఎలా పొందాలో తెలుసుకుంటే, అనంతమైన శక్తి మనిషికి అందుబాటులో ఉంది.



ఆడమ్స్ బెక్

## ప్రజావాక్కు



### ధరల పట్ల అప్రమత్తత అవసరం

**దేశీయంగా** పంచదార ధరలు పెరుగుతుండడం పట్ల ప్రభుత్వం అప్రమత్తం కావాలి. అతివృష్టి, అనావృష్టిల కారణంగా ఇసారి చెరకు ఉత్పత్తి 30 శాతం తగ్గిందని, ఈ ప్రభావం రాబోయేరోజులలో పంచదారధరలపై గణనీయంగా పడుతుందని క్రిసిల్ రిపోర్టు ప్రకటించింది. ఇప్పటికే కిలో ఒక్కింటికి గత రెండు నెలలో 10-15 శాతం దాకా ధరలు పెరిగాయి. అదను చూసుకొని కొందరు దళారులు పంచదార అక్రమ నిల్వలకు పాల్పడుతూ సరఫరా తగ్గినప్పుడు ధరలు పెంచే యోచనలో ఉన్నారు. ఇటీవల బియ్యం, గోధుమలు, టమోటా,ఉల్లి పంటల విషయంలో ఇదే జరిగింది. కాబట్టి ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి పంచదారధరలకు రెక్కలు రాకుండా జాగ్రత్త పడాలి. ఇప్పటి నుండే పంచదార ఎగుమతులను నిషేధిస్తే దేశీయంగా కొరత ఏర్పడదు. అంతేకాకుండా కల్తీ పంచదార తయారీదారులపై కూడా ప్రభుత్వం కొరడా ఝుళిపించాలి.అంతేకాకుండా అధిక లాభాలకు ఆశపడి షుగర్ మిల్లులు చెరుకును ఇథనాల్ ఉత్పత్తిదారులకు విక్రయిస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### జాప్యం తగదు!

**సమాచార** హక్కు చట్టం 2005, సెక్షన్ 6(1) దరఖాస్తులను స్వీకరించిన పి.ఐ.ఓలు, సి.పి.ఐ.ఓలు దరఖాస్తు దారునికి ముప్పైరోజుల్లోగా సమాచారాన్ని ఇవ్వాలి. కానీ ఏళ్లుగడిచినా సమాచారం దరఖాస్తుదారుడికే రావడంలేదు. దాంతో దరఖాస్తు దారుడు సెక్షన్ 19(1), 19(3) ప్రథమ అప్పీలు, రెండో అప్పీలు చేస్తున్నాడు. దానివల్ల దరఖాస్తు దారునికి అవస్థలు తప్పడం లేదు. కేంద్ర,రాష్ట్ర సమాచారం కమిషనర్‌లు అన్ని జిల్లాల్లోని జిల్లా కలెక్టర్‌లు డి.ఆర్.ఓలతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాలు నిర్వహించాలి. సమాచార హక్కు చట్టాన్ని అమలుపరచని సిపిఐఓ, పిఐఓలపై తగు చర్యలు తీసుకోవాలని చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి.

-ఎస్. శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా

### వన్యప్రాణులను కాపాడాలి

**వన్యప్రాణులు** ప్రకృతి సంపదలో ఒకభాగం. వన్యప్రాణులు అనగా వన్యప్రాణులను మాత్రమే కాకుండా పక్షులు, కీటకాలు మొక్కలు, సూక్ష్మజీవులతోసహా అన్ని పెంపుడు జంతువులను కూడా కలిగి ఉంటుంది. ఈ భూమిపై ఆరోగ్యకరమైన పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి అన్ని జీవరాశులను మానవుల వలె ముఖ్యమైనదిగా పరిగణించాలి. కాబట్టి వన్యప్రాణులను కాపాడుకోవాలి.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

### జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి

**ప్రతిరోజూ** ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికితీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తారు. జనం కోసం ఎల్లప్పుడూ నిస్వార్థ సేవలు అందిస్తారు. అలాంటి జర్నలిస్టుల అందరికీ తెలంగాణ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇస్తామని గతంలోనూ, ప్రస్తుతమూ ప్రకటించింది. అయితే స్థలాల పంపిణీని ఆయా నియోజకవర్గ పరిధిలోని స్థానిక ఎమ్మెల్యేలకు బాధ్యత అప్పగించింది. ఆబాధ్యతను నియోజకవర్గాల్లో ఉన్న ఎమ్మెల్యేలు తమ బాధ్యతలను చక్కగానే నిర్వహిస్తున్నారు. కానీ హైదరాబాద్‌లో ఉన్న జర్నలిస్టులకు మాత్రం ఇళ్ల స్థలాల పంపిణీలో జాప్యం జరుగుతుంది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి ఇళ్లస్థలాల పంపిణీలో చిన్నాపెద్ద పత్రికలు, మీడియా ఛానల్‌లు అనే తేడాలేకుండా ప్రతి ఒక్కజర్నలిస్టుకు పట్టాలు అందచేయాలి. కొందరికి ఇచ్చి మిగతావారికి ఇవ్వకుండా వాళ్లని పక్కన పెట్టరాదు. అందరికి సామాజిక న్యాయం చేకూర్చి ఆదుకోవాలి.

-కె.మురళీమోహన్, హైదరాబాద్

### నాయకుల తీరు మారాలి!

**నాయకులు** అనేవారు సామాన్య, పేద ప్రజానీకానికి పెన్నిధిగా నిలవాలి గాని వారి పాలిట శాపంగా మారకూడదు. ఈ రోజు మీరు అనుభవించే పదువులు,మదిమార్భలాలు శాశ్వతం కాదు. వాటినిఅడ్డంపెట్టుకొని, మీసొంత సొత్తుగా భావించి సామాన్య, పేద ప్రజానీకంపై ఎవరైనా నాయకులు అరాచకాలు చేస్తే అయిన దానికి కానిదానికి వేధింపులకు గురిచేస్తే మాత్రం మీరు ప్రజల దృష్టిలో ఒక దౌర్జన్యకారులుగా, అప్రజాస్వామిక శక్తులుగా, అభివృద్ధి నిరోధకులుగా మిగిలిపోతారు అనేది ఎవరు కాదనలేని అక్షరసత్యం కూడా.కాబట్టి అలాంటి దయనీయమైన పరిస్థితి రాకుండా ఉండాలంటే ప్రజల ఆధారాభిమానాలు ఎల్ల వేళలా లభించాలి.పదవిలో ఉన్నప్పుడే న్యాయబద్ధమైన పాలన ప్రజలకు అందిస్తే రేపు పదవిలో లేనప్పుడు కూడా వారు మిమ్మల్ని ఎంతో గౌరవిస్తారు.

-బి.మధు, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### దరఖాస్తులకు గడువు పెంచాలి

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి దరఖాస్తులకు గడువును పెంచాలి. తహసిల్దార్ కార్యాలయాలలో సిబ్బంది కొరతఉంది.అధికారులు అందుబాటులో లేరు. తగిన ధృవపత్రాలు తక్కువ సమయంలో సిద్ధం కావడం లేదు. పేదలు ఇబ్బందిపడుతున్నారు. వికలాంగులకు తప్పనిసరిగా ప్రతి 100ఇండ్లలో ఐదు ఇండ్లు నిబంధనల ప్రకారం రిజర్వేషన్ ప్రకారం కేటాయించాలి.


-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

# ప్రకృతి పరిరక్షణకు జీవ ఇంధనాలే మేలు

**వేప, కానుగ, జట్రోఫా వంటి అనేక నూనెలు ఆహార యోగ్యంకాదు. ఈ నూనెలను ఆల్కహాలసిస్ అనబడు ఎస్టరిఫికేషన్ రసాయన చర్య ద్వారా బయోడీజిల్‌గా పరివర్తించి, పది శాతం వరకు డీజిల్‌లో కలిపి డీజిల్‌ను ఇంధనంగా వాహనాల్లో వాడటం వలన డీజిల్ వాడకాన్ని చాలావరకు తగ్గించవచ్చు. డీజిల్‌తో నడిచే వాహనాల్లోని అంతర్గత దహనయంత్రం కార్బోరేటరులో తగు మార్పులు చేసినా నేరుగా బయోడీజిల్‌ను వాడవచ్చును. అలాగే డీజిల్‌తో నడిచే రైలు ఇంజనులలో బయోడీజిల్‌ను వాడటం వలన కూడా డీజిల్ వాడకాన్ని గణనీయంగా తగ్గించ వచ్చు. పశువుల పేడ, మూత్రాలను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్న విషయం తెలిసిందే.**

రామ కిష్టయ్య సంగనభట్ల

జీవ ఇంధన వాడకం మానవునికి కొత్తేమికాదు. మానవుడు మొదట నిప్పును సృష్టించిన తరువాత ఎండిన కర్రపుల్లలు, చెట్లకాండాలు, ఆకులను నిప్పు పుట్టించే ఇంధనంగా వాడటం ప్రారంభించాడు. తరువాత జంతు, మొక్కల నుండి తీసిన నూనెలను కూడా ఇంధనంగా వాడేవాడు. ఆ తరువాత ఇళ్లలో వంటలకు, ఇతరత్రా పనులకు కర్రలను కాల్చగా ఏర్పడు బొగ్గులను ఇంధనంగా వాడటం అలవాటు చేసుకున్నాడు. ప్రస్తుతం విచ్చలవిడిగా అవసరానికి మించి వాడుతున్న నేలబొగ్గు (భూమిగర్భం నుండి తవ్వితీసిన బొగ్గు), ముడిపెట్రోలియం నుండి ఉత్పత్తిగావించే ఖనిజ నూనెలు, వాయువులు, పెట్రోలియం బావుల నుండి ప్రారంభంలో వెలువడు సహజ వాయువు వంటివి అన్ని శిలాజ ఇంధనాలు. కొన్ని లక్షల సంవత్సరాల క్రితం భూమి మీద ఏర్పడిన విపత్కర పరిస్థితుల్లో భారీ ప్రమాణంలో భూమి మీద జీవరాశి అంతమై, క్రమేణా భూమి అంతర్భాగంలో చేరి, భూమి లోపల విపరీతమైన ఉష్ణం, పీడనం కారణంగా మృత జీవజాలం నుండి శిలాజ నూనెలు ఏర్పడ్డాయి. శిలాజ నూనెలు లేదా శిలాజ ఘన పదార్థాలను తిరిగి సులభంగా పునరుత్పత్తి కావించుటకు సాధ్యంకాదు. అలా తిరిగి శిలాజ ద్రవ్యాలు ఏర్పడాలంటే మళ్లీ కొన్నిలక్షల సంవత్సరాలు పడుతుంది. అంటే శిలాజ ఇంధనాలను వాడే కొలది వాటి నిల్వలు తగ్గుతాయి కాని పెరగవు. ఇప్పటికే 19వ శతాబ్ది నుండి శిలాజ ఇంధన వాడకం ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయింది. పరిశ్రమల్లో బాయిలర్లలో, థెర్మోపవరు ప్లాంటు బాయిలరులో బొగ్గు వాడకం ఎక్కువ. పెట్రోలు, డీజిల్‌ను ఇంధనంగా వాడు వాహనాలు విపరీతంగా పెరిగిపోయాయి. అందువలన శిలాజ ఇంధనాల నిల్వలు త్వరగా కరిగి, తరిగిపోతున్నాయి. ఇలాగే శిలాజ ఇంధనాల వాడకం కొనసాగితే కొన్ని వందల సంవత్సరాల తరువాత శిలాజ నిల్వలు తరిగిపోతూ, బైకులు, కార్లు, బస్సులు, ట్రక్కులు, విమానాలు, ఓడలు ఏవి కదలవు. మళ్లీ మానవుడు ఎద్దుల బండ్లను, గుర్రపు బగ్గీలను, సైకిళ్లను వాడవలసి ఉంటుంది. ఉత్పత్తి అయిన వస్తువులు వేగంగా వినియోగ ప్రాంతాలకు చేరనిచో అభివృద్ధి కుంటుపడుతుంది. జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. కనుక కొంత మేరకు పెట్రోలియం ఇంధనాల వాడకం తగ్గించే నేపథ్యంలో ఈ జీవ ఇంధనాలవైపు ప్రపంచ దృష్టి మళ్లింది. చెట్ల గింజల నుండి తీసిన కొన్ని నూనెలు ఆహార యోగ్యంకాదు. ఉదాహరణకు వేప, కానుగ, జట్రోఫా వంటి అనేక నూనెలు ఆహార యోగ్యం కాదు. ఈ నూనెలను ఆల్కహాలసిస్ అనబడు ఎస్టరిఫికేషన్ రసాయన చర్య ద్వారా బయోడీజిల్‌గా పరివర్తించి, పది శాతం వరకు డీజిల్‌లో కలిపి డీజిల్‌ను ఇంధనంగా వాహనాల్లో వాడటం వలన డీజిల్ వాడకాన్ని చాలా వరకు తగ్గించవచ్చు. డీజిల్‌తో నడిచే వాహనాల్లోని అంతర్గత దహనయంత్రం కార్బోరేటరులో తగు మార్పులు చేసినా నేరుగా బయోడీజిల్‌ను వాడవచ్చును. అలాగే డీజిల్‌తో నడిచే రైలు ఇంజనులలో బయోడీజిల్‌ను వాడటం వలన కూడా డీజిల్ వాడకాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. పశువుల పేడ, మూత్రాలను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్న విషయం తెలిసిందే. అలాగే ఏదైన జీవద్రవ్య ఘన ఇంధనాన్ని తక్కువ ఆక్సిజన్ అందేలా లేదా ఆక్సిజన్ రహిత వాతావరణంలో 450డిగ్రీల సెల్సియస్ వద్ద మండించడం వలన జీవవాయు ఇంధనం ఏర్పడును. ఘనజీవద్రవ్య పదార్థాలను తాపవిచ్ఛేదన లేదా ఉష్ణ




విచ్ఛేదన కావించిన హైడ్రోజన్, కార్బన్ మొనాక్సైడ్, మిథేన్, ఈథేను, ఇథిలిన్ వాయువులు ఏర్పడును. ఈ వాయువులను కండెన్సరులో ద్రవీకరించిన ద్రవ ఇంధనం ఏర్పడును. గతంలో కేంద్రంలో యూపిఏ ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి వ్యయం తగ్గించడం, వాతావరణ కాలుష్య నివారణకు, విలువైన విదేశీమారక ద్రవ్యం మదింపుకోసం జీవ ఇంధనాల ఉత్పత్తులపై ప్రధానంగా దృష్టి నిలిపింది. ఇంధన భద్రతే విదేశాంగ విధానాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తున్న ప్రస్తుత కాలంలో శిలాజ ఇంధనాల నిల్వలు రోజురోజుకూ అడుగంటిపోతున్న కారణంగా కాక, భూ ఉష్ణోగ్రత వ్యాకోచానికి దారి తీస్తున్న, బొగ్గుపులుసు వాయువుల విడుదలను అరికట్టడానికి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను అభివృద్ధి చేయడం అనివార్యంగా మన్మోహన్ సింగ్ ప్రభుత్వం భావించింది. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా జీవ ఇంధనాలు అన్ని విధాలా లాభసాటిగా గుర్తించారు. శిలాజ ఇంధనం పెట్రోలు స్థానంలో, కర్బనం తక్కువగా ఉండే బయోడీజిల్ ప్రత్యామ్నాయ రవాణా ఇంధనంగా అభివృద్ధి చేసే దిశలో, ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో బయోఇంధన ఉత్పత్తులపై దృష్టి నిలిపింది. బయోడీజిల్ విపణి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భావించి, నిర్ధారించి, చమురు ధరలు పెరిగిపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని భారతదేశంలో బయోడీజిల్ అభివృద్ధికి పెద్దఎత్తున ప్రోత్సాహం అందించే దిశగా కృషి చేసింది. బయోడీజిల్ అనగా కానుగ గింజలు లేదా పెద్దనేపాళం (జట్రోఫా) గింజల నుండి తీసే నూనె. బయోడీజిల్ రెండు దశాబ్దాల క్రితమే గుర్తించినా అది కార్యరూపం దాల్చడానికి చాలా సమయం పడుతున్నది. సస్టేనెబుల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ రూరల్ ఏరియాస్ అనే సంస్థ బెంగళూరులో బయోడీజిల్ తయారీ, వినియోగంపై విస్తృత పరిశోధన జరిపింది. తత్ఫలితంగా బెంగళూరు పరిసర ప్రాంతాలలో ముందుగా ట్రాక్టర్లను బయోడీజిల్‌తో నడపడం జరిగింది. యూరోపియన్ దేశాలలో ఉత్పత్తి అయిన డీజిల్‌లో రెండుశాతం బయోడీజిల్‌ను మిశ్రమం చేస్తున్నారు. గతభారత ప్రభుత్వం కూడా మొత్తం రవాణా ఇంధనాలుగా జీవ ఇంధనాలను 20శాతానికి పెంచాలనే లక్ష్య నిర్దేశం చేసింది. బంజరు భూములు అధికంగా గల భారతావనిలో జీవఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి పలు పెద్ద సంస్థలు ప్రయత్నించాయి. కానుగ సాగుకు ఎంతో సాంకేతిక పరిజ్ఞానం అక్కరలేదు. కానుగ చెట్లు నెలకు ఒకటి, రెండు తడులతో మామిడి చెట్లంత పెరుగుతాయి. గృహావరణాల్లో, రోడ్లకిరువైపులా కానుగ నాటితే ఆహ్లాదకరమైన నీడతోపాటు, వేడినీళ్లకు చల్లనీళ్లతోడులాగా ఆదాయం పెరుగుతుంది. ఈ చెట్లు ఐదు సంవత్సరాలలో కాపు ప్రారంభించి 30ఏళ్ల వరకు పంటనిస్తాయి. కానుగ స్వయంగా చీడపీడల నివారణి అయినందున దానిపై ఎటువంటి చీడపీడలుండవు. ఈ క్రమంలోనే 2006-08 మధ్యకాలంలో రాష్ట్రంలో జీవ ఇంధన మొక్కల పెంపకాన్ని చేపట్టారు. లక్ష ఎకరాలలో జీవ ఇంధన మొక్కల పెంపకం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికోసం రైతులు, స్వచ్ఛంద సంఘాలను, పంచాయతీలను ప్రోత్సహించింది. ఒక్కొక్క రైతుకు ఐదు ఎకరాలవరకు సాయం చేయాలని నిర్ణయించారు. భారత ప్రభుత్వం కానుగ ఆరు రూపాయల మద్దతు ధరలు నిర్ణయించింది. బయోడీజిల్ కొనుగోలు రేటును 25రూపాయలు నిర్ణయించింది. పంట వేసుకోవడానికి 40 శాతం బ్యాంకు ద్వారా 60శాతం సబ్సిడీ అందించే చర్యలు చేపట్టింది. జాతీయ ఉపాధి హామీ పథకం, ఇందిర ప్రభ వాటర్ షెడ్ పథకం ద్వారా చేపట్టు ఎస్సీ,ఎస్టీ అసైన్ భూములు వంద శాతం రాయితీ కల్పిస్తామని ప్రకటించింది. స్వశక్తి మహిళా సంఘాలచే ప్రభుత్వ బీడు భూములలో చేపట్టుటకు వంద శాతం రాయితీ అందిస్తామంది. ప్రభుత్వ భూములలో కానుగ మొక్కలను పెంచడం ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ సంఘాలకు, పంచా యతీలకు, అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచాయతీలకు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించి నట్లు పంటకు మద్దతు ధర చెల్లించడం కానీ కొనుగోలు చేసిన దాఖలాలు లేనేలేవు. ●

# బిపి మండల్ కమిషన్ నివేదిక అమలు చేయాలి

బూర్గుపల్లి కృష్ణ యాదవ్

ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంటు సమావేశాల్లో బిపి మండల్ కమిషన్ నివేదికను ప్రవేశపెట్టి అమలుపరచాలని దేశ జనాభా గణనలో బిసి కులాల గణన చేపట్టాలని, కేంద్రంలో బిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని, పరిపాలనలో నిర్ణయాధికారంలో, బడ్జెట్ కేటాయింపులో, విద్యా, ఉద్యోగ ఉపాధి, ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో మేమెంత మాకు అంత వాటా కావాలని గల్లీ నుండి ఢిల్లీ వరకు బిసిలు నిరంతరం పోరాడుతున్నా కానని పాలకుల కళ్లు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తున్న తరుణంలో బిసిల ఓట్లపై పడ్డాయి. మూడోసారి కూడా తామే అధికారాన్ని కైవసం చేసుకోవాలని తహతహలాడుతున్న అధికార పార్టీ బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సామాజిక వర్గాల ప్రజలకు తాయిలాలు ప్రకటిస్తూ వరాల జల్లులు కురిపిస్తున్నది. గత ఎన్నికలకు ముందు ప్రకటించిన పథకాలలో చాలా మటుకు నేటికీ అమలుకు నోచుకోలేదు. అలాంటిది ఎన్నికల ముందు ప్రకటించే వరాల జల్లులు అమలుకావడం అసాధ్యమని ఓటు బ్యాంకు రాజకీయ క్రీడలో ఇది ఒక భాగమని మెజార్టీ ప్రజలు భావిస్తున్నారు. వచ్చే ఎన్నికలలో బిసిల మద్దతుతో అధికారంలోకి రావాలన్న కాంక్షతో అధికార పార్టీతో పాటు బిసి రిజర్వేషన్ వ్యతిరేక పార్టీలైన కాంగ్రెస్, బిజెపి పార్టీలు కూడా ఈ మధ్యకాలంలో బిసి నామజపం చేస్తున్నాయి. 2018లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి బిసిలకు రెండు అసెంబ్లీ స్థానాల చొప్పున 17 పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో 34 స్థానాలు కేటాయిస్తానని నమ్మబలికిన కాంగ్రెస్ పార్టీ ప్రజాబలం లేని నియోజకవర్గాలలో 22 స్థానాలలోపే కేటాయించి చేతులు దులుపుకున్న సంగతి బిసిలు మరిచిపోలేదు.మళ్లీ 34 స్థానాలు కేటాయిస్తానని కాంగ్రెస్‌పార్టీ ప్రచారం మొదలెట్టింది. గత ఎన్నికల మాదిరే మోసం చేయరన్న గ్యారంటీ ఏమిటని ఆ పార్టీలోని కొందరు బిసి నాయకులు చెవులు కొరుక్కుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని కాచుకుకూర్చున్న బిజెపి పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా బిసి నాయకుని ప్రకటించే అవకాశం కూడా ఉన్నట్లు ఆ పార్టీలో చర్చ జరుగుతున్నది. ఇది కూడా ముమ్మాటికి ఎన్నికల తంతే! అంతే తప్పా బిసిలపై ఉన్న వ్యతిరేకతలో ఎలాంటి మార్పు లేదనడానికి నిదర్శనం 2018 లో పార్లమెంట్ సాక్షిగా హామీ ఇచ్చి దేశ జనాభా గణనలో బిసి కులాల గణనను తిరస్కరించడమే. ప్రతిపక్ష హోదాకు సమీప దూరానికి కూడా చేరుకోలేని కొన్ని రాజకీయ పార్టీలు కూడా బిసి జపమే చేస్తున్నాయి. అన్ని రాజకీయపార్టీలకు బిసిల ఓట్లు అవసరం కానీ బిసిల అభివృద్ధి మాత్రం వారికి సుతారం ఇష్టం లేదు. కనుకనే కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ పలుమార్లు అధికారం వెలగబెట్టిన ప్రధాన రాజకీయ పార్టీలు బిసిలను ఓటు బ్యాంకుగానే వాడుకున్నాయి. ఇప్పుడు కూడా వాడుకోవాలని చూస్తున్నాయి. ప్రభుత్వాలు మారినా పాలకుల తీరు మారలేదు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కులాలకు, మతాలకు అతీతంగా భారతదేశ పౌరులందరికి రాజ్యాంగంలో సమాన హక్కు కల్పించారు. అగ్రవర్ణ కులాలకు చెందిన పాలకులు మాత్రం ఈ దేశంలో బిసిలను ద్వితీయ శ్రేణి పౌరులుగా రాజ్యాంగ ఫలాలకు దూరంగా సంపద సృష్టించే మరయంత్రాలుగా చూస్తూ, సామాజిక, రాజకీయ, ఆర్థిక, పారిశ్రామిక, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో ఉద్దేశపూర్వకంగా వెనక్కి నెట్టి ప్రజాస్వామ్యంలో వారికి భాగస్వామ్యం కల్పించకుండా సామాజిక న్యాయస్ఫూర్తికి విరుద్ధంగా నియంత పాలన కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న బిసి సామాజిక వర్గానికి చెందిన నాయకులు బిసి వాదం వినిపిస్తూ మాకు అత్యధికంగా స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. బిసిల ఆవేదన అరణ్యరోదనగానే మిగిలింది. కానీ ఒక్క రాజకీయ పార్టీ కూడా బిసిల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడానికి ముందుకు రావడం లేదు. జనాభా దామాషా ప్రకారంసీట్లు కేటాయించడానికి ఏరాజకీయపార్టీ కూడా ముందుకురావడం లేదు. రాజకీయపార్టీల జెండాలు వేరైనా బిసిలను రాజకీయంగా ఎదగకుండా అణచివేయడంలో వారి ఎజెండా ఒకటే.76 సంవత్సరాల భారతావనిలో పాలనలో, నిర్ణయాధికారంలో భాగస్వామ్యం లేకపోవడంతోపాటు దోపిడీకి పీడనకు గురై అభివృద్ధికి ఆమడ దూరాన నెట్టివేయబడ్డ బిసిలకు అన్ని రాజకీయ పార్టీలు జనాభా దామాషా పద్ధతిన వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో స్థానాలు కేటాయించి, ఎన్నికల ఖర్చు కూడా భరించి గెలిపించే బాధ్యత కూడా తీసుకోవాలి. ●

# కొబ్బరి రైతులను ఆదుకోవాలి

కె.శ్రీనివాస్

ఒకప్పుడు గోదావరి జిల్లాల్లో కొబ్బరి చెట్టు కొడుకు కన్నా మిన్న' అని పెద్దలు అంటూ ఉండేవారు. కొడుకులు చూసినా చూడకపోయినా ఇంటి వద్ద పది కొబ్బరి చెట్లు ఉంటే బతికేయవచ్చు అనే నమ్మకంతో గోదావరి ప్రజలు ఉండేవారు. అలాంటి వైభవం ఉన్న కొబ్బరి పంటను నమ్ముకున్న కొబ్బరి రైతులు నేడు నష్టాల్లో ఉన్నారు. ప్రపంచ కొబ్బరిఉత్పత్తిలో భారతదేశం మూడోస్థానంలో ఉంది. మనదేశంలో కేరళ, తమిళనాడు, కర్ణాటక, తర్వాత ఆంధ్రప్రదేశ్ నాలుగోస్థానంలో ఉంది. రాష్ట్రంలో దాదాపు మూడు లక్షల 50వేల ఎకరాల వరకు కొబ్బరి విస్తీర్ణం ఉంది. ప్రధానంగా సముద్ర తీరంలో ఉన్న కోనసీమ, ఉద్దానం ప్రాంతాలలో అధిక విస్తీర్ణంలో ఉన్న మెట్ట భూములలో కూడా కొబ్బరి విస్తీర్ణం అధికంగానే ఉంది. జాతీయ కోకోనట్ బోర్డు లెక్కల ప్రకారం రాష్ట్రంలో విస్తీర్ణంలో నాలుగోస్థానంలోఉన్నా ఉత్పాదకతలో మొదటిస్థానంలో ఉంది. గత అనేక సంవత్సరాలుగా ఎర్రనల్లి, తెల్లదోమ వంటి తెగుళ్లు ఆశించడంతో కొబ్బరి దిగుబడి బాగా తగ్గింది. మరోవైపు మార్కెట్‌లో ధరలు హెచ్చు తగ్గులుగా ఉండడం వలన కూడా కొబ్బరి రైతులు తీవ్రవంగా నష్టపోతున్నారు. కరోనా కాలంలో నుండి కొబ్బరి రైతులు నష్టాలనే చవిచూస్తున్నారు. ఎకరా కొబ్బరి సాగుకు సంవత్సరానికి రూ.40వేలకుపైగా పెట్టుబడి ఖర్చులు అవుతున్నాయి. ఎరువులు, పురుగుమందుల ధరలు పెరిగిపోవడంతో పంట ఉత్పత్తి ఖర్చులు పెరిగిపోయాయి. చెట్టు నుండి కొబ్బరికాయలు కోసి గుట్టలుగా వేయడానికి ఒక్కో కాయకు రూ.3లు ఖర్చవుతున్నది. అయితే వ్యాపారులు ఎండు కొబ్బరికాయకు రూ.6లకు మించి ధర ఇవ్వడం లేదు. వంద కొబ్బరి కాయలు కొనుగోలు చేస్తే రైతు నుండి అదనంగా 10 కొబ్బరి కాయలు వ్యాపారులు తీసుకుంటున్నారు. కొబ్బరి రైతుకు కోత ఖర్చులు కూడా రాని పరిస్థితి ఉంది. వ్యాపారులు కొబ్బరి తోటలలో పంట కొనుగోలు సందర్భంగా ఒక్కో కొబ్బరి చెట్టుకు గతంలో వెయ్యి రూపాయల వరకు ధర ఇచ్చేవారు.ఈ సంవత్సరం ఒక్కోకొబ్బరి చెట్టుకు రూ.550 నుండి రూ.700 వరకు ధర ఇస్తున్నారు. ఎకరా కొబ్బరి తోటలో 60 చెట్లు ఉండడం వలన గతంలో ఎకరాకు రూ.60వేలు ఆదాయం వచ్చేది. కొబ్బరి అంతర పంటగా కోకో ఇతర పంటలు సాగు చేయడంతో మరో రూ.30నుండి రూ.40వేలు ఆదాయం వచ్చేది. నేడు ఈ పరిస్థితి లేదు. కష్టపడి రైతు నాణ్యమైన పంట పండించినా కొనుగోలు చేసే స్థితిలేదు. నష్టాలకు కొబ్బరికాయలు అమ్ముకోలేక తోటలో నిల్వఉంటే వర్షాలకు తడిచి మొలకలు వచ్చేస్తున్నాయి. కొబ్బరి రైతుల గోడును కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్న చందంగా కొబ్బరి రైతుల పరిస్థితి తయారయింది. మార్కెట్‌లో



వినియోగదారులు మాత్రం ఒక్కో కొబ్బరికాయను రూ.20 నుండి రూ.25లకు కొనుగోలు చేస్తున్నారు. కొబ్బరి మార్కెట్ ప్రైవేట్ వ్యాపారుల ఇష్టారాజ్యంగా తయారైంది. మార్కెట్ మాయాజాలంతో కొబ్బరి రైతులు నలిగిపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి రాజస్థాన్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలకు కొబ్బరికాయలు ఎగుమతి అవుతున్నాయి. వేసవికాలంలో కొబ్బరి బోండాలకు డిమాండ్ ఉంటుంది. పండుగల సమయంలో కొబ్బరి కాయలు వినియోగం అధికంగా ఉంటుంది. ప్రస్తుతం ఎండు కొబ్బరికి కూడా మార్కెట్‌లో డిమాండ్ ఉంది. మార్కెట్‌లో ధర ఎగుడు దిగుడులు సందర్భంగా అవసరమైతే నిల్వచేసుకుని ధర పెరిగిన తర్వాత అమ్ముకునే అవకాశం రైతుకు లేదు. అందుకు తగిన గిడ్డంగులు కానీ, కోల్డ్‌స్టోరేజ్‌లు కానీ అందుబాటులో లేవు. అనేక ఉత్పత్తులలో కొబ్బరి పంటను వినియోగిస్తున్నారు. కొబ్బరి పంట ప్రాంతాలలో కొన్ని చోట్ల కొబ్బరి పీచు పరిశ్రమలు ఏర్పాటు చేశారు. కొబ్బరి ద్వారా తయారయ్యే మిగిలిన వివిధ ఉత్పత్తులకు సంబంధించిన తగిన పరిశ్రమలు లేవు. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ పథకాన్ని ప్రవేశపెట్టినా కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటుకు తగిన చర్యలు ఎక్కడా చేపట్టలేదు. కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడంవలన రైతులకు ఆదాయం యువతకు ఉపాధి దొరికే అవకాశం ఉంటుంది. ఆ విధంగా ప్రభుత్వాలు ఆలోచనలు చేయడం లేదు. కొబ్బరి వలుపు, దింపుడు కార్మికుల వేల సంఖ్యలో ఉపాధి పొందుతున్నారు. కొబ్బరి రైతు నష్టాలు ప్రభావం వీరు కనీస వేతనాలపై ఉంటుంది. కొబ్బరి రైతు పెట్టిన పెట్టుబడికి కనీసం మార్కెట్‌లో ఒక్కో కాయకు రూ.15లు ధర ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. అయితే మార్కెట్‌లో వ్యాపారులు ఆ ధర ఇవ్వడంలేదు. ఈపరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. మన రాష్ట్రప్రభుత్వం యేటా రూ.3వేల కోట్లు ధరల స్థిరీకరణ నిధి పథకానికి కేటాయిస్తున్నది.రాష్ట్ర బడ్జెట్ ప్రసంగాల్లో చాలా గొప్పగా చెబుతున్నారు. విత్తనం నుండి విక్రయం వరకు రైతుభరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయని ప్రచారం ఊదరగొడుతున్నారు. ఆచరణలో అమలు లేదు. నాఫెడ్, ఆయిల్‌ఫెడ్‌రంగంలోకి దిగి రైతుల నుండి కొబ్బరికాయలు కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నా పట్టించుకునే పరిస్థితి కనబడడంలేదు. కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్రప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలు సందర్భంగా రాష్ట్ర ఎంపిలు కొబ్బరిరైతుల గోడు వినిపించి కొబ్బరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ఒత్తిడిచేసే విధంగాఎక్కడా కానరావడం లేదు. 2020-21 సంవత్సరాన్ని మాత్రం కొబ్బరి సంవత్సరంగా రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది.కొబ్బరి రైతుల సమస్యల పరిష్కారానికి మాత్రం చర్యలు లేవు. ఉద్యానశాఖ ద్వారా వీరికి సబ్సిడీపథకాలు అమలు కావడం లేదు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి నాఫెడ్, ఆయిల్‌ఫెడ్ ద్వారా కొబ్బరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింపచేసి ఒక్కో కొబ్బరికాయకు కనీసధర రూ.15లుఇవ్వాలి. కొబ్బరి అధికంగా పండించే ప్రాంతాలలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి రైతులకు కొబ్బరి పంట అమ్ముకొని కనీస ధరలు పొందే విధంగా తగు చర్యలు చేపట్టాలి. రాష్ట్రంలో ఉన్న కొబ్బరి రైతులు ఐక్యంగా పోరాడితే కానీ ప్రభుత్వాలు స్పందించే పరిస్థితి లేదు. సమస్యలు పరిష్కారానికి కొబ్బరి రైతులందరూ సంఘటితం కావడమే ఇందుకు పరిష్కారం. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పార్లమెంటు ఆవరణలో బిజెపి



# ఎంపిల క్విట్ ఇండియా ప్రదర్శన

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** పార్లమెంటు ఆవరణలో భారతీయ జనతాపార్టీ ఎంపిలు క్విట్ ఇండియా వార్షికోత్సవం సందర్భంగా ప్రదర్శన నిర్వహించారు. అవినీతి రహిత ఇండియా, వంశపారంపర్యం క్విట్ ఇండియా, బుజ్జగింప రాజకీయాలు భారత్‌నుంచి పోవాలంటూ ప్లకార్డులు ధరించి ప్రదర్శనలో కొనసాగారు. బిజెపి నాయకులు నిషికాంత్ దూబే, రవిశంకర్‌ప్రసాద్‌లు కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. అవినీతికి, వంశపారంపర్యపాలనకు పెట్టిందిపేరు కాంగ్రెస్ అని ఆరోపించారు. 75ఏళ్ల కాంగ్రెస్ పాలనలో దేశాన్ని చీడపురుగులమాదిరిగా దోచుకుతినేసారని, ఇపుడు వారికి వ్యతిరేకవాతావరణం ఏర్పాటుచేసి ప్రజాస్వామ్యయుత పాలనకు తెరతీసామని అన్నారు. సామాన్యమానవులకు సైతం ప్రభుత్వ ప్రయోజనాలు అందుతున్నాయన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకోసమే అవిశ్వాసం, మైనార్టీలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ప్రజోపకర విధానాలు అమలుకావడం వారికి ఎంతమాత్రం ఇష్టంలేదన్నారు. కుటుంబపాలన రాజకీయాల్లో పెరిగిందని, అందుకే క్విట్ ఇండియా, అవినీతి క్విట్ ఇండియా, బుజ్జగింపురాజకీయం క్విట్ ఇండియా అంటూ నినాదాలుచేస్తున్నట్లు తెలిపారు. ఆనాడు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న నాయకులకు నివాళి అర్పిస్తూ దేశం కుటుంబ పాలననుంచి అవినీతినుంచి విముక్తి పొందాలని ప్రధానిమోడీ పేర్కొన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలననుంచి విముక్తి పొందడానికి ఆనాడు మహాత్మాగాంధీజీ ఆధ్వర్యంలో నడిచిందని, నేడు కుటుంబ పాలన అవినీతిని తుదముట్టించేందుకు క్విట్ ఇండియా నినాదం ఊపందుకున్నదని ఆయన అన్నారు.

# కేరళ కాదు.. 'కేరళం'గా మార్చండి

## అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదం

తిరువనంతపురం, ఆగస్టు 9: కేరళ పేరును కేరళంగా మార్చాలనే తీర్మానాన్ని ఆ రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించారు. కొత్త పేరును అధికారికంగా మార్పు చేయాలని ఆ తీర్మానాన్ని కేంద్రానికి పంపించనున్నారు. పేరు మార్పునకు సంబంధించిన తీర్మానాన్ని ముఖ్యమంత్రి పినరయి విజయన్ సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ పేరును అన్ని భాషల్లో కేరళంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్లోనూ అందుకు అనుగుణంగా మార్పు చేయాలని సూచించారు. ఈ తీర్మానాన్ని కాంగ్రెస్ నేతృత్వంలోని యూడిఎఫ్ ఆమోదించింది. అందులో ఎలాంటి సవరణ, మార్పులు చేయాలని విపక్షాలు సూచించలేదు. అనంతరం స్పీకర్ ఎఎన్ షంషీర్ ఈ తీర్మానాన్ని అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు. సభలో తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంలో సిఎం పినరయి మాట్లాడుతూ రాష్ట్రం పేరును పూర్వం నుంచే మలయాళంలో కేరళం అని పిలిచేవారని గుర్తు చేశారు. కానీ ఇతర భాషల్లో మాత్రం కేరళ అని పిలుస్తున్నారని ఆయన చెప్పారు. మలయాళం మాట్లాడే ప్రజల కోసం ఐక్య కేరళ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్ స్వాతంత్ర్య పోరాట కాలం నుంచే ఉందని వివరించారు.



రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో మా రాష్ట్రం పేరును కేరళ అని రాశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం దానిని కేరళంగా సవరించాలి. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లోపేర్కొన్న అన్ని భాషల్లో తక్షణమే మార్పులు చేయాలి. రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తోందని సిఎం విజయన్ అన్నారు.

# శాంతిని నెలకొల్పేందుకే కఠినంగా వ్యవహరించాం

## అసోం రైఫిల్స్ వ్యవహారంపై ఆర్మీ ప్రకటన



**ఇంఫాల్, ఆగస్టు 9:** మణిపూర్‌లో అస్సాం రైఫిల్స్‌పై రాష్ట్ర పోలీసులు కేసు నమోదు చేయడంపై భారత సైన్యంలోని స్పియర్ కార్ప్స్ స్పందించింది. ఆందోళనలతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో హింసాత్మక ఘటనలను అరికట్టే చర్యలను సమర్థవంతంగా కొనసాగిస్తామని తెలిపింది. కేంద్ర బలగాలు, ముఖ్యంగా అస్సాం రైఫిల్స్ ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా కొన్ని ఉద్దేశపూర్వక చర్యలు జరుగుతున్నాయని పేర్కొంది. ఈ మేరకు స్పియర్ కార్ప్స్ ట్విట్టర్‌లో ప్రకటన చేసింది. 'మే 3 నుంచి మణిపూర్‌లో జరుగుతున్న ఆందోళనల్లో ప్రజలకు భద్రత కల్పిస్తూ శాంతిని నెలకొల్పేందుకు శ్రమిస్తున్న అస్సాం రైఫిల్స్ సమగ్రతను ప్రశ్నార్థకం చేసేందుకు విఫల ప్రయత్నాలు జరుగుతున్నాయి. కల్లోలిత ప్రాంతాల్లో శాంతిని నెలకొల్పే క్రమంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న భద్రత బలగాల మధ్య విభేదాలు వస్తుంటాయి. అయితే వాటిని ఉమ్మడి కార్యాచరణ ద్వారా పరిష్కరిస్తున్నారు. రెండు వర్గాల మధ్య ఘర్షణలను తగ్గించేందుకు బఫర్ జోన్ మార్గదర్శకాలను కఠినంగా అమలు చేయాలన్న హెడ్‌క్వార్టర్స్ ఆదేశాలకు అనుగుణంగా మాత్రమే అస్సాం రైఫిల్స్ వ్యవహరించింది. మణిపూర్‌లో హింసాత్మక చర్యలను అడ్డుకునేందుకు భారత సైన్యం, అస్సాం రైఫిల్స్ నిరంతరం కృషి చేస్తాయి' అని స్పియర్ కార్ప్స్ పేర్కొంది. మణిపూర్‌లో కల్లోలిత ప్రాంతం నుంచి అస్సాం రైఫిల్స్‌ను ఉపసంహరిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కొద్దిసేపటికే మణిపూర్ పోలీసులు వారిపై కేసు నమోదు చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. సాయుధ దుండగులను వెంబడించకుండా అస్సాం రైఫిల్స్ సిబ్బంది తమను అడ్డుకున్నారని మణిపూర్ పోలీసులు ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా అస్సాం రైఫిల్స్ ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తోందని మైతేయ్ వర్గం మహిళలు ఆందోళన చేపట్టారు. దాంతో కల్లోలిత ప్రాంతాల్లో అస్సాం రైఫిల్స్ స్థానంలో సివిల్ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ బలగాల నియామకం జరిగింది.

# అందుకే శరద్ పవార్ ప్రధాని కాలేదు: నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్ గతంలో ప్రధాని కాకపోవడానికి కాంగ్రెస్ వారసత్వ రాజకీయాలే కారణమని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. మహారాష్ట్ర రాజస్థాన్‌కు చెందిన ఎన్డీయే కూటమి ఎంపీలతో జరిగిన సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. 'కాంగ్రెస్ తమ స్వార్థ ప్రయోజనాల కోసమే నడుస్తోంది. ప్రతిపక్షంలో ఎంతో మంది ప్రతిభావంతులు ఉన్నారు. కానీ ఆ పార్టీ వారసత్వ రాజకీయాల కారణంగా వారిని ప్రోత్సహించలేదు. దీనివల్ల శరద్ పవార్, ప్రణబ్ ముఖర్జీ వంటి అత్యంత సమర్థులకు ప్రధాని అయ్యే అవకాశం లభించలేదు' అని అన్నారు. ఎన్డీయే కూటమిలో ఉన్నమిత్రపక్షాలే తమకు ముఖ్యమని, సమష్టిగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. అందువల్లే తమకు ఎంతో గౌరవం లభిస్తోందని ప్రధాని ఉద్ఘాటించారు. కాంగ్రెస్‌లా బిజెపికి అహంకారం లేదన్నారు. వచ్చే యేడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో తమ కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. తాను ఇతరుల కంటే భిన్నంగా ఉంటానని మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీతో మాట్లాడిన విషయాలను ఈ సందర్భంగా మోడీ గుర్తుచేసుకున్నారు. అవినీతి, రాజవంశ రాజకీయాల నుంచి దేశానికి విముక్తి కలిగించేందుకు కృషి చేసిన 'క్విట్ ఇండియా' ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకోవాలని ఎంపిలకు మోడీ పిలుపునిచ్చారు. ప్రతిపక్ష నేతలుసామాజిక న్యాయం గురించి మాట్లాడతారని, కానీ వారి కుటుంబ, బుజ్జగింపు, అవినీతి రాజకీయాలే దేశానికి ప్రమాదకరమని అన్నారు. దేశంలో వీటిని రూపుమాపాలని ప్రధాని సూచించారు. అవినీతికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు తాను ఎప్పుడూ భయపడలేదని మోడీ తెలిపారు. కొన్ని సందర్భాల్లో అలాంటి వారిని పదవి నుంచి తొలగించడం, టిక్కెట్ ఇచ్చేందుకు కూడా నిరాకరించినట్లు వెల్లడించారు. 'రాజస్థాన్‌లో కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా మారింది. రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు బిజెపి కచ్చితంగా అధికారంలోకి రావాలి. అందుకోసం పార్టీ నాయకులంతా ఐకమత్యంగా ఉండాలి' అని కోరారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రచారం చేయాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేందుకు బిజెపి గట్టి ప్రయత్నం చేస్తోంది. గత రెండు వారాలుగా పార్టీ నేతలతో ప్రధాని సమావేశం అవుతున్నారు.

# తోషాఖానా బహుమతులను వేలానికి పెట్టిన ప్రధాని షెహబాజ్

**ఇస్లామాబాద్, ఆగస్టు 9:** పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వ తోషాఖానాలోని బహుమతులను వేలం వేయాలని నిర్ణయించారు. ఈ బహుమతులను అక్రమంగా విక్రయించిన కేసులోనే మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు జైలు శిక్ష విధించిన విషయం విదితమే. ఈ పరిణామాలు చోటు చేసుకున్న కొన్ని రోజుల్లోనే షెహబాజ్ ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. తోషాఖానాలోని బహుమతులను వేలం వేయగా వచ్చిన నిధులను, పేదలు, నిస్సహాయుల కోసం వినియోగిస్తామని షెహబాజ్ వెల్లడించినట్లు కథనాలు వెలువడ్డాయి. 'మిలియన్ల విలువైన బహుమతులను వేలం వేయాలని నిర్ణయించాను. ఈ వేలం నుంచి వచ్చిన సొమ్మును అనాథ పిల్లలను పోషించే సంస్థలకు, స్వచ్ఛంద సంస్థలకు, విద్యాసంస్థలకు ఇస్తాను. అనాథ పిల్లల కోసం ఓ పద్ధతి ప్రకారం వాటిని వినియోగిస్తాం' అని షెహబాజ్ పేర్కొన్నారు. కౌన్సిల్ ఆఫ్ పాకిస్థానీ న్యూస్ పేపర్స్, ఆల్ పాకిస్థానీ న్యూస్ పేపర్స్ సొసైటీ, పాకిస్థానీ బ్రాడ్‌కాస్టర్స్ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో ఎన్నికలతర్వాత రాబోయే కొత్త ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని షెహబాజ్ వెల్లడించారు. కానీ సంకీర్ణంలోని రాజకీయ పార్టీలు దీనిని అర్థం చేసుకోవడం లేదన్నారు. పాకిస్థాన్‌లో 1974లో కేబినెట్ డివిజన్ కింద పనిచేసేలా తోషాఖానా డిపార్ట్‌మెంట్‌ను ప్రారంభించారు. దీనిలో ప్రభుత్వ అధినేతకు, పార్లమెంట్ సభ్యులకు, అధికారులకు



విదేశీ అతిథులు ఇచ్చిన బహుమతులను భద్రపర్చుతారు. కానీ ఇమ్రాన్‌ఖాన్ ప్రధాన మంత్రి పదవిలో ఉండగా, విదేశీ పర్యటనల్లో ఆయనకు వచ్చిన బహుమతులను విక్రయించారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై కేసు నమోదైంది. ఆయన దాదాపు 58 ఖరీదైన బహుమతులు అందుకున్నారు. వాస్తవానికి వీటిని తోషాఖానాలో జమ చేయాలి. అయితే వాటిని సొంతం చేసుకోవాలనుకుంటే నిబంధనల ప్రకారం ధర చెల్లించాలి. కానీ ఇందులో రూ.38 లక్షల గడియారాన్ని కేవలం రూ.7,54,000 చెల్లించి సొంతం చేసుకొన్నారు. ఇవేకాకుండా నగలు ఇతరత్రా ఖరీదైన వస్తువులను ఆయన చాలా తక్కువ ధరకే ఇంటికి తెచ్చుకున్నారనే ఆరోపణలున్నాయి. తాజాగా ఈ కేసులో ఆయన జైలు శిక్షణు అనుభవిస్తున్నారు.

# ఈ జైల్లో ఉండలేను

## ఇక్కడ నుండి తీసుకెళ్లండి: ఇమ్రాన్

**ఇస్లామాబాద్, ఆగస్టు 9:** తోషాఖాణా కేసులో అరెస్టయి జైల్లో ఉన్న పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్‌ను ఓ చీకటి గదిలో ఉంచినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాను ఆ పురుగుల జైల్లో ఉండలేనని, అక్కడ నుండి తీసుకెళ్లండని న్యాయవాదులతో వాపోయారు. సిక్లాస్ వసతులున్న జైల్లో పెట్టారని, ఆ జైలు గదిలోనే పూర్తిగా నిర్బంధిస్తారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినట్లు పాక్ మీడియా వెల్లడించింది. అవినీతి కార్యకలాపాల కేసులో ఇమ్రాన్‌ఖాన్‌కు ఇస్లామాబాద్ ట్రయల్ కోర్టు మూడేళ్ల జైలు శిక్ష విధించింది. దీంతో వెంటనే అరెస్టు చేసి పంజాబ్ ప్రావిన్సులోని అటక్ జైలుకు తరలించారు. అయితే జైల్లో చిన్న చీకటి గదిలో ఆయన్ను ఉంచారని, అందులో చీమలు, ఈగలు ఉన్నాయని తనను కలిసిన న్యాయవాదుల ముందు ఇమ్రాన్ ఖాన్ వాపోయారట. ఈ జైల్లో ఉండలేనని, ఇక్కడ నుంచి తీసుకెళ్లమని కోరినట్లు న్యాయవాదులు వెల్లడించారు. ఎన్ని ఇబ్బందులున్నా ఇమ్రాన్ ఆత్మస్థైర్యంతోనే ఉన్నారని బానిసత్వానికి తలొగ్గనని చెప్పినట్లు పాక్ మీడియాకు వివరించారు.



అటక్ జైల్లో ఉన్న తమ అధినేత ఇమ్రాన్‌ఖాన్‌ను అది యాలా జైలుకు మార్చాలని ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరుతూ పాకిస్తాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ పార్టీ సభ్యులు ఇస్లామాబాద్‌లో హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇదే సమయంలో ఇమ్రాన్‌పై అయిదేళ్లపాటు అనర్హత వేటు వేస్తున్నట్లుగా పాక్ ఎన్నికల సంఘం ప్రకటించింది.

# కేంద్రసర్వీసుల్లోని మహిళలు, పురుషులకు 730రోజుల సెలవు

## లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేందర్‌సింగ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** మహిళలు, ఏకైక పురుషులుగా ఉన్న ఉద్యోగులు మొత్తం సర్వీసులో 730 రోజులు పిల్లలసంరక్షణకోసం శెలవులు తీసుకోవచ్చని కేంద్రం పార్లమెంటులో వెల్లడించింది. కేంద్ర వ్యక్తిత్వ వనరుల శాఖ సహాయ మంత్రి జితేందర్‌సింగ్ లోక్‌సభలో ఒక లిఖితపూర్వక సమాధానం ఇస్తూ చైల్డ్‌కేర్ లీవ్‌కింద మహిళలు, పురుష ఉద్యోగులు పిల్లలకోసం 730 రోజులు శెలవుతీసుకోవచ్చని అన్నారు. అయితే వారి వయసు 18 ఏళ్లు దాటకూడదని చెప్పారు. అదే దివ్యాంగులైన పిల్లలున్నట్లయితే ఎలాంటి వయోపరిమితి లేదని చెప్పారు. మహిళా ప్రభుత్వ ఉద్యోగి, ఒంటరి పురుష ఉద్యోగి సివిల్ సర్వీసెస్‌లో నియమితులయినవారు, కేంద్ర సర్వీసుల్లో ఉన్నవారికి ఈ చైల్డ్‌కేర్ లీవ్ అందుబాటులో ఉంటుందన్నారు. కేంద్ర సివిల్ సర్వీసెస్(లీవ్) నిబంధనలు 19072 ప్రకారం రూల్ 43-సి ప్రకారం గరిష్టంగా 730 రోజులపాటు శెలవులు వినియోగించుకోవచ్చు. అదికూడా ఆతని మొత్తం సర్వీసుకాలంలో మాత్రమే ఉంటుంది. అలాగే ఒకకేలండర్ సంవత్సరంలో గరిష్టంగా మూడు సార్లకు మించి వినియోగించకూడదని కూడా మంత్రి జితేంద్రసింగ్ వివరించారు. అదే ఒంటరి మహిళా ఉద్యోగి పరంగా అయితే చైల్డ్‌కేర్ లీవ్‌ను ఆరు పర్యాయాలు ఒక కేలండర్‌సంవత్సరంలో వినియోగించుకోవచ్చని స్పష్టంచేసారు. అలాగే కేంద్ర సర్వీసుల్లోనిమహిళా ఉద్యోగులు 180 రోజులపాటు ప్రసూతి శెలవులు వినియోగించుకోవచ్చని, అబార్షన్ లేదా మిస్‌క్యారేజ్ అయిన పక్షంలో ఈ శెలవును 45రోజులపాటు వినియోగించుకోవచ్చని మంత్రి తెలిపారు. పురుష ఉద్యోగులు కూడా పితృత్వశెలవులు 15 రోజులపాటు వినియోగించుకోవచ్చు. ఆతనిభార్య ప్రసూతిసమయం నుంచి రికవరీ అవుతున్న తరుణంలో ఇద్దరు పిల్లలకు మించకుండా ఉంటే 15రోజులు శెలవులు వాడుకోవచ్చని మంత్రి వివరించారు.

# పోలీసులు నన్ను నిర్బంధించారు: గాంధీ మునిమనుమడు

**ముంబై, ఆగస్టు 9:** మహాత్మాగాంధీ మునిమనవడు తుషార్ గాంధీ ముంబై పోలీసుల తీరుపై మండిపడ్డారు. స్వతంత్ర భారత దేశంలో తొలిసారి తమను పోలీసులు నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవాన్ని పురస్కరించుకొని తలపెట్టిన ర్యాలీలో పాల్గొనేందుకు వెళ్తున్న తమను ముంబై పోలీసులు అడ్డుకున్నారని అన్నారు. తనతో పాటు స్వాతంత్ర్య సమరయోధులను కొన్నిగంటల పాటు నిర్బంధించారని పేర్కొన్నారు.



'ఆగస్టు 9 క్విట్ ఇండియా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు క్రాంతి మైదాన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇంటినుంచి బయలుదేరిన నన్ను శాంతాక్రజ్ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారి నాకు ఈ అనుభవం ఎదురయ్యింది. బాపూజీ కూడా ఈ చరిత్రాత్మక రోజే బ్రిటిష్ పోలీసుల చేతిలో అరెస్టు అయ్యారు' అని తుషార్ గాంధీ పేర్కొన్నారు. తనతోపాటు అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులనూ అడ్డుకున్నారని అన్నారు. దాదాపు మూడు గంటల నిర్బంధం తర్వాత కార్యక్రమం వేదిక వద్దకు వెళ్లేందుకు పోలీసులు అనుమతించారని అన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం తీరుపై స్వాతంత్ర్య సమరయోధులు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదిలా ఉండగా, 1942 ఆగస్టు ఎనిమిదో తేదీన బొంబాయిలోని గోవాలియా ట్యాంక్ మైదానంలో కాంగ్రెస్ అగ్రనేతలతో మహాత్మాగాంధి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్వరాజ్యం కోసం పార్టీ కార్యవర్గ తీర్మానాన్ని ఆమోదించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రసంగించిన గాంధీజీ, భారతీయులంతా అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నా ఉద్యమ ఫలం అందని ద్రాక్షగానే మిలిగిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. అప్పుడు బాపూజీ ఇచ్చిన 'క్విట్ ఇండియా' పిలుపే తీవ్ర ఉద్యమానికి దారితీసింది.

# ఆనందంతో హత్తుకుంటే అది నేరం కిందకు రాదు

## మెట్రోపాలిటన్‌కోర్టులో బ్రిజ్‌భూషణ్ వాదనలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ఎలాంటి లైంగికేచ్ఛ లేకుండా ఒక మహిళను స్పృశించినా లేదా హత్తుకున్నా అది నేరం కిందకు రాదని రెజ్లింగ్ సమాఖ్య ఛీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ స్పష్టంచేసారు. సింగ్ తన వాదనలను తనన్యాయవాది ద్వారా తనపై నమోదుచేసిన అభియోగాలపై కౌంటర్ ఇచ్చారు. అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ హర్జీత్‌సింగ్ ఝుస్పాల్ ఎదుట ఆయన వాదనలు వినిపించారు. కోర్టు బుధవారంనుంచే వాదనలను వినడం ప్రారంభించింది. సింగ్‌పై అభియోగాలు నమోదుచేయాలా అన్న అంశంపై విచారణచేస్తోంది. సింగ్‌తోపాటు ఆతడితో ఉన్న సహనిందితుడు అసిస్టెంట్ సెక్రటరీ వినోద్ తోమర్‌ల పైనా పోలీసులు ఎఫ్‌ఐఆర్‌నమోదుచేసి ఛార్జిషీట్ దాఖలుచేసారు. సింగ్ తరపున న్యాయవాది రాజీవ్‌మోహన్ హాజరయ్యారు. భారత్ బయట చేసినట్లు ఆరోపించారని, అందువల్ల విచారణ కోర్టుపరిధిలోనికి రాదని న్యాయవాది వాదించారు. ఈ ఆరోపణలను విచారణకు స్వీకరిస్తే భారత పరిధి కేవలం మూడే మూడు ఆరోపణలకు వర్తిస్తుందన్నారు. తమ పిటిషనర్ ఈ నేరాలను భారత్ బయట చేసాడని చెప్తున్నారని, అటువంటప్పుడు ఈ ఆరోపణలను ఎలా భారత్‌లో విచారిస్తారని వాదించారు. రెండు నేరాలు అశోకారోడ్డు, సిరిఫోర్ట్‌ల్లో జరిగినట్లు చెపుతున్నారని, సిరిఫోర్ట్‌లో అభియోగం కేవలం హత్తుకున్నారని మాత్రమే చెప్పారన్నారు. ఒక మహిలను నేర పూరిత చర్యలతో కాకుండా హత్తుకుంటే అది నేరం కిందకు రాదని ఆయన వాదించారు. రెజ్లింగ్‌లో ఎక్కువశాతం కోచ్‌లు పురుషులే ఉంటారని, మహిళా కోచ్‌లు తక్కువగా ఉంటారన్నారు. ఒక కోచ్ విజయం సాధించిన సమయంలో ఆనందం తట్టుకోలేక ఆ క్రీడాకారుడిని హత్తుకుంటే అదినేరం కిందకు రాదని అన్నారు.



పిటిషనర్ వాదనలను విన్న కోర్టు గురువారానికి వాయిదా వేసింది. ఇ మెట్రోపాలిటన్‌కోర్టు గతనెల 20వ తేదీనే సింగ్, తోమర్‌లకు 25 వేల పూచికత్తు ఇచ్చినమీదట కొన్ని షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరుచేసింది. దేశం విడిచి వెళ్లకూడదని, సాక్షులను ప్రభావితం చేయ కూడదని ఆదేశించింది. ఢిల్లీ పోలీసులు ఈ ఆరుపర్యాయాల ఎంపిపై జూన్15వ తేదీనే ఛార్జిషీటు దాఖలుచేసారు. ఐపిసి పరిధిలోని సెక్షన్ 354, సెక్షన్ 354-ఎ, 354-డి, 506 సెక్షన్లకింద కేసులు నమోదుచేసారు.

# ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలనుకుంటున్నారా?

## రాహుల్ గాంధీపై ధ్వజమెత్తిన స్మృతి ఇరానీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి స్మృతి ఇరానీ నిప్పులు చెరిగారు. మీరు ఇండియా కాదని అవినీతికి ప్రతిరూపమని విమర్శించారు. భరతమాతను చంపేశారని సభలో ఇప్పటి వరకు ఎవరూ అనలేదని, రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలను భారతజాతి క్షమించదన్నారు. మణిపూర్ రెండుగా చీలలేదని, అది భారతదేశంలో అంతర్భాగమని నొక్కి వక్కాణించారు. భారత్‌ను హత్య చేశారని రాహుల్ మాట్లాడుతుంటే కాంగ్రెస్ సభ్యులు బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేయడం విడ్డూరమని విరుచుకుపడ్డారు. భారత్ అంటే ఉత్తర భారతం మాత్రమేనని ప్రతిపక్ష కూటమి సభ్యుడు తమిళనాడులో అన్నారని, దమ్ము, ధైర్యం ఉంటే రాహుల్‌గాంధీ దీనిపై వ్యాఖ్యానించాలన్నారు. మరో కాంగ్రెస్ నేత కశ్మీర్‌పై ప్రజాభిప్రాయసేకరణ జరగాలని కోరుతున్నారని, పార్టీ అనుమతితోనే అలా మాట్లాడారా? ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలను కుంటున్నారా? అని ప్రశ్నించారు. కశ్మీర్ పండిట్లపై దారుణాలు జరిగినప్పుడు కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పాలన్నారు. పండిట్లను ఉద్దేశించి పారిపోవడం, మారిపోవడం, చనిపోవడం ఈ మూడు మీ ముందు ఉన్న మార్గాలు అని ర్యాలీలు తీసినప్పుడు వారి ఆర్తనాదాలు వినిపించలేదా? అని ప్రశ్నించారు.




బెంగాల్‌లో భర్త ఎదుటే భార్యపై అత్యాచారం చేసినప్పుడు, రాజస్థాన్‌లో 14 ఏళ్ల బాలికపై అత్యాచారం జరిగినప్పుడు కాంగ్రెస్ ఎందుకు చూడలేకపోయిందన్నారు. కాంగ్రెస్ హయాంలో కశ్మీర్ లోయ రక్తంతో తడిసి ముద్దయిందన్నారు. కానీ మోడీ ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత అక్కడికి వెళ్లిన రాహుల్‌గాంధీ స్నో బాల్స్‌తో ఆడుకున్నారని గుర్తు చేశారు.

# 8 యూట్యూబ్ ఛానెళ్లపై కేంద్రం బ్యాన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్ ఛానెళ్ల ద్వారా నకిలీ వార్తలు వ్యాప్తిని అడ్డుకునేందుకు కేంద్రం కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో ఫ్యాక్ట్‌చెక్ విభాగాన్ని ఏర్పాటు చేసింది. అలాగే తప్పుడు కథనాలను వ్యాప్తి చేస్తోన్న పలు యూట్యూబ్ ఛానెళ్లు, సామాజిక మాధ్యమ ఖాతాలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుంది. తాజాగా అసత్య కథనాలు ప్రసారం చేస్తున్న 8 యూట్యూబ్ ఛానెళ్లపై నిషేధం విధించినట్లు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. యహా సచ్ దేఖో, కేపిల్ టివి, కేపిఎస్ న్యూస్, సర్కారీ వ్లోగ్, ఎర్న్ టెక్ ఇండియా, ఎస్‌పిఎన్9 న్యూస్, ఎడ్యుకేషన్ దోస్త్, వరల్డ్ బెస్ట్ న్యూస్ అనే 8 యూట్యూబ్ ఛానెళ్లు లోక్‌సభ ఎన్నికలు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై నిషేధం, భారత సైన్యం, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రభుత్వ పథకాలు, పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన, పాన్‌కార్డ్, ఆధార్‌కార్డు వంటి వివిధ అంశాల గురించి తప్పుడు కథనాలు ప్రసారం చేస్తున్నట్లు పిఐబి ఫ్యాక్ట్ చెక్ విభాగం గుర్తించింది. ఈ ఛానెళ్లకు సుమారు 23 మిలియన్ల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. అలాగే ఒక్కో ఛానల్‌కు 18 కోట్లకు పైగా వ్యూస్ ఉన్నాయని వెల్లడించింది. ఈ ఛానెళ్లు అసత్య కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని, అందుకే వీటిపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపింది. ఆన్‌లైన్‌లో ప్రామాణికమైన, విశ్వసనీయమైన, సురక్షిత వార్తల ప్రసారం ఉండేలా చూసుకోవడం తమ బాధ్యతని కేంద్రం ఈ సందర్భంగా తెలిపింది. దేశ సమగ్రత, సార్వభౌమాధికారాన్ని బలహీనపర్చేలా సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్ ఛానెళ్లు ప్రయత్నిస్తే వాటిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

# మాస్కోలోని కర్మాగారంలో భారీ పేలుడు - 25 మందికి గాయాలు

**మాస్కో, ఆగస్టు9:** రష్యా రాజధాని మాస్కో లోని ఈశాన్య ప్రాంతంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో దాదాపు 25 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయాన్ని దేశ మినిస్ట్రీ ఆఫ్ ఎమర్జెన్సీ పేర్కొందని రష్యా వార్తా సంస్థ ఆర్ఐఎ నొవొస్టి వెల్లడించింది. జాగ్రోస్కి ఆప్టికల్ ప్లాంట్‌లో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇది సాంకేతిక కారణాలతో చోటుచేసుకున్న ప్రమాదమని రష్యా చెబుతోంది. ఈ ప్లాంట్‌లో రష్యా సైన్యానికి అవసరమైన ఆప్టికల్, ఆప్టో ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేస్తుంది. దీంతోపాటు వైద్య పరిశ్రమకు అవసరమైన సామగ్రిని కూడా రూపొందిస్తుంది. బుధవారం తెల్లవారుఝామున మాత్రం మాస్కో పరిసరాల్లో రెండు డ్రోన్లను భద్రతా దళాలు కూల్చివేశాయని మేయర్ సెర్గీ సొబ్యానిన్ పేర్కొన్నారు. ఈ రెండు యుద్ధాల్లో వినియోగించే డ్రోన్లని ఆయన వెల్లడించారు. వీటిల్లో ఒకదాన్ని అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద కూల్చినట్లు చెప్పారు. నీపర్ నది వద్ద ఉక్రెయిన్ బలగాలు దాడులు చేస్తున్నాయని రష్యా



మీడియా చెబుతోంది. ఖెర్సాన్ ప్రాంతంలోని కోజాచీ లహేరి అనే గ్రామంపై ఉక్రెయిన్ దళాలు దాడి చేశాయని రష్యా బ్లాగర్ ఒకరు పేర్కొన్నారు. ఈ దాడిలో ముగ్గురు అధికారులతో సహా 25 మంది రష్యా సైనికులు చనిపోవడం గానీ, బందీలుగా చిక్కడంగానీ జరిగిందని వెల్లడించారు. ఆ గ్రామంపై ఉక్రెయిన్ సైన్యం పట్టు సాధించకపోయినా నీపర్ నది సమీపంలో వారి కదలికలు బలంగా ఉన్నాయని సదరు బ్లాగర్ వెల్లడించారు.



బుధవారం ఇందిరాపార్కు వద్ద ధర్నాలో అభివాదం చేస్తున్న వివిధ కార్మిక సంఘాల నేతలు

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

### తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘాల నేతల పిలుపు

**హైదరాబాద్ (ధర్నాచౌక్),ఆగస్టు 9, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని వివిధ కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. బుధవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో కార్మిక మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేసించి సీఐటీయూ నాయకులు ఎం.సాయిబాబు, ఐఎన్‌టియూసీ నాయకులు నాగన్నగౌడ్, ఏఐటియూసీ నాయకులు ఎస్.బాలరాజు, హెచ్‌ఎంఎస్ నాయకులు ఎస్.సుదర్శన్‌రావు, ఎఫ్‌టీయూ నాయకులు కె.సూర్యం తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతనాలు జీవోలను తక్షణమే అమలుచేయాలని, రైతాంగానికి కనీస మద్దతు ధర ప్రకటించాలన్నారు.దేశంలోని అత్యధిక ధనవంతుల ఆదాయంపై సంపద టాక్స్‌ను పెంచి, విద్య,ఆరోగ్యం, వ్యవసాయ రంగాలకు కేటాయించాలని, పెట్రోల్, డీజిల్‌పై సెంట్రల్‌ఎక్సైజ్ డ్యూటీని తగ్గించాలని డిమాండ్‌చేశారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మికహక్కులను, దేశాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పశ్యపద్మ, టి.సాగర్, సీఐటీయూ నాయకులు జే. వెంకటేష్, ఐఎఫ్‌టీయూ నాయకులు సాధినేని వెంకటేశ్వరరావు, ఎస్.ఎల్.పద్మ, బీఆర్‌టీయూ నాయకులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థి నాయకులపై చేయి చేసుకుంటున్న డిసిపి వెంకటేశ్వర్‌రావు

## 'చలో సచివాలయం' విద్యార్థుల అరెస్టు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 9 ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం బుధవారం 'చలో సచివాలయం ప్రదర్శన' నిర్వహిస్తున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) రాష్ట్ర విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు. చొక్కాలు పట్టుకుని కిందపడేసి గుంజారు. బలవంతంగా అరెస్టు చేశారు. డిసిపి వెంకటేశ్వర్‌రావు విద్యార్థులపై చేతులతో దాడి చేశారు. అరెస్టు సమయంలో విద్యార్థులకు పోలీసులకు మధ్య వాగ్వివాదం, తోక్కిసలాట జరిగింది. కొద్ది సేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఎట్టకేలకు పోలీసులు విద్యార్థులను బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి అరెస్టు చేశారు. తొలుత ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆనేక మంది విద్యార్థులు లిబర్టి నుంచి సచివాలయం ముట్టడించేందుకు ప్రదర్శనగా బయలుదేరారు. ర్యాలీకి అనుమతిలేదని పోలీసులు విద్యార్థులను అడ్డుకున్నారు. దీంతో విద్యార్థులు ముందుకు వెళ్ళటానికి ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకుని దాడి చేశారు.ఈ దాడిలో ఆరుగురు విద్యార్థులు గాయపడినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కసిరెడ్డి మాణిక్‌రెడ్డి, పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలు పరిష్కారం కోసం చలో సచివాలయంకు ప్రదర్శనగా వెళుతున్న విద్యార్థులను పోలీసులు అక్రమంగా అడ్డుకున్నారని ఆరోపించారు. విద్యార్థులపై దాడి చేసిన డిసిపి వెంకటేశ్వర్‌రావును తక్షణమే సస్పెండ్ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్‌లో మీడియా, విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం తీసుకువచ్చిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఇటిక్యాల రామకృష్ణ, రెహమాన్, క్రాంతి, రఘురాం, నాగజ్యోతి, రాజు, బరిగేల వెంకటేష్, లక్ష్మణ్, పి.శివ, మురళి, అన్వర్, ఆంజనేయులు, శరత్ తదితరులు పాల్గొన్నారు. డిసిపిని తక్షణమే సస్పెండ్ చేయాలని సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని లేకపోతే సహించేది లేదని ఆమె హెచ్చరించారు.విద్యార్థులపై పోలీసులు దాడులకుపాల్పడటం సిగ్గుచేటని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలి ఉల్లాఖాద్రి, కె.ధర్మేంద్ర, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నిర్లకెంటి శ్రీకాంత్ చెప్పారు.

## బంగారు తెలంగాణలో దళితులకు రక్షణ లేకుండా పోయింది

### దోషులను కఠినంగా శిక్షించాలి

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి, నిరంజన్

**హైదరాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త:** నగరంలోని మలక్‌పేటలో పోలీసుల నిర్లక్ష్యం కారణంగా ఒక నిండు ప్రాణం బలైందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి మండిపడ్డారు. సకాలంలో సరిగా స్పందించకపోవడం కారణంగా అవమానం పరచడంతో ఒక దళిత యువకుడు ఆత్మచేసుకున్నాడన్నారు. దీనికి పూర్తిబాధ్యత ప్రభుత్వమే వహించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విజయ్ అన్నను ఫరూక్ అనే యువకుడు దాడి చేసి గాయపరిస్తే విజయ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడని, కానీ పోలీసులు కేసు పెట్టి పట్టించుకోలేదన్నారు. దీని వల్లనే ఫరూక్ మళ్లీ విజయ్‌కి కాల్ చేసి నీ గర్భవతి అయిన భార్యను బండరాయితో కొట్టి చంపుతానని బెదిరించారని, ఈ విషయంలో విజయ్ పోలీసులకు ఫిర్యాదు చేస్తే కులం పేరుతో దోషించారన్నారు. ఈ విషయంలో పోలీసులు రక్షణ కల్పించలేకపోయారన్నారు. బాధితుల పక్షాన పోరాటం చేసిన దళిత కాంగ్రెస్ చైర్మన్ ప్రీతమ్, ఉదయ్‌ను పోలీసులు అరెస్టు చేయడం దారుణం అన్నారు.

**దళితులకు రక్షణ ఏది?: నిరంజన్**

బంగారు తెలంగాణలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని టిపిసిసి నీయిర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. విజయ్ విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరు బాగా లేదన్నారు. ప్రభుత్వం దోషులపైన, నిర్లక్ష్యంగా ప్రవర్తించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. విజయ్‌కుటుంబానికి రూ.50లక్షల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు

### అరకు నుంచి హైదరాబాద్‌కు మోటార్ సైకిల్‌పై రవాణా

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో గంజాయి స్మగ్లింగ్ ఆగడం లేదు.ఓవైపు పోలీసులు మరోవైపు అబ్కారీ శాఖ ఇంకోవైపు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) అధికారులు వరుసగా దాడులు చేస్తూ పదుల సంఖ్యలో స్మగ్లర్లను అరెస్టు చేస్తున్నా కొత్తవారు స్మగ్లింగ్‌ను ఆపడం లేదు. ఈ క్రమంలో ఎ పిలోని తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఇద్దరు అంతరాష్ట్ర స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడ్డారు. ఎపిలోని వైజాగ్ ప్రాంతంలోగల అరకునుంచి మోటార్ సైకిల్‌పై వీరిద్దరు 16 కిలోల గంజాయితో హైదరాబాద్‌కు రావడం గమనార్హం. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 16 కిలోల గంజాయితో పాటు స్మగ్లింగ్‌కు వాడిన మోటార్ సైకిల్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు బుధవారం మీడియాకు వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా రౌతులపూడి మండలం గిడజాం గ్రామానికి చెందిన యర్రా లవరాజు (18) ఇంటర్ వరకు చదివాడు.తన గ్రామంలోనే వ్యవసాయం చేస్తూ తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా వున్నాడు. అయితే వ్యవసాయంలో ఆశించినంత డబ్బులు రాకపోవడంతో ఇతను దారితప్పి గంజాయి స్మగ్లర్‌గ మారాడు. పలుమార్లు ఇతను ఎపిలోని పలు ప్రాంతాల నుంచి తక్కువ ధరకు గంజాయి కొని దానిని పలు మార్గాలలో హైదరాబాద్‌కు తరలించి అధిక ధరలకు అమ్మి దండిగా సంపాదించాడు. కాగా తాజాగా ఇ తను తనకు బంధువైన తూర్పు గోదావరి జిల్లా కిర్లంపూడి మండలం గెద్దనపల్లి గ్రామానికి చెందిన కొప్పనాతి అజయ్ కుమార్ (25)తో భేటీ అయి మోటార్ సైకిల్‌పై అరకు నుంచి హైదరాబాద్‌కు గంజాయి స్మగ్లింగ్ చేసేందుకు సహకరించాలని కోరారు. ఇందుకు దండిగా లాభాలు ఇస్తానని ఆశచూపాడు. ఇందుకు అజయ్ కుమార్ అ ంగీకరించడంతో వారం



టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు

రోజుల క్రితం ఇద్దరు కలిసి మోటార్ సైకిల్‌పై తూర్పు గోదావరి జిల్లా నుంచి అరకు వెళ్లారు. అక్కడ కిలో 2500 రూపాయల చొప్పున 16 కి లోల నాణ్యమైన గంజాయిని కొనుగోలు చేశారు. అనంతరం దీనిని మోటార్ సైకిల్‌పై వుంచి ఎవరికి అనమానం రాకుండా ఇద్దరు హైదరాబాద్‌కు మంగళవారం వచ్చారు. వీరిద్దరు ఈ గంజాయిని అమ్మేందుకు లంగర్‌హౌజ్‌కు రాగా అంతకు ముందు దీని పక్క సమాచారం అందుకున్న పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఖలీల్‌పాషా నేతృత్వంలోని పోలీసు బృందం సాయంత్రం ఆరు గంటల సమయంలో దాడిచేసి ఇద్దరిని అరెస్టు చేసింది. వీరిద్దరి వద్ద 16 కిలోలగంజాయితోపాటు మోటార్ సైకిల్‌ను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం లంగర్‌హౌజ్ పోలీసులకు అప్పగించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నో అడ్మిషన్ బోర్డులు ఏర్పాటు చేసే స్థాయికి చేరాలి

### జిల్లాలో టెన్త్‌లో 10 జీపీఏ సాధిస్తే ఐ ప్యాడ్‌లు అందిస్తా: మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు పెచ్చులు ఊడటం. ఎప్పుడూ కూలుతాయో తెలియని పరిస్థితిలో పాటు బురదమయం, శిథిలా అవస్తలతో అధ్వాహ్నంగా వుండేవని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రూ. 5 కోట్లతో సుందరీకరించిన బాలికల విద్యా సముదాయాన్ని, సింథటిక్ ట్రాక్ బాస్కెట్‌బాల్ ప్లే గ్రౌండ్‌ను, రన్నింగ్ ట్రాక్‌ను బుధవారం అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రూ.9వేల కోట్లతో మన ఊరి మన బడి పథకం కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చడం జరుగుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ బోధన ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు వుంటే విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెరిగి చదువుతోపాటు క్రీడల్లో రాణించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాక ముందు ఈ ప్రాంతంలో 4వందల కాలేజీలు వుంటే నేడు అ సంఖ్య 1340కి పెరిగిం దన్నారు. అలాగే 5 మెడికల్ కాలేజీలు వుంటే నేడు 34 కాలేజీలు వచ్చాయన్నారు. కళాశాలల్లో, పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు పౌష్టికరమైన అహారాన్ని అందించడానికి ఇటీవల సీఎం కేసీఆర్ 25 శాతం మెస్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. జిల్లాలో గతంలో 9 గురుకుల పాఠశాలలుంటే నేడు 33కు చేరాయని, 20 వేల మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని తెలిపారు. టెన్త్‌లో 10 జీపీఏ సాధించే ప్రతి విద్యార్థికి ఈ యేడు విద్యా సంవత్సరంలో ఐపాడ్ అందిస్తానన్నారు. గత పరీక్ష ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన 140 మంది విద్యార్థులకు రూ.10వేల నగదు అందించడం జరిగిందన్నారు. జిల్లాలోని 40 జడ్పీహెచ్ఎస్ పాఠశాలలకు రూ.50 వేల విలువైన క్రీడా సామగ్రిని అందించడం జరుగుతందని,పిల్లలు సద్వినియోగం



సమావేశంలో చిన్నారులతో సరదాగా ముచ్చటిస్తున్న మంత్రి హరీష్‌రావు

చేసుకొని చదవుతోపాటు క్రీడల్లో రాణించేలా చూడాలన్నారు. టిఎస్ఈడబ్ల్యుఐడిసి చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, బిఆర్ఎస్ నాయకులు రాజనర్సు, హెచ్‌ఎం శ్రీదేవి తదితరులు మాట్లాడారు.

**చిన్నారులతో ముచ్చటించిన : మంత్రి హరీష్‌రావు**

జిల్లా కేంద్రంలోని బాలికల పాఠశాలలు, కాలేజీ సముదాయం ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి హరీష్‌రావు విద్యార్థులతో సరదాగా అత్మీయంగా ముచ్చటించారు. మంచిగ చదువుకొని ఎం అవుతారని అంటూ వారితో అత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంతోషంగా మంత్రికి సమాధానం ఇచ్చారు. ఒకరు కలెక్టర్ అవుతానని మరోకరు పోలీసు ఆఫీసర్ అవుతానని సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో పేర్లు సరిచూసుకోండి

### హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం తప్పులు లేని ఓటరు జాబితా ఉండాలనే లక్ష్యంతో హైదరాబాద్ జిల్లాలోని ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో సరిచూసుకోవాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనరన రోనాల్ రోస్ తెలిపారు. ఓటరు జాబితాలో పేరులో ఉన్న అక్షర దోషాలు మిస్ మ్యాచ్ ఫోటోలు, జాబితాలో ఫోటోలు, ఇంటినెంబర్, అడ్రస్,పుట్టిన తేది, జెండర్, మొబైల్ నెంబర్ నమోదు, ఓటరుతో ఉన్న కుటుంబ సభ్యుల పేర్లు, రిలేషన్‌లాంటి జాబితాలో తప్పుడు నమోదైనచో అంతేకాకుండా ఒకే కుటుంబానికి సంబంధించిన ఓటర్లు అదే నియోజకవర్గం ఒకే పోలీసు స్టేషన్‌లోనే కాకుండా అదే నియోజకవర్గంలో గత వేర్వేరు పోలింగ్ స్టేషన్‌లో గానీ బార్డర్ నియోజకవర్గంలో ఉన్నచో, సంబంధించిన తప్పులు అన్నింటిని సరిచేసుకునేందుకు జాబితాలో మార్పులు, చేర్పులు కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ రెండవ స్పెషల్ సమ్మరీ రివిజన్ ద్వారా వెసులుబాటు కల్పించింది. ఈ నేపథ్యంలో ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం అన్నింటికి ఫారం.8 ద్వారా ఆన్‌లైన్ ద్వారా, ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని నమోదు చేసుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం ఓటరు జాబితాలో పేరు లేకుండా కేవలం ఎపిక్ కలిగి ఉన్న తమ ఓటు హక్కు వినియోగం చేసుకునే అవకాశం లేనందున అలాంటి వారు ఫాం.6 ద్వారా పైన తెలిపిన వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా హెల్ప్ లైన్ నెంబరు.1950కి ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సంప్రదించవచ్చునన్నారు.

## ఓట్ల కోసమే బిసిలకు లక్ష బిక్షమిస్తున్నారు

### బిజెపి నేత బూర నర్సయ్యగౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఓట్ల కోసం బిసిలకు రూ.లక్ష రూపాయల బిక్షమిస్తున్నారని బిజెపి నేత బూరనర్సయ్యగౌడ్ మండిపడ్డారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యాలయంలో బిఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. కెసిఆర్ బిసి వ్యతిరేక విధానాలపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. అందులో ఈనెల 12వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. గృహలక్ష్మి పథకం దరఖాస్తు చేసుకోవడానికి మూడు రోజుల సమయం సరిపోదన్నారు. అడిగి మరీ మోడితో కాంగ్రెస్ తిట్టించుకుంటుందన్నారు. మణిపూర్‌లో మూడు తెగల మధ్య ఆధిపత్యపోరు జరుగుతుందన్నారు. మణిపూర్ అల్లర్ల మండలలో విపక్షాలు చలికాచుకుంటున్నాయన్నారు. హైదరాబాద్‌లో డ్యూటి నుంచి ఇంటికి వెళ్తున్న యువతిని నగ్నంగా చేస్తే పోలీసులు ఏమై పోయారన్నారు. కెసిఆర్ తయారు చేసిన తాగుబోతు వెధవ మహిళను వివస్త్రను చేస్తే తెలంగాణ సమాజం తలదించుకుంటున్నారు. ఘటనకు కెసిఆర్ ప్రవేశపెట్టిన తాగుబోతు విధానమే ఇందుకు కారణం అన్నారు. ఏం ముఖం పెట్టుకుని అవిశ్వాస తీర్మానం పెడతరన్నారు. రాష్ట్రంలో వీధికో శ్యాంబాబు తయారు చేస్తున్నారన్నారు.

## గిరిజన సంక్షేమానికి కృషి: ఆదివాసీ దినోత్సవంలో మంత్రి సత్యవతి

**హైదరాబాద్,ఆగస్టు 9, ప్రభాతవార్త:** తెలంగాణలోని గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోందని ఆశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. గిరిజనులకు ఏం సమస్యలు ఉన్నాయో తెలుసుకుని మరీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీర్చారని చెప్పారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని గిరిజనభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసీ దినోత్సవ వేడుకలను సీఎం కేసీఆర్ నిర్మించిన ఆదివాసీ భవన్‌లో జరుపుకోవడం మంచి పరిణామమన్నారు. యువతకు ఈ ఆదివాసీ దినోత్సవం ఎంతో నేర్పిస్తుందని చెప్పారు. గిరిజనుల్లోని గుస్సాడీ, బంజరు, ఇతరజాతులు ముందుకు వెళ్లాలని సూచించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల నాలుగురోజుల్లో ఒక రోజు మొత్తం పోడు భూములు, ఆదివాసీలు, గిరిజనుల గూర్చే చర్చ నడిచిందని, అంటే ఆ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రత్యేకనుఇస్తుందో అర్థమవుతోందన్నారు. తండాలను పంచాయితీలు చేయడం, 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి సీఎం కేసీఆర్ గిరిజనులకు ఆరాధ్య దైవంగా నిలిచారని చెప్పారు.విద్యకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గిరిజన పాఠశాలల్లో అనేక వసతులు ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 4.6లక్షల ఎకరాలకుగాను 1.51 లక్షల ఎకరాలను పోడు రైతులకు ఇచ్చి పట్టాలను అందచేసిందని ప్రశంసించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గిరిజనుల వెనుకబాటుతనాన్ని తొలగించాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచ స్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ చోరీ ముఠా గుట్టురట్టు.. ఒకరి అరెస్టు, 563 స్మార్ట్‌ఫోన్లు స్వాధీనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 9 ప్రభాతవార్త:** సెల్ ఫోన్లను చోరీ చేసి, వాటి ఐఎంఈఐ నెంబర్లను మార్చి ఇతరులకు విక్రయిస్తున్న ఓ ముఠా గుట్టును సైబరాబాద్ పోలీసులు రట్టు చేశారు. చోరీ చేసిన సెల్‌ఫోన్లను ఇతరుల వద్ద నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి, వాటిని మరికొంతమంది వ్యక్తులకు ఎక్కువ ధరకు వి క్రయిస్తున్న దళారిని రాయదుర్గం, మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. ఇతని వద్ద నుంచి 1.92కోట్ల విలువైన 563స్మార్ట్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను మాదాపూర్ డిసిపి సందీప్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లాకు చెందిన గారడి రామన్‌జీ(54) నగరానికి వచ్చి ఎల్‌బినగర్‌లో నివాసం ఉంటున్నాడు. 1995నుంచి 2005వరకు నగరంలోని ఫలక్‌నూమా బస్‌డిపోలో ఆర్‌టిసి కండక్టర్‌గా విధులు నిర్వహించిన రామన్‌జీ అనంతరం రియల్ ఎస్టేట్ వ్యాపారంలోకి దిగాడు. రియల్ ఎస్టేట్‌లో నష్టాలు రావడంతో సులభంగా డబ్బు సంపాదించడం కోసం చోరీ సొత్తు విక్రయించాలని నిర్ణయించాడు. సెల్‌ఫోన్ చోరీ నిందితుల నుంచి తక్కువ ధరకు సెల్ ఫోన్లను కొనుగోలు చేసి వాటిని ఎక్కువ ధరకు నగరంలోని పలువురు వ్యాపారులకు విక్రయించసాగాడు. గతంలో చోరీ సెల్‌ఫోన్లను విక్రయిస్తూ శామీర్‌పేట పోలీసులకు 2016లో పట్టుబడి, జైలుకు వెళ్లి వచ్చాడు. జైలు నుంచి విడుదలైన తరువాత సైతం రామన్‌జీ ఇతే తరహాలో చోరీ సెల్‌ఫోన్ల విక్రయం మరోసారి ప్రారంభించాడు. పలు చోరీ చేసిన స్మార్ట్‌ఫోన్లను ఇతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆకీవీడు ప్రాంతానికి చెందిన ఆకాశ్, సన్నీలతో పాటు కర్ణాటక రాష్ట్రానికి చెందిన వంశీల వద్ద 2నుంచి 4వేల మధ్య ఒక్కో స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేసేవాడు. కొనుగోలు చేసిన స్మార్ట్‌ఫోన్ల ఐఎంఈఐ నెంబర్లను ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో మార్చివేసి వాటిని నగరానికి చెందిన ఆసిఫ్, అర్షద్‌లకు విక్రయించేవాడు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో ఇతరుల భూమి లోపలికి అక్రమ చొరబాటు కేసు సైతం రామన్‌జీ మీద నమోదైంది. కాగా రామన్‌జీ తన క్రెటా వాహనం (టిఎస్07 జియు6797)లో భారీ ఎత్తున చోరీ సెల్‌ఫోన్లను రవాణా చేస్తున్నట్లు సమాచారం అందుకున్న రాయదుర్గం, మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు గచ్చిబౌలి చౌరస్తా వద్ద వలపన్ని పట్టుకున్నారు. కారులో ఉన్న 4 థర్మాకోల్ బాక్సులు, 3 బ్లాక్ బ్యాగులను తెరిచి చూడగా, అందులో 563 స్మార్ట్‌ఫోన్లు లభించాయి. ఇందులో సామ్‌సంఘ్, వన్‌ప్లస్, ఒప్పో, రియల్‌మీ, మోటరోలా, వివో వంటి ఖరీదైన స్మార్ట్‌ఫోన్లు ఉండడం విశేషం. దీంతో నిందితుడిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 563చోరీ చేసిన సెల్‌ఫోన్లతో పాటు 3లక్షల నగదు, రెండు నిందితుడి సెల్‌ఫోన్లు, హ్యుందాయ్ క్రెటా కారును స్వాధీనం చేసుకొని, రామాన్‌జీని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో మాదాపూర్ డిసిపి శ్రీనివాసరావు, రాయదుర్గం ఇన్స్‌పెక్టర్ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ డిసిపి సందీప్, నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న చోరీ స్మార్ట్‌ఫోన్లు

## రూ.2 వేల కోట్లు అప్పు చేసిన సర్కార్

### 2023-24లో రూ.21 వేల కోట్లకు చేరిన అప్పులు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సర్కార్ తాజాగా 2 వేల కోట్ల రూపాయల మేర రుణాన్ని సేకరించింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ జారీ చేసిన బాండ్లను రిజర్వ్ బ్యాంక్ ఈ వేలాన్ని నిర్వహించింది. 1,000 కోట్ల రూపాయల విలువైన బాండ్లను 9 ఏళ్ల కాలానికి, మరో 1,000 కోట్ల రూపాయల విలువైన బాండ్లను 18 ఏళ్ల కాలానికి జారీ చేసింది. రిజర్వ్ బ్యాంక్ నిర్వహించిన ఈ వేలంలో 7.46 శాతం, 7.43 శాతం వడ్డీకి రాష్ట్ర ఆర్థిక శాఖ జారీ చేసిన బాండ్లు అమ్ముడు పోయాయి. దీంతో అప్పుల రూపంలో తెలంగాణ ఖజానాకు 2,000 కోట్ల రూపాయలు సమకూరాయి. తాజాగా తీసుకున్న ఈ 2 వేల కోట్ల రూపాయల అప్పులతో ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అప్పు 21 వేల కోట్ల రూపాయలకు చేరింది. గత వారం వరకూ రాష్ట్ర ప్రభుత్వం 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేయగా, తాజాగా తీసుకున్న 2 వేల కోట్ల రూపాయలతో 20 వేల కోట్ల రూపాయల మార్క్‌ను దాటినట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి.

## రూ.50కు తగ్గిన టమాటా

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** తెలంగాణలో టమాటా ధరలు మళ్లీ తగ్గాయి. మొన్నటి వరకూ బహిరంగ మార్కెట్‌లో కిలో 200 రూపాయలు పలికిన టమాటా గత నాలుగు రోజులు నుండి 150 రూపాయల నుండి 120 రూపాయలకు తగ్గింది. తాజాగా బుధవారం గుడిమల్కాపూర్ మార్కెట్ రోడ్లులో కిలో టమాటా 50 రూపాయలకు విక్రయించారు. ఇక్కడ రెండు రోజుల క్రితం మొదటి రకం టమాటా కిలో 90రూపాయలు అంటూ బోర్డు పెట్టి మరీ వ్యాపారులు విక్రయించారు. అది మరో 40రూపాయలు తగ్గి ఇప్పుడు 50 రూపాయలకు పడిపోయింది. ఇక హైదరాబాద్ మెహిదీపట్నం రైతు బజార్‌లో సోమ, మంగళవారాల్లో కిలో టమాట 63 రూపాయలుగా ధర ఉంది. కాగా నెలాఖరు వరకూ టమాటా ధరలు పూర్తిగా తగ్గుముఖంపడతాయని మార్కెటింగ్ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## సమస్యల్లో గోపాలమిత్రులు

### దినదిన గండంలా మారిన బతుకులు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** తెలంగాణలో మూగజీవులకు సత్వర వైద్య సేవలు అందిస్తున్న గోపాలమిత్రుల పరిస్థితి దయనీయంగా తయారైంది. ఆరుగాలం చెమటోర్చి శ్రమించినా అతి తక్కువ గౌరవ వేతనంతో సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నారు. మేలు జాతి ఆవులు, గేదెల పునరుత్పత్తి, పాల ఉత్పత్తి పెంపు లక్ష్యంగా ఏర్పాటైన 1,807 మంది గోపాలమిత్రులు గత 23 ఏళ్లుగా విధులు నిర్వర్తిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారు. వాస్తవానికి పశువులకు కృత్రిమ గర్భధారణ సేవలు అందించే ఉద్దేశ్యంతో గోపాల మిత్ర వ్యవస్థను ఏర్పాటు చేసినా, పశు సంవర్ధక శాఖ అమలు చేస్తునన నపశు గర్భకోశ చికిత్స వైద్య శిబిరాలు, గొర్రెలు, మేకల్లో నట్టల నివారణ, పశుగ్రాసం పెపకం, పశువులకు టీకాలు వంటి వివిధ కార్యక్రమాల్లో సేవలు అందిస్తున్నారు. వీరికి నెలకు 11,050 రూపాయలు చొప్పున ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనం ప్రస్తుతం పెరిగిన ధరలకు ఎక్కడా పొంతన లేకుండా పోయింది. కనీస వేతనం ఇవ్వడంతో పాటు, పశుగణాభివృద్ధి సంస్థను పశు సంవర్ధక శాఖలో విలీనం చేయాలని గోపాలమిత్రులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఆఫీసు సబార్డినేట్లుగా పశుసంవర్ధక శాఖలో 50 శాతం కోటాతో నియమించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరుతున్నారు.

## ఈ యేడాది చివరికి యాదాద్రిలో విద్యుత్ ఉత్పత్తి

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం ఈ ఏడాది డిసెంబరు నాటికి రెండు యూనిట్లు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 5/800 మెగావాట్లు కలిగిన మొత్తం 4,000 మెగా వాట్ల సామర్థ్యం కలిగిన యాదాద్రి థర్మ్ విద్యుత్ కేంద్రం (వైటీపీఎస్) మొదటి రెండు యూనిట్లను డిసెంబరు నెలలో ప్రారంభించేందుకు కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వీటి వివరాలను వెల్లడించింది. జూలై 31వ తేదీ నాటికి ఐదు యూనిట్ల పని వ్యవధి 72 శాతం మరియు 81 శాతంగా ఉంది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మొదటి రెండు యూనిట్లు 2021 అక్టోబరు నాటికి, మూడవ, నాల్గవ యూనిట్లు 2022 జూన్ నెల నాటికి, ఐదవ యూనిట్ 2022 అక్టోబరు నెల నాటికి పూర్తి కావాల్సి ఉంది. అయితే వీటికి సంబంధించి పనులు పూర్తి కానందున కొత్త కమిషనింగ్ షెడ్యూల్‌ను ప్రకటించింది. మొదటి రెండు యూనిట్లు 2023 డిసెంబరు నెల నాటికి, మూడు, నాల్గవ యూనిట్లు వరుసగా 2024 ఆగస్టు నెల నాటికి, ఐదవ యూనిట్ 2025 ఏప్రిల్ నెల నాటికి పూర్తవుతాయని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు.

## ఎస్సారెస్పీ, జూరాల్లో జల విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో కృష్ణా గోదావరి నదులపై ఉన్న అన్ని ప్రాధాన నీటిపారుదల ప్రాజెక్టులకు భారీగా ఇన్ ఫ్లో రావడంతో వాటిలో కొన్నింటిలో జల విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైంది. సాగు నీటి అవసరాల కోసం నీటిని విడుదల చేయడంతో మిగిలిన వాటి నుండి విద్యుత్ ఉత్పత్తి తర్వాత ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. విద్యుత్ శాఖఅధికారవర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు ఒక్కొక్కటి 9 మెగావాట్ల సామర్థ్యంతో నాలుగు టర్బైన్లతో ప్రస్తుతం 36 మెగావాట్ల ఉత్పత్తిని కలిగి ఉంది. ప్రాజెక్టుల్లో ఉత్పత్తిఅయ్యే విద్యుత్‌ను రామగుండం నుండి పోచంపాడు- బుస్సాపూర్ మధ్య 230కెవీ సబ్ స్టేషన్ ద్వారా విద్యుత్ లైన్‌కు అనుసంధానించారు. అదేవిధంగా జూరాల ప్రాజెక్టుకు సంబంధించి 44,616 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో ప్రాజెక్టు ఎగువ, దిగువన 234 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే కేంద్రాలను అధికారులు తాజాగా ప్రారంభించారు.కాగా రోజుకు 900 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో 150 మెగావాట్ల ఆరు యూనిట్లు ఉన్న శ్రీశైలం లెఫ్ట్ పవర్ హౌస్‌లోనూ విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు తెలంగాణవిద్యుత్ ఉత్పత్తి సంస్థలకు (జెన్‌కో)చెందిన అధికారులు ఏర్పాట్లుచేస్తున్నారు. శ్రీశైలంలో ప్రస్తుతనీటి మట్టం885అడుగులకు గాను 861 అడుగులు ఉండగా, 870 అడుగులకు చేరుకోగానే విద్యుత్‌ఉత్పత్తిని ప్రారంభించనున్నట్లు విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు.

## బాసర ట్రిపుల్ ఐటిలో 27 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వంలో చలనం లేదు

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త:** బాసర ట్రిపుల్‌ఐటిలో ఇప్పటి వరకు 27 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న బండి పోట్ల రాష్ట్ర సమితిలో చలనం లేదని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈమేరకు ట్వీట్ చేశారు.ఈ విద్యాసంవత్సరంలోనే నలుగు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయినా దొరకు పట్టింపులేదన్నారు. గొప్ప ఆశయాలతో వచ్చిన పేద విద్యార్థులకు పురుగుల అన్నం, మురుగునీరు పెట్టి ఆత్మహత్యలకు ఉసిగొల్పుతున్నాడన్నారు.సర్కారు నియమించిన డైరక్టర్లు కెసిఆర్‌లాగానే డుమ్మాలు కొడుతున్నారన్నారు. సిబ్బంది నియామకాలు మరిచారన్నారు. క్యాంపస్‌ల నిర్వహణ గాలికి వదిలేశారన్నారు. వైఎస్సాఆర్‌హయాంలో ట్రిపుల్‌ఐటిలో సీటుకోసం పోటీ పడిన విద్యార్థులు ఇప్పుడు దరఖాస్తు చేసుకోవడం మానేశారన్నారు. ట్రిపుల్ ఐటిల్లో ఆత్మహత్యలపై దర్యాప్తు కమిటీని నియమించాలని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

## 30వ తేదీ వరకు గడప గడపకు యువజన కాంగ్రెస్

### యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త:** ప్రతి గ్రామ, మండలాలలో యువజన కాంగ్రెస్ జెండాలను ఎగురవేయడమే లక్ష్యంగా యువత పాటు పడాలని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి పేర్కొన్నారు. బుధవారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధీభవన్‌లో యువజన కాంగ్రెస్ జెండాను శివసేనారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి మాట్లాడుతూ బుధవారం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్ర మం ఆగస్టు 30వతేదీ వరకు కొనసాగుతుం దన్నారు.ఈనెల 30వ తేదీ వరకు నెల రోజుల పాటు మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ దిమ్మను నిర్మించి యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి జెండాపండగను నిర్వహించాలని కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.



# ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే విపక్ష 'అవిశ్వాసం'

## లోక్‌సభలో రెండున్నరగంటలు ప్రసంగించిన అమిత్‌షా

## యుపిఎ హయాంలోని అవినీతిపై ధ్వజం



**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ప్రతిపక్ష కూటమి ప్రవేశపెట్టిన అవి శ్వాస తీర్మానం ప్రజలను తప్పుదోవపట్టించడానికేనని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ధ్వజమెత్తారు. మణిపూర్‌లో హింసపట్ల కేంద్ర వైఫల్యం అంటూ విపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాసతీర్మానంపై జరిగిన చర్చలో బుధవారం ఆయన లోక్‌సభలో ప్రసంగించారు. తన ప్రసంగం మొత్తం రైతు సంక్షేమం, మహిళలు, నిరుపేద సంక్షేమంకోసం కేంద్రం చేపట్టిన ప్రగతి కార్యాచరణను వివరించేందుకు ప్రాధాన్యం ఇచ్చారు. అంతేకాకుండా కొవిడ్‌కాలంలో చేపట్టిన కార్యా చరణ, డ్రగ్స్ అరాచకానిన కట్టడిచేసిన వైనంపై ఆయన ప్రసంగంలో ప్రస్తావించారు. ప్రధానిమోడీపై ప్రవేశపెట్టిన అవిశ్వాసం ప్రతిపాదన కేవలం రాజకీయంగా ప్రతిపా దించేందనని విమర్శించారు. లోక్‌సభలో రెండున్నర గంటల పాటు ఏకధాటిగా ప్రసంగించిన అమిత్‌షా యుపిఎ హయాంలోని అవినీతి, కుటుంబపాలనపైనా ధ్వజమెత్తారు. 30 ఏళ్లుగా ఈ దేశం వంశపారంపర్యపాలనతో సతమతం అయిందని, అవినీతి, కులతత్వంతో ఇబ్బందులుపడిందని, ప్రధానిమోడీ పాలన పగ్గాలుచేపట్టిన తర్వాత వీటన్నింటినీ రూపుమాపి దేశాన్ని పనిచేసే ప్రభుత్వం తీరులో ముందుకు తీసుకెళ్లారన్నారు. స్వాతంత్ర్యం తర్వాత దేశంలో ఒకే ఒక్కరిని ప్రజలు విశ్వసించారని, అది ప్రధాని నరేంద్రమోడీ మాత్రమేనన్నారు. విపక్షం తెచ్చినఅ విశ్వాసం ప్రజల విశ్వాసాలను ప్రతిబింబిచేది కాదని, అసహనంతో విపక్షాలు తెచ్చిన తీర్మానం మాత్రమేనని అమిత్‌షా దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీవల్లే బిజెపి గెలిచేందుకు లంచాలిచ్చేది కాదనిఅన్నారు. నరసింహారావు అధికారంలో ఉండగా అవిశ్వాస తీర్మానం తెచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడేందుకు జార్ఖండ్‌ముక్తి మోర్చా, ఇతర అనేకమంది నాయకులకు లంచాలిచ్చి గట్టెక్కారని ఆరోపించారు. అనేకమంది నాయకులు జైళ్లపాలుచేసారని, కాంగ్రెస్‌హ యాంలో పివి నరసింహారావు కూడా జైలుకెళ్లాల్సి వచ్చిందన్నారు. 199లో అటల్‌బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం వచ్చినతర్వాత ప్రవేశపెట్టిన అవిశ్వాసంలో ఒకే ఒక్క ఓటుతో కోల్పోయామని గుర్తుచేసారు. అదేసమయంలో మేం కూడా లంచాలిచ్చి ఉంటే గట్టెక్కి ఉండేవారమన్నారు. అవిశ్వాసాన్ని ఐక్యమత్యమైన బిజెపి ప్రభుత్వానికి మద్దతుగా ఎంతమంది ఉన్నారోనే తేలిపో తున్నదన్నారు. సభలో హాజరయిన రాహుల్‌గాంధీని ఉద్దేశించి పరోక్షంగా ఎద్దేవచేస్తూ ఈసభలో ఒక నాయకుడు ఉన్నారని, 13 సార్లు అవిశ్వాసం తెచ్చారని, 13 పర్యాయాలుకూడా విఫలం అయ్యారని ఎద్దేవాచేసారు. అమిత్‌షా తన ప్రసంగంలో కళావతి పదం ప్రయోగిస్తూ అన్ని సౌకర్యాలు తమ ప్రభుత్వం కళావతికి కల్పించిందని వివరించారు. ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకే ఈ అవిశ్వాసం అని ప్రజలు, పార్లమెంటు కూడా ప్రధానిమోడీ ప్రభుత్వంపై పూర్తి విశ్వాసంతో ఉన్నారన్నారు. ప్రజలు మోడీ ప్రభుత్వానికి పాలించాలనే రెండుసార్లు అధికారం ఇచ్చారని, భారత్‌లోనే కాదు ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన ప్రధాని మోడీ అని అమిత్‌షా పేర్కొన్నారు. రైతులకు ఉచితాలు అందించలేదని, రైతులు స్వయంసమృద్ధిసాధించేలా కృషిచేసామని చెప్పారు. రైతు రుణాలపరిమిత్తచేస్తామని యుపిఎ చెప్పడంతో వచ్చిందని రైతు రుణాలు మాఫీపై తమకు నమ్మకం లేదని, అయితే ఎవరికైతే రుణాలు అందరివలేదో వారికి చేరువచేస్తున్నా మన్నారు. దేశప్రజలకోసం ప్రధానిమోడీ నిర్విరామంగా పనిచేస్తున్నారని, రోజుకు 17 గంటలపాటుపనిచేస్తున్నారని, ఇప్పటివరకూ ఒక్కరోజు సెలవుతీసుకోలేదన్నారు. వాతావరణ మార్పులు అయినా అదే ఉగ్రవాదం అయినానని ఏదేశం అయినా ఒక ప్రపంచస్థాయి నినాదం తీసుకువచ్చిందంటే అది కేవలం భారత్ మాత్రమేనని, అదికూడా ప్రధాని మోడీ చొరవవల్లనే జరిగిందన్నారు. కాశ్మీర్‌లోని యువతకోసం తాము మాట్లాడుతున్నాం, కానీ హురియత్, జమాయత్, లేదా పాకిస్తాన్‌గురించి కాదని కాంగ్రెస్‌ను దెప్పిపొడిచారు. పాలనలో సహకరించకపోతే రాష్ట్ర ముఖ్యమంత్రిని మార్చాల్సి ఉంటుందని, కానీ ఈ ముఖ్యమంత్రిప్రస్తుత మణిపూర్‌పరిస్థితులను ఎప్పటికప్పుడు కేంద్రం దృష్టికి తెచ్చారన్నారు. మణిపూర్‌లోజరుగుతున్న హింస జాతుల వైరం అని పరిస్థితిని ఆధారంగా వచ్చిందేనని, రాజకీయ సమస్యగా మారకూడదన్నదే తమ అభిమతమని, మణిపూర్ లో హింసాకాండను ప్రభుత్వం ఎట్టిపరి స్థితుల్లోను సమర్థించబోమని, అలాగనిఉపేక్షించబోమని అమిత్‌షా చెప్పారు. మణిపూర్‌లో శాంతియుత వాతావ రణానికి ప్రతిపక్షాలు పూర్తి సహకారం అందించాలని కోరారు.

# 'అంగళ్ల'పై సిబిఐ విచారణ జరపాలి

## మాజీ సిఎం చంద్రబాబు డిమాండ్

**విజయనగరం, ఆగస్టు 9 ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లాలో జరిగిన దాడులపై సిబిఐ విచారణ జరగాలని టిడిపి జాతీయ



బుధవారం విజయనగరంలో మీడియాతో మాట్లాడుతున్న చంద్రబాబు

అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు.అంగళ్లలో జరిగిన దాడి ప్రణా ళికతో, కుట్రతో చేసిందేనని అన్నారు. ఈ ఘటనపై రాష్ట్రపతి, ప్రధానమంత్రి, రాష్ట్ర గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. సిబిఐ విచారణ జరిగే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని బుధవారం విజయనగరంలోని అశోక్‌బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన స్పష్టం చేశారు. ఎక్కడికి వెళ్లినా తనపై దాడి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అంగళ్లలో నన్ను చంపాలనే ఉద్దేశ్యంతో వైఎస్సార్సీ శ్రేణులు వచ్చారన్నారు. ఎన్.ఎస్.జి, మీడియా, ప్రజల సాక్షిగా తనపై దాడి జరిగిందని, చాలాసార్లు దాడిచేసేందుకు ప్లాన్‌చేశారని తెలిపారు. సైకో ముఖ్యమంత్రి ఆదేశాలతోనే తనపై హత్యాయత్నం చేసేందుకు కుట్రపన్నారని, సైకో చెప్పాడు కాబట్టే మంత్రి పెద్దిరెడ్డి, ఆయన తమ్ముడు తనపై దాడికి యత్నించారని చంద్రబాబు ఆరోపించారు. అంగళ్లకు చేరుకునే లోపే ఐదు వేల కోట్ల రూపాయల స్కామ్‌ను బయటపెట్టానని, రెండు ప్రాజెక్టులద్వారా మంత్రి పెద్దిరెడ్డి సుమారు మూడు వేల కోట్ల రూపాయల స్కామ్ చేశారని, అక్రమాలను బయటపెట్టానని ఉక్రోషంతో తనకు చంపేందుకు ప్రయత్నించారని ఆయన ఆరోపించారు. బెదిరించి దాడులు చేసి తనపైనే కేసులు పెడుతున్నారని, తనతో ఎవరు వస్తే వారిపై కూడా కేసులు పెడుతున్నారని, ముఖ్యంగా బెదిరించి స్టేట్‌మెంట్లు తీసుకుని కేసులు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



సినారె పురస్కారంతో మురళీమోహన్‌ను సత్కరిస్తున్న సుఖేందర్‌రెడ్డి, వంశీరామరాజు, దైవజ్ఞశర్మ తదితర అతిథులు

# మురళీమోహన్‌కు సినారె పురస్కారం: కౌన్సిల్ చైర్మన్ గుత్తా

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 9 ప్రభాతవార్త :** మహాకవి, సినీగేయ రచయిత, డా. సి.నారాయణరెడ్డి పేరుమీద మాజీ ఎంపి, నటుడు, నిర్మాత ఎం. మురళీమోహన్‌కు పురస్కారమివ్వడం ఎంతో సబబుగా ఉందని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సహకారంతో డా. సి.నారాయణరెడ్డి 92వ జయంతి మహో త్సవాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతిలో బుధవారం రాత్రి మురళీమోహన్‌కు సినారె నటనా యశోభూషణ, పలువురు నిష్ణాతులకు సినారె పురస్కారాలు, బిరుదుల ప్రదానం ఘనంగా జరిగింది. శిరోమణి డా. వంశీరామరాజు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, విశిష్ట అతిథిగా సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, గౌరవ అతిథులుగా సుధాకర్, కె.రామోజీ తదితరులు పాల్గొన్నారు. నేపథ్య గాయకుడు మనోకు సినారె జీవనసాఫల్య, కె.ప్రవీణ్‌కుమార్‌కు సినారె ప్రత్యేక పురస్కారాలతోపాటు డా. నారాయణకు సేవాభువన సమ్రాట్, ఎస్.రవి కుమార్, మురళీధర్‌రెడ్డి, జ్యోత్స్నలకు ఆత్మీయ పురస్కారాలు, డా. సుకుమార్‌కు సినారె వైద్యరత్నాకరం, డా. పోలిశెట్టి రామ్‌మోహన్‌కు జ్యోతిష మహర్షి, డా. సునిల్‌కు వైద్యసేవాదీప్తి బిరుదుల ప్రదానంచేసి ఎంతగానో అభినందించారు. ఎం.మురళీమో హన్ స్పందనలో సినారె పాటతో నా నటన ప్రారంభమై సినీరంగంలో 50వసం తాలు పూర్తిచేసుకొని ఆయన పేరున అవార్డు తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని సినారెతో తన అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. సభకుముందు సినారె కలం నుండి జాలువారిన ఆణిముత్యాల్లాంటి పాటలతో సినీగీతలహరి ఆహుతులకు వీనులవిందు చేసింది.

# పాతబస్తీలో 65 లక్షల రెండు వేల రూపాయల నకిలీ నోట్లు స్వాధీనం

**హైదరాబాద్ (చార్మినార్), ఆగస్టు 9 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీలో 65 లక్షల రూపాయల నకిలీ రెండు వేల రూపాయల నోట్లను చెలామణి చేయటానికి ప్రయత్నించిన నలుగురు వ్యక్తులను కాలాపత్తర్ పోలీసులు అదుపులోకీ తీసు కున్నారు. కాలాపత్తర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ దాలినాయుడు కథనం ప్రకారం సునాయాసంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో పాతబస్తీకి చెందిన నలు గురు వ్యక్తులు కలిసి కుత్బుల్లాపూర్‌కు చెందిన నదీం ఉద్దీన్ నుంచి 65 లక్షలు నకిలీ రెండు వేలరూపాయలు నోట్లు తీసుకున్నారు.కాలాపత్తర్‌కు చెందిన అన్వర్, రియాజ్ ఉద్దీన్, తలాబ్‌కట్టకు చెందిన జాహిద్ అలీ ఖాన్, మునీర్‌లు కలిసి నిన్న రాత్రి కుత్బుల్లాపూర్‌కు చెందిన నదీం ఉద్దీన్‌కు మూడు లక్షలు ఇచ్చారు.కాగా నదీం ఉద్దీన్ వీరికి 65 లక్షల రూపాయల నకిలీ రెండు వేల రూపాయల నోట్లు అందజేశాడు. అన్వర్, రియాజ్ ఉద్దీన్, జాహిద్ అలీ ఖాన్, మునీర్‌లు కలిసి పాతబస్తీలో నకిలీ రెండు వేల రూపాయల నోట్లను చెలామణి చేయటానికి ప్రయత్నించారు. సమా చారం అందుకున్న పోలీసులు నలుగురు నిందితులను అదుపులోకీ తీసు కున్నారు. వారివద్ద నుంచి 65 లక్షల నకిలీ రెండు వేల రూపాయల నోట్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును కాలాపత్తర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.కాగా నకిలీ రెండు వేల రూపాయల నోట్లు ఎక్కడ నుంచి వచ్చాయి అన్న విషయాన్ని పోలీసులు విచారణ చేస్తున్నారు.

# ఎపి టెన్త్ పరీక్షలో 7 ప్రశ్న పత్రాలు

**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధిం:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10వ తరగతి పరీక్షల్లో కొన్ని కీలక మార్పులు చేసింది.గత రెండు, మూడు విద్యాసంవత్సరాలు టెన్త్ పబ్లిక్ పరీక్షలో ఆరు ప్రశ్నా పత్రాల విధానం అమలు చేసారు. 2023-24 విద్యాసంవత్సరం నుంచి టెన్త్‌లో 7 పేపర్ల విధానం అమలు అవు తుంది.సైన్ ప్రశ్నా పత్రాన్ని రెండుగా ఇస్తారు. భౌతిక రసాయన శాస్త్రాలను కలిపి ఒక పేపరుగా 50 మార్కులకు ఇస్తారు. జీవశాస్త్రం పేపర్‌ను ప్రత్యేకంగా 50 మార్కులకు ఇస్తారు. ఈ రెండు పేపర్లకు కలిపి 35 మార్కులు సాధిస్తే ఉత్తీర్ణత సాధించి నట్లు ప్రకటిస్తారు.మిగిలిన అయిదు సబ్జెక్ట్‌లకు ఒక్కో ప్రశ్నా పత్రం 100మార్కులకు ఉంటుంది. తెలుగు ప్రశ్న పత్రంలో ఇప్పటి వరకు ఉన్న ప్రతిపదార్థం,భావం రాసే ప్రశ్నను తొలిగించారు.ఆ స్థానంలో ఒక పద్యం ఇచ్చి దానిపై ప్రశ్నలు ఇచ్చే విధానాన్ని తీసుకుని వచ్చారు.పద్యంపై నాలుగు ప్రశ్నలు ఇస్తారు.ఒక్కోదానికి రెండు చొప్పున 8 మార్కులు కేటాయించారు.గతంలో రెండో ప్రశ్నగా పద్యం,దాని భావానికి సంబంధించి 8 మార్కులు ఉండేవి.ఇప్పుడు గద్యాన్ని చదివి, నాలుగు ప్రశ్నలకు జవాబులు రాయాల్సి ఉంటుంది.దీనికి ఒక్కో ప్రశ్నకు రెండు చొప్పున 8 మార్కులు ఉంటాయి.ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. ఇక ఇప్పటి వరకు ఉన్న కాంపోజిట్ విధానాన్ని రద్దు చేసారు. ఇప్పటి వరకు 70/30 మార్కుల విధానంలో తెలుగు/ సంస్కృతం, ఉర్దూ/హిందీ. అరబిక్/ పార్శీ పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఇక నుంచి ఫస్ట్ ల్యాంగేజీ ఒక్కటే 100మార్కులకు ఉంటుంది.

# విద్యుత్ ఉద్యోగులు సమ్మెకు వెళ్లే ఆస్కారం లేదు: ఎపి మంత్రి పెద్ది రెడ్డి

**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్తు ఉద్యోగులు సమ్మెకు వెళ్ళే ఆస్కారం లేదని రాష్ట్ర ఇంధన, విద్యుత్తు శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. పీఆర్సీతో సహా వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలతో ఉందన్నారు. కొన్ని అంశాలపై విద్యుత్తు ఉద్యోగులు, ప్రభుత్వం మధ్య అవగాహన కుదరాల్సివుందన్నారు.చర్చలతో అది జరుగుతుందన్నారు. ఇందుకోసం మంత్రివర్గ ఉప సంఘం, విద్యుత్తు ఉద్యోగుల సంఘాలతో భేటీ ఏర్పాటు చేసామన్నారు.

# సాగునీటిరంగంలో తెలంగాణ అద్భుత విజయాలు

**హైదరాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త :** నీటిపారుదల రంగంకు సంబందించి తెలంగాణలో అద్భుతాలు ఆవిష్కృతమై తెలంగాణ కోటి ఎకరాల మాగాణంగా అవతరించింది. రాష్ట్రంలో గోదావరి నదిలో 967.94 టిఎంసిలు, కృష్ణానదిలో 299టిఎంపిలు మొత్తంగా రెండు నదులలో 1266.94 టిఎంసి నీరు లభ్యత వుంది. రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఈ నీటిని సక్రమంగా వినియోగించకపోవడంతో తెలంగాణ ప్రాంతం రైతాంగం తీవ్రంగా ఇబ్బంది పడ్డారు.2014లో రాష్ట్రం ఏరాటు అయిన తరువాత కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మించడం, ప్రాజెక్టుల నిర్మాణంకు సమాంతరంగా మిషన్ కాకతీయతో చెరువులు పునర్జీవం చేయడంతో కోటి 25లక్షల ఎకరాలకు సాగు నీరు అందింది. తెలంగాణలో సాగునీటి రంగంలో అభివృద్ధితో ఆయకట్టు 119 శాతం పెరిగింది.మరోవైపు నాగార్జునసాగర్, నిజామ్‌సాగర్, శ్రీరామసాగర్ ప్రాజెక్టుల ఆధునీకరణ కోసం ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు దశలవారి కార్యాచరణకు పూనుకున్నారు. పాలమూరు, సీతారామలిఫ్ట ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.2014కుముందు భారీ మధ్యతరహా ప్రాజెక్టులకు 38405 కోట్లు ఖర్చుచేస్తే తెలంగాణ ఆవిర్భావం తరువాత 1,55,210 .86 కోట్లు వ్యయంతో ప్రాజెక్టుల అభివృద్ధి కోసం కెసిఆర్ ప్రభుత్వం ఖర్చు చేసింది .సాగు నీటి పారకం 5.71 లక్షలకు గాను 17.23 లక్షల ఎకరాలకు పెరిగింది. భారీ ప్రాజెక్టులైన కాళేశ్వరం ద్వారా 18.25లక్షల ఎకరాలు కొత్తగా సాగులోకి వచ్చింది. ఈ ప్రాజెక్టుద్వారా మొత్తంగా 37.07 ఎకరాలకు నీటి స్థిరీకరణ జరిగింది.చొక్కారావు దేవాదుల ఇరిగేషన్ ప్రాజెక్టు తో 5.58లక్షల ఎకరాలు, రాజోలి బండతతో 2.03 ఎకరాలు, కల్వకుర్తితో 2లక్షల ఎకారలు పాలమూరు రంగారెడ్డితో 12.28లక్షల ఎకరాలు ఎస్సారెస్పీతో 3.23లక్షల ఎకరాలు



డిండితో 3.61లక్షల ఎకరాలు పురోగతిలో ఉన్నాయి. పూడికలు చేయడం కట్టలు బలోపేతం చేయడం వంటి మరమ్మతులతో 21633 జలాశయాలు అభివృద్ధి చేయడంతో 15.05 లక్షల ఎకరాలకు మైనర్ ఇరిగేషన్‌తో కొత్తగా ఆయకట్టు వచ్చింది. దీని కోసం 5464 కోట్లు ఖర్చులు చేశారు. ఇప్పటి వరకు 9.61 టిఎంసిలు నిల్వనీటి సామర్థ్యం పునరుద్ధరించారు. 20లక్షల ఎకరాలకు నీటి భరోసా ఇచ్చారు. 2022 వరకు నీటి వనరుల అభివృద్ధితో కోటి మూడ లక్షల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరిగింది. మన రాష్ట్రంలోనే అత్యధిక వరి పండుతుంది. ఎఫ్ సి ఐ అత్యధికంగా బియ్యం సేకరణలో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది.

# పిండాలు పెట్టి ప్రజలను హింసించిన చరిత్ర కాంగ్రెస్,టిడిపిలదే: మంత్రి జగదీష్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు9:** పిండాలు పెట్టి ప్రజలను హింసించిన చరిత్ర కాంగ్రెస్, టిడిపిలదే... దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ అదే పనిచేస్తున్నదని,రేవంత్‌రెడ్డి ప్రజలకు పిండాలు పెట్టిన టిడిపి,కాంగ్రెస్‌లకు చెందిన వాడే కనుకే పిండాల గురించి మాట్లాడుతున్నారని మంత్రి జగదీశ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం బిఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కెసిఆర్‌కు పిండం,తద్దినం పెట్టడం గురించి మాట్లాడటం దారుణమని ధ్వజమెత్తారు. కెసిఆర్‌కు ఎందుకు పిండం పెడుతావ్.... పేదల బతుకుల్లో వెలుగులు నింపుతున్నందుకా... ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టినందుకు కెసిఆర్‌కు పిండం పెడతావా... తన ప్రాణాలు అడ్డం పెట్టి తెలంగాణకు ప్రాణం పోసినందుకు కెసిఆర్‌కు పిండం పెట్టాలనుకుంటున్నావా అని సూటిగా ప్రశ్నించారు. రేవంత్ పిండం పెట్టాలనుకుంటున్నది కెసిఆర్‌కు కాదు... తెలంగాణకు అని మండిపడ్డారు. రేవంత్ ఇంకా తెలంగాణ ద్రోహుల చేతుల్లో ఉన్నారని, పిసిసి అధ్యక్షుడిగా ఉండి ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడటం సిగ్గు చేటన్నారు. దివంగత మాజీ ప్రధాని,తెలంగాణ బిడ్డ పీవీకి సరైన అంత్యక్రియలు నిర్వహించని సంస్కారం లేని పార్టీకి రేవంత్ అధ్యక్షుడని ఘాటుగా విమర్శించారు. రేవంత్ మాట్లాడే భాషను కనీసం వాళ్ల ఇంట్లో నైనా ఒప్పుకుంటారా? 50లక్షల లంచం డబ్బుతో దొరికి టిడిపికి తద్దినం పెట్టినవ్.. కరెంటుతో పిచ్చి వ్యాఖ్యలు చేసి కాంగ్రెస్‌కు తద్దినం పెట్టినవని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ గనుక రాజకీయ కక్ష ప్రదర్శిస్తే రేవంత్ వాడుతున్న భాషకు రోడ్ల మీద తిరుగలేవన్నారు. రేపటి రోజుల్లో ప్రజల చేతిలో రేవంత్‌కు భంగపాటు తప్పదని హెచ్చరించారు. మాది కల్యాణ లక్ష్మీ, కెసిఆర్ కిట్, రైతుబంధు భాష, మీది పిండాల భాష,ప్రజలను చంపడం సంపాదించుకొవడమే మీకు అలవాటని మండిపడ్డారు. సిఎం కెసిఆర్‌కు, తెలంగాణ సమాజానికి రేవంత్ క్షమాపణ చెబితే మంచిది. క్షమాపణ చెప్పకపోతే ఏం చేయాలో తెలంగాణ సమాజానికి తెలుసునని అన్నారు. జగన్‌కే కాదు చంద్రబాబుకు కూడా ప్రగతి భవన్‌లో అతిథ్యం ఇచ్చామని తెలిపారు. తెలంగాణ వచ్చాక మాకు ఎవరితో శత్రుత్వం లేదన్నారు. గద్దర్ గురించి అజ్ఞాని రేవంత్‌కు ఏం తెలుసని మాట్లాడుతున్నాడని తెలిపారు. గద్దర్ జీవితం ఎవరికి వ్యతిరేకంగా మొదలైంది తెలుసా? గద్దర్ చరిత్ర తీద్దామా? గద్దర్‌కు ఫలానా వారే నివాళులర్పించాలని ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. గద్దర్ మాతో కలిసి పనిచేశారని, గద్దర్‌ను అడ్డుపెట్టుకుని శవ రాజకీయం చేస్తున్నది మేము కాదని, గద్దర్ గురించి మాట్లాడే అర్హత మాకే ఉందన్నారు. గద్దర్ ఆశయాలను చాలా నెరవేర్చామని, పూర్తిగా సాకారం చేస్తామని స్పష్టం చేశారు. గద్దర్ గురించి రేవంత్‌రెడ్డి మాట్లాడితే ఆయన ఆత్మక్షోభిస్తుందన్నారు. రేవంత్ ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీ ఖతమే, రేవంత్ అహంకారం,అతి తెలివితో కాంగ్రెస్‌ను కూడా మొత్తం ఖతం చేస్తారన్నారు.

# మీ శాఖల మీదే అవగాహన ఉండదు

## ట్విట్టర్ వేదికగా ఎపి మంత్రులపై నాగబాబు ధ్వజం

**హైదరాబాద్, అగస్టు 9, ప్రభాతవార్త:** మీ శాఖల మీదే మీకు అవగాహన ఉండదని జనసేన నేత కొణిదెల నాగబాబు ఆంధ్రప్రదేశ్ మంత్రులపై మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి గురించి కానీ, ఇతర విషయాలను గూర్చి కాని ఆలోచించకుండా పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంలా సినీ పరిశ్రమపై పడతారేంటని మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. దీనిపై వైసిపి మంత్రులు, ఇతర నాయకులు చిరంజీవి వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. అయితే వీరు మాట్లాడిన తర్వాత చిరంజీవి కానీ, పవన్‌కల్యాణ్ కానీ స్పందిచ లేదు. తాజాగా చిరంజీవి సోదరుడు, జనసేన నేత కొణిదల నాగబాబు స్పందించారు. ఈ మేరకు బుధవారం ట్విట్టర్‌లో వివిధ అంశాలను గూర్చి పోస్ట్ చేశారు. శ్రమను పెట్టుబడిగా పెట్టి, ప్రభుత్వానికి పన్నును అణాపైసలతో సహా కట్టి వినోదాన్ని చిత్ర పరిశ్రమ అందరికీ పంచిపెడుతోందన్నారు. చిత్ర పరిశ్రమలోని 24 క్రాఫ్ట్‌లకు అన్నం పెడుతున్న ఏకైక పరిశ్రమ అని పేర్కొన్నారు. నిజం మాట్లాడిన వ్యక్తి మీద ఆంధ్రా మంత్రులు విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. ఆయనతో ఫొటో దిగడం కోసం పడిగాపులు కాసిన వాళ్లంతా ఇప్పుడు ఆయనపైనే కారుకూతలు కూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆకాశం మీద ఉమ్మాలని చూస్తే అది మీ ముఖం మీదే పడుతుందని, మీ బతుక్కి మీ శాఖల మీద అవగాహన ఉండదని ఎద్దేవా చేశారు. అభివృద్ధి అనే పదానికి అర్థం తెలియదన్నారు. బటన్ నొక్కి కోట్ల రూపాయల్లో ముంచి వేల మందికి ఉచితాలు పంచిపెట్టడమే అభివృద్ధి అనుకుంటున్నారా అని నిలదీశారు. అభివృద్ధి చేయడానికి ఇంకేం మిగలలేదనుకుంటున్నారా, మీ ఆలోచనలు ఎంత క్షీణించి పోయాయో అజ్ఞానంతో కూడిన మాటలు వింటుంటే అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. ఈ దౌర్భాగ్యపు, దుర్మార్గపు పాలనకు ఎండ్ కార్డ్ దగ్గరలోనే ఉందన్నారు. నోట్ అని పెడుతూ కాలం గాలమేస్తే ప్రకృతే శత్రువవుతుందని, ఆరోగ్యాలు జాగ్రత్త అంటూ ట్విట్టర్ వేదికగా నాగబాబు వ్యాఖ్యానించారు.

# చిరంజీవి రాజకీయాలు నేరుగా మాట్లాడొచ్చు: సజ్జల

**విజయవాడ, ఆగస్టు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** చిరంజీవి రాజకీయాలు నేరుగా మాట్లాడవచ్చునని, మనస్సులో ఏదోకటి పెట్టుకుని పరోక్షంగా వ్యాఖ్యానించడం ఆయన స్థాయిని దిగజార్చుకోవడమని ఎపి ప్రభుత్వ సలహాదారులు, వైకాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.ఆయన సిఎం జగన్ సంక్షేమ కార్యక్రమాలను,సినిమా పరిశ్రమకు అందిస్తున్న సహకారాన్ని మెచ్చుకున్నా రన్నారు.అలాంటి వ్యక్తి ఇప్పుడు మనసులో ఏమైనా పెట్టుకుని మాట్లాడి ఉండవచ్చునన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో కేంద్రమంత్రిగా పనిచేసిన అనుభవం చిరంజీవికి ఉందన్నారు.ఆయన తమ్ముడు పవన కల్యాణ్ బిజెపితోనే ఉన్నాడన్నారు.మరి నేరుగా బిజెపి పెద్దలను కలిసి రాష్ట్రానికి కావాల్సినవి అడగవచ్చును కదా అని ప్రశ్నించారు.ఆ ఘనతే ఏదో ఆయన తీసుకోమనండన్నారు.చంద్రబాబు రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించడానికి అనేక రీతులో ప్రయత్నిస్తున్నారు.ఆయన, ఆయన కొడుకు, దత్త పుత్రుడు ద్వారా ప్రజలను




రెచ్చగొడుతున్నా రన్నారు. పుంగనూరు ఘటనతో చంద్రబాబు,పైశాచికానందం పొందారు. పుంగనూరు నుంచి రాష్ట్రమంతా అల్లరుకు ప్లాన్ చేసారన్నారు.ఎన్నికలు దగ్గర పడుతుంటే పవన్‌ను దగ్గర పెట్టుకొని చంద్రబాబు నాటకాలాడుతున్నారన్నారు. పుంగనూరు ఘటనలో చంద్రబాబు ఆధారాలతో సహా దొరికారన్నారు.పోలీసులు నిగ్రహంగా ఉండటంతో చంద్రబాబు పాచిక మారలేదన్నారు.ఆయన రెచ్చగొట్టి చేసిన అల్లరుతో ఆరుగురు పోలీసులు నష్ట పోయారు.ఒక కానిస్టేబుల్ కన్ను పోయిందన్నారు.దీనికి చంద్రబాబు బాధ్యుడన్నారు.చంద్రబాబు ఎన్ని కుట్రలు చేసినా అధికారంలోకి రాలేదన్నారు,ఈ మంచి పని చేసానని చెప్పుకోవడానికి ఏమీ లేక పోయినందునే అల్లరు సృష్టించి,ప్రజల మధ్యచిచ్చు పెట్టి ప్రయోజనం పొందాలని భ్రమపడుతున్నాడన్నారు.ఇక అది సాధ్యం కాదన్నారు.

# 105కోట్లతో 'అనంత' సెంట్రల్ వర్సిటీ క్యాంపస్

## రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

**విశాఖపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త :** అనంత పురంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో మంజూరు చేసిన 25పోస్టులకు (16టీచింగ్ , 9నాన్- టీచింగ్)గాను 19పోస్టులకు (13టీచింగ్, 6నాన్ టీచింగ్) అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసినట్లు కేంద్ర విదా ్యశాఖ సహాయ మంత్రి డాక్ట ర్ సుభాష్ సర్కార్ వెల్లడించారు. రాజ్యసభలో బుధవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ యూనివర్సిటీలో మంజూరైన పోస్టులను మిషన్‌మోడ్‌లో భర్తీ చేయా లని కేంద్ర విద్యాశాఖకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు సిబ్బందిని నియమించాలిసన బాధ్యత పార్లమెంట్ చట్టంద్వారా అటానమస్ హోదా పొందిన ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ పైనే ఉందని మంత్రి స్పష్టం చేశారు యూనివర్సిటీలో టీచింగ్ నార్ టీచింగ్ ఖాళీలు ఏర్పడటం వాటిని భర్తీ చేయడం నిరంతర ప్రక్రియని మంత్రి అన్నారు. యూనివర్సిటీ నిర్మాణానికి కేంద్రం 450 కోట్ల రూపాయలు మంజూరు చేయగా అందులో శాశ్వత క్యాంపస్ భవనాలు నిర్మాణానికి ఇప్పటి వరకు 105కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తెలి పారు. అనంతపురంలోని జేఎన్టీయూ ప్రాంగణంలో తాత్కాలిక క్యాంపస్ నుంచి సెంట్రల్ యూనివర్సిటీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు.



# ఎపిలో విద్యుత్ సమస్యలు పరిష్కారం

## సమ్మె నోటీసు ఉపసంహరించుకున్న ఉద్యోగ సంఘాలు: మంత్రి పెద్దిరెడ్డి

**విజయవాడ, ఆగస్టు9, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్ ఉద్యోగులు సమ్మెకు వెళ్లే ఆస్కారం లేదని రాష్ట్ర ఇంధన,విద్యుత్ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.వారి సమస్యలను పరిష్కారించామన్నారు.ఆ మేరకు మంత్రి వర్గ ఉప సంఘంతో ఉద్యోగ సంఘాల జరిపిన చర్చలు సఫలమయ్యాయన్నారు విద్యుత్తు జెఎసి 15శాతం పిట్‌మెంట్ కోరితే రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు.దీనికి ఉద్యోగుల సంఘం జెఎసిఅంగీకరించింది.పీఆర్సీతో సహా వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలతతో ఉందన్నారు.కొన్ని అంశాలపై విద్యుత్ ఉద్యోగులు, ప్రభుత్వం మధ్య అవగాహన కుదరాల్సివుంద న్నారు. చర్చలతో అది జరుగుతుందన్నారు. ఇందు కోసం మంత్రివర్గ ఉపసంఘం, విద్యుత్తు ఉద్యోగుల సంఘాలతో భేటీ ఏర్పాటు చేసామన్నారు.ఇంధన శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విద్యుత్ శాఖ ఉన్నతాధికారులుతో సిఎం జగన్ సమీక్షను బుధవారం ఉదయం నిర్వహించారు. అనంతరం ఈ సమీక్ష వివరాలను పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి మీడియాతో మాట్లాడుతూ విద్యుత్తు ఉద్యోగులు సమ్మె నోటీసులో కీలకంగా ప్రస్తావించిన 12 సమ స్యలపై మంత్రివర్గ ఉపసంఘం భేటీలో చర్చిస్తామ న్నారు. విద్యుత్తు ఉద్యోగుల సంఘాల నాయకు లను ఈ సమావేశానికి ఆహ్వానించామన్నారు. ఇప్పటికే వారి డిమాండ్లపై ప్రభుత్వం అధ్యయనం చేసిందన్నారు. ఉద్యోగులతో చర్చించి ఆమోద యోగ్యమైన పరిష్కారం చేస్తామ న్నారు. విద్యుత్ ఉద్యోగులు సమ్మెలోకి వెళ్ళరన్నారు. విద్యుత్తు ఉద్యోగుల సంఘం చైర్మన్ చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడుతూ సమ్మె చేసి వినియోగదారులను ఇబ్బందులకు గురిచేయాలని తమకు లేదన్నారు.ఇవాళ సాయంత్రం వరకు ప్రభుత్వంతో చర్చలకు సిద్ధంగా ఉన్నామన్నారు.

ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరిస్తే సమ్మెకు ఉపక్రమించమన్నారు..విద్యుత్తు ఉద్యోగుల పీఆర్సీ తదితరంశాలపై జరిగిన సమావేశంలో మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యామంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, జన్కో ఎండి చక్రధర్‌బాబు., విజిలెన్స్ జెఎండీ మల్లారెడ్డి, ఇంధనశాఖకు సంబంధించిన వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఈ ఒప్పందంపై యాజమాన్యంతో పాటు ఉద్యోగసంఘాల నాయకులు సంతకాలు చేసారు.అంతకు ముందు సాయం త్రానికి సమస్య పరిష్కారం కాకుంటే సమ్మె చేస్తామన్న ఉద్యోగలు సమ్మె నోటీసును ఉపసంహరించుకున్నట్లు విద్యుత్ ఉద్యోగుల జెఎసిప్రకటించింది.మాస్టర్ స్కేల్ రూ.2.60లక్షలు ఇచ్చేందుకు మంత్రి ఉపసంఘం ఆమోదం తెలిపింది.

# ఎపి సిఎం జగన్‌తో టిటిడి చైర్మన్ భూమన భేటీ



**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) నూతన చైర్మన్‌గా నియమితులైన ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో తన కుమారుడు అభినయరెడ్డితో పాటు కలిసారు. ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించారు. చిరు సత్కారం చేసారు. టిటిడి చైర్మన్‌గా తనకు అవకాశం కల్పించటంపై ఆయన సిఎం జగన్‌కు కృతజ్ఞ తలు తెలిపారు.గురువారం ఉదయం తిరుమల టిటిడి చైర్మన్‌గా భూమన కరుణాకరరెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అత్యంత సన్నిహితుడైన భూమ 1958 ఏప్రిల్5న వైఎస్సార్ జిల్లా నంద్‌లూరు మండలం ఈదరపల్లెలో జన్మించారు.ఆయన తిరుపతిలోని ఎస్వీ యూనివర్శిటీ నుంచి పట్టా పొందారు. అభ్యుదయ ఆలోచన విధానాలతో ఉండే కరుణాకర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌గా పనిచేసి అత్యంత గుర్తింపు పొందారు.

# 'స్కంద' షూటింగ్ కంప్లీట్

మాస్ మేకర్ బోయపాటి శ్రీను అఖండ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత ఉస్తాద్ రామ్ పోతినేనితోమాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్కంద' కోసంచేతులు కలిపారు.. తన హీరోలను మునుపెన్నడూ చూడని మాస్ గెటప్‌ల్లో చూపించటంలోపేరున్నబోయపాటి రామ్‌ను పూర్తిగా డిఫరెంట్‌లుక్‌లో చూపిస్తున్నారు.. కాగా మాసివ్ సెట్‌లో లీడ్‌పెయిర్ డ్యాన్సర్లపై చివరి పాటను చిత్రీకరించారు.దీంతో ఈచిత్రం షూటింగ్ పూర్తయింది..ఫొటోలో రామ్, శ్రీలీల దర్శకుడు బోయపాటి ,నిర్మాత శ్రీనివాస చిట్టూరి కలిసిఫ్యాన్సీ దుస్తుల్లో కన్పించారు..పోస్ట్‌ప్రొడక్షన్స్ పనులు కూడ శరవేగంగా



జరుగుతున్నాయి.. పాన్‌ఇండియా ప్రాజెక్టు కావటంతో దేశవ్యాప్తంగా ఇతర భాషల్లో కూడ దీన్ని జోరుగా ప్రచారం చేయాలనుకుంటున్నారు.. టీజర్,టైటిల్ గ్లింప్స్‌కు మంచి స్పందన తెచ్చుకున్నాయి..థమన్ స్వర పరిచిన ఈ పాటలో రామ్., శ్రీలీల ఎనర్జిటిక్ ఎలిగెంట్ డ్యాన్స్ మూమెంట్స్‌తో అందరిని ఆశ్చర్యపరిచారు. ఈసినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి..శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై భారీస్థాయిలో ఈచిత్రాన్ని శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తునా న్నరు. జీస్టూడియోస్‌సౌత్, పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రంప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# సోల్ ఆఫ్ సత్య: యోధుల గురించి సందేశం

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ తన స్నేహితులతో కలిసి ఓ సె ్పషల్ వీడియోను రూపొందించారు.. దేశంకోసం పోరాటం చేపసే అజ్ఞాత యోధులకు సంబంధించిన వీడియో అది..తాజాగా ఈ స్పెషల్ వీడియో నుంచి సత్య అనే పేరుతో ఓ టీజర్‌ను విడుదల చేశారు.. ఈస్పెషల్ వీడియోలో సాయి



ధరమ్‌తేజ్‌తో కలిసి స్వాతి నటించింది.. ఈ గ్లింప్స్‌ను మేకర్స్ సోల్ ఆఫ్ సత్య అని పేర్కొన్నారు.. వీడియో కూడ టైటిల్‌కు తగ్గట్టు ఉంది.. గ్లింప్స్‌ను గమనిస్తే సాయిధరమ్‌తేజ్, కలర్స్ స్వాతి పెళ్లిచేసుకోవటం ప్రేమతో కౌగిలించుకోవటం వంటి సన్నివేశాలు కన్పించాయి. ఈ మ్యూజికల్ పార్ట్‌లోని పాటను టాలెంటెడ్ సింగర్ శృతి రంజని కంపోజ్ చేశారు.. సత్య అనే స్పెషల్ వీడియోతో ఆమెమ్యూజిక్ డైరెక్టర్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించారు.. ఇందులోసాయిధరమ్‌తేజ్ సైనికుడిగా కన్పిస్తారు.. ఓ సైనికుడు భార్య దేశం కోసం చేసే త్యాగాలను చూపిస్తున్నారు.. ఇదే సత్యలోని ప్రధానమైన ఎమోషన్ అది చూసినపుడు భావోద్వేగంతో మన ఛాతి ఉప్పొంగేలా ఉంటుంది.. సాయి ధరమ్‌తేజ్, కలర్స్ స్వాతి తమదైన అద్భుతమైన నటనతో మ్యూజికల్ పార్ట్‌లో భావోద్వేగాలను ప్రకటించారు.. మరోసారి వారెంతో మంచి నటీనటులో ఈ పాటతో రుజువైందనే చెప్పాలి. దేశం కోసం పోరాటం చేసిన ఎందరో యోధులకు సంబంధించిన సందేశాన్ని తెలియజేయటానికి మేకర్స్ చేసిన ప్రయత్నం ఆకట్టుకుంటోంది.. సాయిధరమ్‌తేజ్‌తోపాటు ఆయన స్నేహితులు హర్షిత్‌రెడ్డి, నవీన్ విజయ్‌కృష్ణ ఈ మ్యూజికల్ షార్ట్‌లో భాగస్వాములుగా వ్యవహరించారు.. దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్‌పై బలగం వంటి బ్లాక్‌బస్టర్ అందించిన నిర్మాతలు హర్షిత్‌రెడ్డి, హన్షిత రెడ్డి రూపొందిస్తున్నారు.. నవీన్ విజయ్ కృష్ణ డైరెక్టు చేస్తున్నారు.






# బర్త్‌డే స్పెషల్‌గా 'గుంటూరు కారం' పోస్టర్లు

సూపర్‌స్టార్ మహేష్‌బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సూపర్ మాస్ ఎంటర్‌టైనర్ గుంటూరు కారం... కోసం ముచ్చటగా మూడోసారిచేతులు కలిపారు.. హారిక అండ్ హాసిని క్రియే షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఎన్.రాధాకృష్ణ(చినబాబు) ఈ సూపర్‌కాంబినేషన్‌లో రూపొందు తున్నఈచిత్రాన్ని భారీస్థాయిలోనిర్మిస్తున్నారు.. ఆగస్టు 9న సూపర్‌స్టార్ మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా స్టైలిష్ మాస్ అవతార్‌లో కన్పిస్తున్న మహేష్‌బాబు మాస్ పోస్టర్లను యూనిట్ విడుదల చేసింది.. పోస్టర్‌లో లుంగీ కట్టుకుని,కళ్లద్దాలు పెట్టుకుని, బీడీ కాలుస్తున్న మహేష్‌బాబు లుక్ అలాగే మరోఫొటోలో జీన్స్, బ్లాక్ టీ షర్ట్‌పై రెడ్ కలర్ షర్ట్ ఎర్రని తలపాగాతోప్రత్యర్థులతో తలపడుతు న్నట్టుగా మహేష్ కన్పించిన తీరు ఆకట్టుకుంది. ఇప్పటికే కృష్ణగారి జయంతి సందర్భంగా మాస్ స్ట్రైక్ పేరుతో విడుదల చేసిన గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది.. థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈచిత్రం షూటింగ్ ఆగస్టు ద్వితీయార్ధంలో పున: ప్రారంభంకానుంది.. ఈచిత్రాని ్న సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది జనవరి 12న సంక్రాంతి కానుక గా ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయనున్నారు. యువసంచలనం శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. మీనాక్షిచౌదరి మరో కథానాయికగా కన్పించనుంది.. టైటిల్‌కు తగ్గట్టుగా గుంటూరు కారం చాలా ఘాటుగా ఉంటుందని మేకర్స్ పేర్కొన్నారు.

# యూత్‌కు బాగా నచ్చుతుంది...



శ్రీసింహా కోడూరి హీరోగా నటించిన తాజా చిత్రం ఉస్తాద్..కావ్యా కల్యాణ్‌రామ్ హీరోయిన్‌గా నటించింది..వారాహి చలన చిత్రం , క్రిషి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై ఫణిదీప్ దర్శకత్వంలో రజనీ కొర్రపాటి, రాకేష్‌రెడ్డి గడ్డం, హిమాంక్ రెడ్డి దువ్వూరు ఈసినిమాను నిర్మించారు.. ఈచిత్రం ఈనెల 12న రిలీజ్ కానుంది.. ఈసందర్భంగా హీరోయిన్ కావ్యా కల్యాణ్‌రామ్ మీడియాతోమాట్లాడారు.. ఆమె మాటల్లోనే.. ఈచిత్రం ఈనెల 12న విడుదల అవుతోంది.. భారీ సినిమాలతోపాటు మా సినిమా రాబోతోంది..అయితే మా సినిమా కంటెంట్‌పై చాలా నమ్మకంగా ఉన్నాం.. చాలా ఇష్టపడి చేసినసినిమా ఇది..మాకు నచ్చిన సినిమా జనాలకు కూడ నచ్చితే బాగుంటుందనుకుంటున్న టెన్షన్‌కూడ ఉంది. సూర్య అనే పాత్రలో శ్రీసింహ కన్పించబోతునానరు.. హీరో తన బైక్‌ను ఉస్తాద్ అని పిలుచుకుంటాడు..తను టీనేజర్ నుంచి యువకుడిగా ఎదగటం, పైలట్‌గా జాబ్‌సంపాదించటం అనేది సినిమాలో ప్రధానాంశం..ఇందులో సూర్య ప్రేయసి మేఘనపాత్రలోనటించాను. సూర్యకి చటుక్కున కోపం వచ్చేస్తుంటుంది. అలాంటి వ్యక్తిని మెచ్యూర్డ్‌గా ఆలోచించేలామార్చే అమ్మాయి మేఘనగా ఉస్తాద్ చిత్రంలోకన్పిస్తాను. గౌతమ్ మీనన్‌గారు చాలా కీలకపాత్రలో నటించారు.. ఈచిత్రం యూత్ కు బాగా కనెక్ట్ అవుతుంది. ప్రమోషన్స్‌కోసం కాలేజీలకు వెళ్లాం..వాళ్ల నుంచి చాలా మంచి స్పందన వస్తోంది..తెలుగు హీరోయిన్స్‌కు అవకాశాలు రావటం లేదని ఎందుకనుకుంటు న్నారో తెలి యటం లేదు. నా విషయానికొస్తే నేను తెలుగు అమ్మాయి కావటం నాకు ప్లస్సే అయ్యింది..

**మెగాస్టార్ చిరంజీవి తాజా చిత్రం భోళాశంకర్.. మెహర్ రమేష్ తెరకెక్కిస్తున్నారు.. ఈచిత్రంలో తమన్నా, కీర్తిసురేష్, సుశాంత్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. రామబ్రహ్మం సుంకర ఈచిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. పాటలు, ట్రైలర్‌కు ఇప్పటికే మంచి స్పందన వచ్చింది. ఆగసు ్ట11న ఈచిత్రం విడుదలకానుంది.. ఈనేపథ్యంలో నిర్మాత అనిల్ సుంకరతో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**

**చిరంజీవితో సినిమా చేయటం అనేది ఎవరికైనా ఒక కల.. ఆ కల ఇంత త్వరగా నెరవేరుతుందని ఊహించారా? భోళాశంకర్ ప్రాజెక్టు ఎలా మొదలైంది?**

ఊహించలేదు.. కానీ ఇపుడది నెరవేరుతోంది.. నేను వచ్చేటప్పటికే చిరంజీవిగారు రాజకీయాల్లో ఉన్నారు.అలాంటపుడు సినిమా అనే ఆలోచన రాదు.. సరిలేరు నీకెవ్వరు సినిమా వేడుక కోసం చిరంజీవిగారిని ఆహ్వానించటానికి వెళ్లాం.. ఆయన్నితొలిసారి కలిసింది అపుడే.. సరదాగా

## భోళాశంకర్ అందరికీ కనెక్ట్ అవుతుంది:



మాట్లాడుతూ, మిమ్మల్ని ఎప్పటి నుంచో కలవాలని అనుకున్నానండీ ఫైనల్‌గా కలిశాను అని అన్నారు.. అపుడు ఆయన ఒక మాట అన్నారు. కలవటం ఏంటంటి సినిమా చేస్తున్నాం.. అన్నారు. నా దగ్గర వేదాళం కన్నడ రైట్స్ ఉన్నాయి. రమేష్‌గారు సరిలేరు నీకెవ్వరు గుంటూరు డిస్ట్రిబ్యూట్ చేశారు.. ఆ సమయంలోరోజూ కలిసి చిరంజీవిగారికి వేదాళం అయితే ఎలా ఉంటుందని మాట్లాడుకునేవాళ్లం.. అలా ఈసినిమా జర్నీమొదలైంది.

**చాలా మంది స్టార్స్‌తో సినిమాలు చేశారు కదా.. చిరంజీవితో చేయటం ఎలా అన్పించింది?**

చిరంజీవిగారి అనుభవం మా అందరికీ కలిసొస్తుంది.. ఆయన చాలా చురుగ్గా ఉంటారు. మనతో మాట్లాడుతూనే, సడన్‌గా షాట్‌రెడీ అయ్యిందని వాళ్లు రాకముందే తెలుసుకుని వెళ్లిపోతారు.. అటువైపు ఎపడు చూశారా? అని ఆశ్చర్యపోవటం మనవంతవుతుంది.. ఆయన సమయపాలన అద్భుతం.

**వేదాళం రీమేక్ ఎఎం రత్నంగారు చేద్దామని అనుకున్నారు కదా?**

ఎఎం రత్నంగారు నాకు బాగా క్లోజ్...వేరే వాళ్లకి అయతే ఇచ్చేవాళ్లు కాదేమో.. సినిమా ఇండస్ట్రీలోకి రాకముందు నుంచి ఆయన అంటే నాకు చాలా ఇష్టం.. ఎన్నో గొప్పగొప్ప సినిమాలు తీశారు.. ఆయన్నికలవటమే ఒక మంచి అనుభవం...మా మధ్య మంచి అనుబంధం ఉంది. వేదాళం మొదట హిందీలో చేయాలని అనుకున్నాను.. అయితే ఇపుడు ఆయనే చేస్తున్నారు.. కన్నడలో ఓస్టార్‌హీరోతో చేద్దామని సన్నాహాలుచేస్తుండగా, ఈలోగా చిరంజీవిగారు డేట్స్ ఇవ్వటంతో కన్నడను పోస్ట్‌పోన్ చేసి భోళాశంకర్ చేశాం.

**దర్శకుడు మెహర్ రమేష్‌కు చాలా విరామం వచ్చింది కదా.. దాని ప్రభావం ఈచిత్రంపై ఉంటుందా?**

అలా ఏం ఉండదండి... పాత, కొత్త ఎఫెక్ట్‌లు ఉండవు.. ప్రజంట్ సినిమా ఎలా వచ్చిందనేది ముఖ్యం... నాకూ సామజవరగమన కి ముందు సినిమా ఇవ్వగానే ఒక ఎఫెక్ట్ ఉండేది.. ప్రతిసినిమా డిఫరెంట్. దేనికదే ప్రత్యేకం.

**మీ సినిమాలకు అనుకున్న బడ్జెట్ కంటే దాదాపు నలభై శాతం ఎక్కువ అవుతుంది.. కారణం ఏంటి?**

నా ఒక్కరిదే కాదండీ... అన్ని సినిమాల బడ్జెట్‌లు ఎక్కువవుతాయి.. పదేళ్ల ముందుకి ఇప్పటికీ అన్నీ పెరిగాయి... పదేళ్ల నాటి కారు పేమెంట్స్, బత్తాలకి ఇప్పటికీ చాలా తేడాలు వచ్చాయి. నాకు సినిమాపైపూర్తి అవగాహన ఉంటుంది. ఎక్కడ ఏం జరుగుతుందో తెలుస్తుంది...

# 'ఖుషి' అమేజింగ్ లవ్‌స్టోరీ: విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ, సమంత హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం ఖుషి. ఈచిత్రం ట్రైలర్‌ను తాజాగా హైదరాబాద్‌లో విడుదలచేశారు.. యూనిట్ సభ్యులు పాల్గొన్నారు..ఈ ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంది..ఈచిత్రాన్ని శివ నిర్వాణ తెరకెక్కించారు.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్‌యెర్నేని, వై.రవి శంకర్ నిర్మిస్తున్నారు. పాన్‌ఇండియా రేంజ్‌లో సెప్టెంబర్ 1న ఈచిత్రం రిలీజ్‌కు రెడీ అవుతోంది..



ట్రైలర్ విడుదల కార్యక్రమంలో విజయ్ దేవరకొండ మాట్లాడారు.. ఇదొక మంచి అమేజింగ్ ఫిల్మ్ అన్నారు. క్యూట్‌లవ్‌స్టోరీ అన్నారు. దేశవ్యాప్తంగా ప్రేక్షకులు మా కథకు కనెక్ట్ అవుతారని అన్నారు.. మన సంప్రదాయాలు, కుటుంబ బంధాలు,వివాహ వ్యవస్థ వంటి అంశాలతో ముడిపడిన చిత్రమన్నారు.ఇలాంటి చిత్రంలో భాగస్వామి కావటం ఆనందంగా ఉందన్నారు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, దర్శకుడు శివ, హీరో విజయ్ మా సంస్థలో ఈసినిమా చేసే అవకాశం కల్పించారని అన్నారు. ఆగస్టు 15న ప్రీరిలీజ్ వేడుక జరగుతుందన్నారు.సెప్టెంబర్ 1న చిత్రాన్ని విడుదలచేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో మైత్రీ సిఇఒ చెర్రీ, డిపిఒ జి.మురళి,సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్, దర్శకుడు శివ నిర్వాణ తదితరులు మాట్లాడారు.

# దయా సీజన్2 చాలా పెద్ద స్పాన్‌తో తెరకెక్కిస్తా: పవన్ సాదినేని



రీసెంట్‌గా టాక్ ఆఫ్‌ది టౌన్‌గా మారిన వెబ్‌సిరీస్ దయా.. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈవెబ్ సిరీస్ స్ట్రీమింగ్ అవుతోంది.జేడీ చక్రవర్తి, ఈషా రెబ్బా, నంబీషన్ రమ్య, కమల్‌కామరాజ్ తదితరులు కీ రోల్స్‌చేసిన ఈ వెబ్‌సిరీస్‌ను ఎస్వీఎఫ్ ప్రొడక్షన్‌లో శ్రీకాంత్ మొహతా, మహేంద్ర సోని నిర్మించారు.. బిగినింగ్‌టు ఎండింగ్ దయా వెబ్‌సిరీస్‌ను ఇంట్రెస్టింగ్‌గా రూపొందించారు.. దర్శకుడు పవన్ సాదినేని దయా సూపర్‌హిట్ అయిన నేపథ్యంలో తన సంతోషాన్ని పంచుకున్నారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. వెబ్‌సిరీస్‌కు వస్తున్న స్పందన సంతోషాన్నిస్తోందనానరు.. సినిమా ఫస్ట్‌షో చూసినట్టు స్ట్రీమింగ్ మొదలైనప్పటి నుంచి మా వెబ్‌సిరీస్ చూస్తున్నారని అన్నారు. ప్రతిచోటా మంచి స్పందన వస్తోందన్నారు.. జేడీ చక్రవర్తిగా రిని దయా అని పిలుస్తున్నారని తెలిపారు. జేడీ చక్రవర్తిని దయా క్యారెక్టర్ కోసం సెలక్ట్ చేయటం హాట్‌స్టార్ నిర్ణయం అన్నారు. దయా సిరీస్‌లో మీరు చూసిందంతా ఒక గ్లింప్స్ మాత్రమే అన్నారు. దయా, అలివేలు క్యారెక్టర్లు మెయిన్‌గా చూశారని, అసలైన కథ, ట్విస్టులు సెకండ్ సీజన్‌లో ఉంటాయన్నారు.. ఈ సిరీస్‌ను ప్రారంభించి నపుడు చాలా తక్కువ రిసోర్సులతోచేశామని, ఇది క్లిక్ అయితే ఇన్వెస్ట్‌మెంట్స్ పెరుగుతాయని అన్నారు.. సెకండ్ సీజన్‌ను గ్రాండ్‌గా చేయొచ్చనిఆశించామని అన్నారు.. మేం ఎక్స్‌పెక్ట్ చేసినట్టే ఫస్ట్‌భాగం మంచి హిట్ అయ్యిందని, ఇక సెకండ్ సీజన్‌ను మరింత పెద్ద స్పాన్‌తో ఇంకా ఇంట్రె స్టింగ్‌గా చేయబోతున్నామని తెలిపారు.దయా సజీన్1కు డబుల్ స్కేల్‌లోసీజన్ 2 ఉంటుందన్నారు. స్క్రిప్టు మొత్తం సిద్ధమైందని, అన్ని కుదిరాక వెంటనే సెట్స్‌మీదకు తీసుకెళ్తామని తెలిపారు..గీతాఆర్ట్ ్సలో నేనొక సినిమాకు అగ్రిమెంట్ చేసుకున్నానని, పెద్ద క్యాస్టింగ్‌తో ఆ సినిమా ఉంటుందన్నారు.. అది నాడ్రీమ్‌ప్రాజెక్టు అనుకోవచ్చని అన్నారు..

# ఆది పినిశెట్టి, హన్సిక 'పార్ట్‌నర్' రిలీజ్ డేట్

ఆది పినిశెట్టి, హన్సిక ప్రధాన పాత్రల్లో మనోజ్ ధమోధరన్ దర్శకత్వంలోరూపొందిన ఫాంటసీ కామెడీ అండ్ కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్'పార్ట్‌నర్'.. ఫన్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఎంఎస్ మురళీధర్‌రెడ్డి నిర్మాతగా బిజి గోవింద్‌రాజు సమర్పణలో తెలుగు, తమిళంలో ఏకకాలంలో ఆగసు 25న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నారు.. ఈమేరకు మేకర్ ్స ప్రకటించారు.. ఇప్పటికీ ఈచిత్రం నుంచి విడుదలైన పాటకు మంచి స్పందన వచ్చింది.. ఆగస్టు15న ట్రైలర్‌ను విడుదల చేస్తున్నారు.. హిలేరియస్ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన పార్ట్‌నర్ అవుట్ అండ్ అవుట్ కామెడీతో ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆకట్టుకునేలా ఉంటుం దన్నారు.. మేం నవ్వించటానికి రెడీ, మీరు నవ్వటానికి రెడీయేా? అని అన్నారు.. యోగిబాబు ప్రధానపాత్ర పోషిస్తు న్నారు.. పల్లక్ లల్వానీ, పాండి రాజన్,రోబోశంకర్ ఇతర ముఖ్య పాత్రల్లో కన్పించనున్నారు.



# 'పెద్దకాపు-1' చివరి పాట పొల్లాచ్చిలో చిత్రీకరణ

సెన్సిబుల్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో విరాట్‌కర్ణ హీరోగా సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ ఆఖండను అందించిన ద్వారకా క్రియేషన్స్ మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మిసు్తన్న న్యూఏజ్ పొలిటికల్ డ్రామా 'పెద్దకాపు-1'.. ఈచిత్రంనుంచి ఇప్పటివకే విడుదలైన టీజర్, ఫస్ట్‌సింగిల్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రంలోని చివరి పాట చిత్రీకరణ బుధవారం నుంచి పొల్లాచ్చిలో జరుగుతోంది.. లీడ్‌పెయిర్‌పై గ్రాండ్‌గా చిత్రీకరిస్తున్న ఈపాటకు రాజు సుందరం కొరియోగ్రఫీ అందిస్తున్నారు.. ఈ



పాట చిత్రంలో ప్రత్యేకంగా నిలవనుంది.. ఈ పాటతోసినిమా షూటింగ్ పూర్తవుతుందని తెలిపారు. అణచివేత, ఘర్షణల నేపథ్యంలో సాగే సినిమా అన్నారు..టీజర్‌లో శ్రీకాంత్ అడ్డాల కథ,కథనాన్ని మనుపెన్నడూ చేయని విధంగా చాలా కొత్తగా ప్రజెంట్ చేశారని అన్నారు. టీజర్ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటోందన్నారు.. మిక్కీజే.మేయర్ స్కోర్ చేసిన ఫస్ట్ సింగిల్ చనువుగా చూసిన.. పాట సోషల్‌మీడియాలో మెలొడీ ఆఫ్‌ది సీజర్‌గా చార్ట్‌బస్టర్ హిట్ అయ్యిందన్నారు.. హీరో విరాట్ కర్ణ ప్రమోషనల్ కంటెంట్‌తోఆకట్టుకుంటున్నారు.. తొలిసినిమా అయినప్పటికీ ఎంతోఅనుభవం ఉన్న నటుడిలా ఇంటెన్స్ రోల్‌లో చాలా సహజంగా కన్పించి ఆకట్టుకున్నారు.

# చిరుధాన్యాల సాగుతో జాతీయ అవార్డు



భూమిని నమ్ముకుంటే ఎప్పటికైనా పైకి వస్తాం అన్నది అంజమ్మ నమ్మకం. ఆ విశ్వాసమే వ్యవసాయ కూలి అయిన ఆమెని 10 ఎకరాలకు యజమానయ్యేలా చేసింది. సేంద్రియ పద్ధతిలో చిరుధాన్యాలు సాగు చేస్తూ జాతీయ స్థాయిలో అవార్డులు సాధించిన గంగ్వార్ అంజమ్మ తాజాగా ఐరాస రూపొందించిన వెబ్ మ్యాగజైన్‌లో స్థానం దక్కించుకుని ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు.

సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలంలోని గంగ్వార్ గ్రామం నడిమిదొడ్డి అంజమ్మ సొంతూరు. వ్యవసాయ కూలీగా జీవితాన్ని మొదలుపెట్టిన తొలిరోజుల్లోనే సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించే డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డిడిఎస్)లో సభ్యురాలిగా చేరారామె. 30 ఏళ్ల క్రితమే మహిళా సంఘాలు ఏర్పాటు చేసి నెలకు రూ.5చొప్పున పొదుపు చేయించి.. పాడి గేదెలు, ఎడ్లు ఇప్పించిందీ సంస్థ. ఆ పొదుపుబాటలో నడించిన అంజమ్మ ఆవులు గేదెలు, మేకలు కోళ్ల పెంపకంతో 30 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని కష్టపడ్డారు. అధిక దిగుబడుల కోసం అంతా రసాయనిక ఎరువులు వాడుతుంటే అంజమ్మ మాత్రం అటు వైపు చూడకుండా తాను నమ్ముకున్న సేంద్రియ ఎరువులు, చిరుధాన్యాల పంటలనే సాగుచేస్తూ ముందుకు సాగారు. సొంతభూమిని కొనుగోలు చేశారు. మా పొలాన్ని మేమే దున్నుకుని, పశువుల ద్వారా వచ్చే ఎరువును వాడటం వల్ల పెట్టుబడి తగ్గింది. మిశ్రమ పంటలు వేయడం వల్ల ఒకటి దెబ్బతిన్నా, మరోదాని ద్వారా లాభం పొందొచ్చు. నా అనుభవాలు ఇతరులకు ఉపయోగపడాలని డిడిఎస్ అధ్వర్యంలో దేశం మంతా తిరిగి రైతులకు అవగాహన కల్పించేదాన్ని. 20 దేశాలకు పైగా తిరిగి సేంద్రియ వ్యవసాయంపై అవగాహన తీసుకొచ్చా' అంటారు అంజమ్మ.

**విత్తన బ్యాంకు ఏర్పాటు...**బహుళజాతి కంపెనీలు తయారుచేసే విత్తనాల కోసం ఏటా రైతులు పడే అవస్థలు చూస్తూనే ఉన్నాం. అంజమ్మ మాత్రం అలా కాదు. ఏటా పంట కోతలు కాగానే వాటిలోంచి మేలిరకం గింజలను తీసి విత్తనాలుగా దాచిపెడుతున్నారు. సేకరించిన గింజలని దేశీయ పద్ధతిలో వెదురు బుట్టల్లో బూడిద, వేపాకు కలిపి ఆవు పేడతో మూతలు (పైకప్పు) వేస్తూ భద్రపరుస్తుంటారు. వీటిని పంటలు సీజన్‌లో రైతులకు అందజేసి కోతలు పూర్తికాగానే రెట్టింపు ధాన్యం తీసుకుంటారు. దీని వల్ల ఏటికేడు విత్తనాలు ఎక్కువ అవుతుంటాయి. ఇలా సేంద్రియ వ్యవసాయం, చిరుధాన్యాల సాగు,



విత్తనాల నిల్వ, కిందిస్థాయి నుంచి ఎదిగిన తీరుతో గడిచిన పదేళ్లలో రాష్ట్ర, జాతీయ స్థాయుల్లో అనేక అవార్డులు సొంతం చేసుకున్నారు అంజమ్మ. 2015లో ఈమెకు కేంద్ర ప్రభుత్వం 'ప్లాంట్ జీనోమ్ సేవియర్' అవార్డు అందజేసింది. తాజాగా అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరాన్ని పురస్కరించుకుని ఐక్యరాజ్య సమితిలోని ఫుడ్ అండ్ అగ్రికల్చర్ విభాగ వెబ్ మ్యాగజైన్‌లో స్థానం దక్కించుకుని అందరి ప్రశంసలు పొందుతున్నారు అంజమ్మ. ❑

# అతిగా రుద్దేయకండి..

నాన్‌స్టిక్ పాత్రల్లో వంట చేయడం సులువు. కడగడం కూడా సౌకర్యం.. అంటూ చాలామంది ఈ తరహావి వాడటానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు అయితే, వీటిని సరిగా ఉపయోగించకపోతే.. పైన వేసే టెఫ్లాన్ కోటింగ్ కరిగి అనారోగ్య సమస్యలకు కారణ మయ్యే ప్రమాదం ఉందంటారు నిపుణులు.



- నాన్‌స్టిక్ పాత్రల్ని వాడే ముందు కాస్త బేకింగ్ సోడా వేసి గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేయాలి. ఇలా చేస్తే వీటిల్లో పేరుకున్న రసాయనాల తాలూకు వ్యర్థాలు తొలగిపోతాయి. అయితే ప్రతి వంటకానికీ నాన్‌స్టిక్ పాత్రలను వాడకుండా అడుగంటే వేపుళ్లు, కూరల కోసం మాత్రమే ఎంచుకుంటే మేలు. అప్పుడే ఎక్కువకాలం మన్నుతాయి.
- ఎక్కువ మంటపై పెడితే వేడికి నాన్‌స్టిక్ పాత్రల్లో వాడే టెఫాన్ కోటింగ్ పోతుంది. వీలైనంత తక్కువ మంటమీదే వీటిల్లో ఉడికించాలి. ఈ పాత్రల్లో వండే పదార్థాలను కలిపేందుకు ప్లాస్టిక్ లేదా చెక్క గరిటెలను మాత్రమే వాడాలి. ఇనుము, స్టీల్, ఇత్తడి గరిటెలను వాడితే గీతలు పడి వంట చేయడానికి పనికి రాకుండా పోతాయి.
- ఈ పాత్రలను శుభ్రపరిచేందుకు స్టీల్, ప్లాస్టిక్ పీచులకు వాడకూడదు. ఎక్కువ ఘాటుగా ఉండే క్లీనింగ్ పౌడర్‌లను కూడా ఉపయోగించకూడదు. బలంగా రుద్దడం, తోమడం చేసినా పూతపోతుంది. వీలైనంత వరకూ వేడి నీళ్లు, లిక్విడ్ సోప్‌లతో మాత్రమే వీటిని శుభ్రం చేయాలి. ఆపై పొడివస్త్రంతో తుడిచి కాస్త నూనె రాసి భద్రపరుచుకోవాలి. ❑








# డబుల్ పెండెంట్ల సింగారం

పసిడి మెరుపులూ, నవరత్నాల తళుకులతో మెడకు అందాన్ని తెచ్చిపెట్టే.. నగలంటే మెచ్చని మగువలు ఉండరేమో! అందుకే ఎన్ని రకాలున్నా.. కొత్త డిజైన్లను కోరుకుంటూనే ఉంటారు. అలా వారిని మెప్పించడానికి ఇప్పుడు డబుల్ పెండెంట్ గొలుసులూ, హారాలూ వచ్చేశాయి. ఇటు సంప్రదాయ వస్త్రధారణకు నప్పేలా.. అటు ఆధునిక ఆహార్యాన్ని ఆహా అనిపించేలా తయారు చేసిన వీటిని చూస్తే ఫిదా అయిపోతారు.







# వర్షంలో తల తడిస్తే..

జుట్టురాలే సమస్య మిగతా కాలాలతో పోలిస్తే ఇప్పుడు ఎక్కువ. అధిక తేమ, వర్షంలో తడవడం మూలంగా దృఢత్వం తగ్గి జుట్టు ఎక్కువగా రాలి పోతుంటుంది. అలా కాకుండా ఉండాలంటే..

- వానాకాలంలో వారానికి రెండుసార్లు తలస్నానం చేయడం మంచిది. దీనివల్ల కుదుళ్లలో ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు నివారించ వచ్చు.
- తలను తుడవటానికి మెత్తని కాటన్ వస్త్రాన్ని లేదా తడిని పీల్చే మైక్రోఫైబర్ టవల్‌ని ఉపయోగిస్తే మంచిది.
- జుట్టుకు తగిన పోషకాలు అందించే సమతుల్య ఆహారం తీసుకోవడం ఉత్తమం. మొలకలు, ప్రొటీన్లు, బాదం వంటి డ్రైనట్స్ తీసు కోవాలి.



- ఎక్కువ గాఢత కలిగిన డై, కలర్ వంటివి వీలైనంత వరకు తగ్గిస్తేనే మంచిది.
- స్టైలింగ్ కోసం హెయిర్ స్ట్రెయిట్‌నర్ వంటి పరికరాలు వాడితే వాటి నుంచి వెలువడే వేడి జుట్టుని బలహీనం చేస్తుంది వెంట్రుకలు తెగిపోతాయి.
- జుట్టు ఒత్తుగా, దృఢంగా ఉండాలంటే వారానికి మూడు సార్లు మాడుని గోరువెచ్చని కొబ్బరి నూనెతో మర్దనా చేయాలి. ❑

# కొబ్బరి,జీడిపప్పు మైసూర్‌పాక్



**కావల్సినవి :** శనగపిండి- కప్పు, పచ్చికొబ్బరి తురుము-కప్పు, సన్నగా తరగిన జీడిపప్పు పలుకులు- ముప్పావు కప్పు, చక్కెర-రెండు కప్పులు, నెయ్యి-ముప్పావు కప్పు, యాలకులు- నాలుగు, నీళ్లు-ఒకటి ముప్పావు కప్పులు.

**తయారీ విధానమిలా :**
- శనగపిండిని జల్లెడపట్టుకుని, అరకప్పు నెయ్యి వేసి వేయించి పక్కన పెట్టుకోవాలి. మందపాటి గిన్నెలో చక్కెర, నీళ్లు పోసి తీగపాకం వచ్చేంత వరకు మరిగించాలి.
- తీగపాకం వచ్చిన తరువాత కొబ్బరి తురుము, జీడిపప్పు పలుకులు వేసి కలపాలి.
- ఇప్పుడు వేయించి పెట్టుకున్న శనగపిండి వేసికలపాలి.
- చివరిగా యాలకులను దంచి వేయాలి. ఈ మిశ్రమంలో మిగిలిన నెయ్యిని టేబుల్ స్పూను చొప్పున వేస్తూ కలుపుతూ ఉండాలి.
- నెయ్యి మొత్తం వేసిన తరువాత చక్కగా కలిపి, మిశ్రమం గట్టిపడక ముందే దించేయాలి.
- ఇప్పుడు నెయ్యి రాసి పెట్టుకున్న ప్లేటులో ఈ మిశ్రమాన్ని వేసి ఆరనివ్వాలి. పది నిమిషాల తరువాత ముక్కలుగా కట్ చేస్తే కొబ్బరి జీడిపప్పు మైసూర్ పాక్ రెడీ. ❑

# విలువలు పెంచడమే విరుగుడు



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** ఈ మధ్య కాలంలో దాంపత్య గొడవలు పెరుగుతున్నాయి. వివాహేతర బంధాలు అధికర అవుతున్నాయి. విడాకుల కేసులు ఎక్కువ అవుతున్నాయి. భర్తను చంపిన భార్య, భార్యను చంపిన భర్త ఉదంతాల వార్తలు ఎక్కువ అవుతున్నాయి. సహజీవనం పేరుతో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. కుటుంబ సభ్యులను కడతేర్చే వారి సంఘటనలు వార్తలకెక్కుతున్నాయి. అపరిపక్వ ప్రేమలు, ప్రేమ పేరుతో కిరాతకాలు పెరుగుతున్నాయి. మహిళలు, యువతుల అదృశ్యం కేసులు వెల్లడవుతున్నాయి. ఈ నేపథ్యంలో కొందరు బలహీన మనస్కులు భయాందోళనకు గురవుతున్నారు మా బంధువులలో ఒకామె ఇంటర్ చదివే కూతుర్ని అనవసరంగా అనుమానిస్తోంది. లేని పోనివి ఊహించుకుని రాసి రంపాన పెడుతున్నది. ఇటీవల ఆ అమ్మాయి ఎవరో ఒక అబ్బాయితో ఒంటరిగా మాట్లాడిందని తెలిసి చాల గొడవ పెట్టుకున్నది. దేవుని గుడిలో ప్రమాణం చేయాలని పట్టుపట్టింది. ఈ వాదన వివాదంగా మారడంతో ఆ అమ్మాయి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. సకాలంలో తెలుసుకుని చికిత్స చేయించడంతో బతికింది. నేను ఉండలేక జోక్యం చేసుకుని ఆమెకు కౌన్సెలింగ్ చేసే ప్రయత్నం చేశాను. అప్పుడు ఆమె తన మనసులోని భయాలు వ్యక్తం చేసింది. ఇప్పుడు లోకం తీరు ఎలా ఉందో తెలియదా? ఆడపిల్ల హదుల్లో లేక పోతే ఎలా అంటూ రోజు వార్తల్లో వచ్చే కథనాలు ఏకరువు పెట్టింది. ఈ నేపథ్యంలో సామాజిక కార్యకర్త అయిన నాకు కొన్ని అనుమానాలు ఉన్నాయి. అసలు సమాజంలో ఎందుకు ఇలాంటి మార్పులు వస్తున్నాయి. దీనికి బాధ్యులు ఎవరు. రిలేషన్‌షిప్ హత్యలు గోరాలకు కారణాలు ఏమి. స్వార్థం, అహంకారం, ఆధునిక పోకడలేనా? లేక పోతే ప్రవర్తనా లోపాలు, మానసిక రుగ్మతలు కూడ మూలాలుగా మారుతాయా? తదితర అంశాలపై అవగాహన కల్పించగలరు. అలాగే మా బంధువైన మహిళను మార్చడం ఎలాగో తెలపండి.

**- ఒక సోదరి, సామాజిక కార్యకర్త**



**జవాబు :** అమ్మా సామాజిక కార్యకర్తగా మీ స్పృహకు ధన్యవాదాలు. సమాజంలో అనేక సమస్యలు ఉన్న మాట వాస్తవం. వివాహేతర బంధాలు, లైంగిక నేరాలు, హత్యలు విడాకులు లాంటివి కొద్దిగా పెరిగిన మాట కూడా నిజమే. అయితే ఎక్కుడో ఒక చోట జరిగిన కొన్ని సంఘటనలు చూసి సమాజంలో అందరూ భయపడవలసిన అవసరం లేదు. రామాయణంలో శుర్పనక ఉందని చెప్పి ఆ రోజుల్లో అలాంటి వారు ఎక్కువగా ఉండేవారని అనలేముకదా? అలాగే ఇప్పుడు కూడ ఎక్కడో ఒక చోట అసాంఘిక శక్తులు ఉంటారు. దీనికి అనేక అంశాలను కారణాలుగా చెప్పవచ్చు. మీరు అన్నట్టు స్వార్థం, అహంకారం కూడ కారణాలే. అలాగే సమాజంలో వస్తున్న మార్పులు తలెత్తుతున్న పోకడలను మూలాలుగా చెప్పవచ్చు. చట్టాలలో వెసులుబాటుకూడ ఒక కారణంగా భావించాలి. ఆచార వ్యవహారాలు సామాజిక విలువలు క్షీణించడం, పాశ్చాత్య నాగరికత, నియంత్రణ లేకపోవడం వల్ల కొందరిలో నివురు కప్పిన నిప్పులా ఉన్న గుణదోషాలు గుప్పుమంటాయి. అలాగే కొన్ని సంఘటనలలో మానసిక రుగ్మతలు ప్రేరకాలుగా పనిచేస్తున్నాయి. భర్తను కాదని భార్య, భార్యను కాదన భర్త వివాహేతర సంబంధాలు పెట్టుకొవడాని ప్రవర్తనా లోపంగా భావిస్తాము. అయితే లోతుగా పరిశీలిస్తే కొందరిలో ఉన్న లైంగిక పరమైన ఉన్నత లక్షణాలు ప్రధానం అని తెలుస్తుంది. ఎక్కడో ఒకరికి తెగిపోయే విరిఫోయేనియా అనే లైంగిక రుగ్మత ఉంటుంది. వీరిలో విపరీత మైన వ్యామోహం కలుగుతుంటుంది. తమ కోర్కెలు తీర్చుకోవడానికి అడ్డదారులు వెదుక్కుంటారు. ఒక్కొక్కసారి వారిలో సైకోసిస్, బైపోలార్ డిజార్డర్ కూడ ఉండే అవకాశం ఉంది. ఇలాంటి వారు తమ కోర్కెలకు అవరోధాలు, అడ్డంకులు ఏర్పడినపుడు హత్యలు చేయడానికి కూడ సిద్ధపడే అవకాశం ఉంది. కొందరిలో డిప్రెషన్ తలెత్తి ఆత్మహత్యలకు పాల్పడుతుంటారు. అలాగే దాంపత్య సమస్యలకు కొన్ని అంశాలను కారణాలుగా చెప్పవచ్చు. ఆర్థిక సమస్యలు అహంకార పూరిత ప్రవర్తన, పెద్దల జోక్యం ప్రేమ రాహిత్యం, పెళ్లికి ముందు ప్రేమట సమస్యలకు ప్రేరణ కలిగిస్తుంటాయి. ఇలాంటి వారందరూ కలిసి సమాజంలో ఒక శాతం కూడ ఉండరు. అయితే మీడియాలో ఎక్కువగా ప్రచారం జరగడం వల్ల ప్రజలు భయపడుతున్నారు. ఆసక్తి వల్ల ప్రజలు కూడ ఇలాంటి వార్తలను ఎక్కువగా చదవడం, వినడం, ప్రచారం చేయడం చేస్తుంటారు. దీనివల్ల రేటింగ్ పెరుగుతుందన్న ఆశతో మీడియా ఈ తరహా వార్తలను ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. కాబట్టి భయం వీడి వీటి పట్ల అవగాహన పెంచుకుని, సమాజంలో అవగాహన పెంచండి. ప్రభుత్వం, విద్యా సంస్థలు, మీడియా కూడ ఇందుకు తగిన కృషి చేస్తే మంచిది. కాగా మీ బంధువుల ఆమె అనవసర భయానికి గురవుతుండవచ్చు. దీనితో లేనిపోని భయాలు పెంచుకుని, అవమానంతో కూతుర్ని వేధిస్తుండవచ్చు. కావున ఆమెకు నిపుణుల ద్వారా కౌన్సెలింగ్ చేయిస్తే మంచిది. మొత్తం మీద సమాజంలో విలువలు పెంచడం అసాంఘిక చర్యలకు విరుగుడుగా పనిచేస్తుందని గుర్తించండి. ❑

వ్యథ

# కాదు సుమా కల! నిజమేలే !!

**ధూలియాలో సాయి** భక్తుడు రావ్‌జీ బాలకృష్ణ ఉపాసనీ ఉండేవాడు. రావ్‌జీ కొడుకు అనారోగ్యానికి గురయ్యాడు. డాక్టర్లు ఆశ వదులుకున్నారు. ఆ రాత్రి బాలుని వద్ద డాక్టరు, రావ్‌జీ ఉన్నారు. రామ్‌జీగాఢ నిద్రలో ఒక కలగన్నాడు. ఆ కలలో సాయిబాబా తన కొడుకుకు ఊది రాస్తున్నట్లు అనిపించింది. రామ్‌జీని చూస్తూ సాయి ఇప్పుడు ఇంకా బాధపడకు, కొన్ని గంటలలో నీ కొడుక్కి చెమట పడుతుంది. అతడి పరిస్థితి మెరుగవుతుంది. అతడు పూర్తిగా కోలుకున్నాక షిరిడీకి తీసుకురా అన్నారు. రావ్‌జీ నిద్రలేచాడు. రాత్రి రెండు గంటలయింది. కొడుకుని గమనిస్తూ కూర్చున్నాడు. సాయి చెప్పినట్లే జరిగింది. కొడుకు శరీరానికి చెమటలు పట్టాయి. అది చూసి అక్కడనే ఉన్న డాక్టరు కూడా ఆశ్చర్యపోయాడు.

షిరిడీ నుండి శ్యామా ఉత్తరం వ్రాసాడు. అందులో సాయి బాబా ధూలియాకు వెళ్ళి నా స్నేహితుని చూచినట్లు చెప్పారు. నా స్నేహితుడు ఎవరంటే నీ పేరు చెప్పారు ఇంకా సాయిబాబా అప్పుడప్పుడు ధూలియాకు పోతుంటానని చెప్పారు. ఇలా వ్రాయి అని కూడా చెప్పారు అని ఉన్నది. కుర్రవాడు ఆరోగ్యవంతుడవుతున్నాడు.

రావ్‌జీ, భార్య, కుర్రవాడు షిరిడీకి బయలుదేరారు. దారిలో కోపవర్గాంలో దిగి స్నానం చేశారు. ఇక షిరిడీకి బయలు దేరారు బండిలో, రావ్‌జీ మధ్యాహ్న ఆరతికి సాయి సన్నిధిలో ఉండాలనే తపనతో ఉన్నాడు. ఈ విషయమై బండి వానితో గొడవ కూడా జరిగింది. షిరిడీలో ఆరతి సమయమయింది. కాసేపు ఆగమన్నారు సాయి. ధూలియా నుండి బంధువులు రాబోతున్నారు అన్నాడు సాయి శ్యామాతో. రావ్‌జీ ధూలియా నుండి సాయి దర్శనానికి బయలుదేరుతామని ఎవరికి ఉత్తరం వ్రాయలేదు. కనుక రావ్‌జీ వస్తాడని శ్యామా ఊహించలేదు.



రావ్‌జీకుటుంబంతో షిరిడీకి వచ్చి సాయి సన్నిధి చేరాడు. సాయి ఆ కుర్రవానిని దగ్గరకు తీసుకుని నీకు ఒంట్లో బాగాలేనప్పుడు, నేను మీ ఇంటికి వచ్చి నిన్ను చూచాను, నీకు తెలు సా? అన్నారు. ఆ మాటలు విన్న రావ్‌జీకి మరింత ఆశ్చర్యం కలిగింది. అంటే, ఆ రోజు రాత్రితనకు వచ్చింది కలకాదన్నమాట. నిజమేనన్నమాట, సాయిపై మరింత ప్రేమ కలిగింది రావ్‌జీకి. రావ్‌జీ అంతటి ప్రేమ మనకూ కలుగును గాక.

**- యం.పి.సాయినాథ్**

ఆధ్యాత్మికం

## అరుదైన రికార్డుతో సూర్యభాయ్!



**గయానా:** టి20 నంబర్‌వన్ బ్యాటర్ తిరిగి లయలోకి వచ్చాడు. కొన్నిరోజులుగా ఫామ్‌లేక సతమతం అవుతున్న సూర్యకుమార్ యాదవ్ వెస్టిండీస్‌తోజరిగిన మూడో టి20లో చెలరేగి పోయాడు. 44 బంతుల్లోనే 83 పరుగులుచేసాడు. వాటిలో పదిఫోర్లు, నాలుగు సిక్స్‌లున్నాయి. ఈక్రమంలోనే ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ గానిలిచిన సూర్య పలు రికార్డులుసాధించాడు. తొలిమ్యాచ్‌లో 21, రెండో మ్యాచ్‌లో ఒకే ఒక్కపరుగుతోనే వెనక్కివెళ్లినా మూడో మ్యాచ్‌లో మాత్రం ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలుచూపించాడు. ఈమ్యాచ్‌లో 160 పరుగుల లక్ష్యంతో భారత్ బరిలోకి దిగింది. ఓపెనర్ యశస్విజైస్వాల్ ఔట్ అయ్యాకక్రీజులోకి వచ్చాడు సూర్య. తోటి బ్యాటర్లు పరుగులుచేసేందుకు ఇబ్బందులుపడిన పిచ్‌పైనే సిక్సులు ఫోర్లతో చెలరేగాడు. అంతర్జాతీయ టి20 క్రికెట్‌లో అత్యంత వేగంగా వందల సిక్స్‌లు కొట్టిన ఆటగాడిగానిలిచాడు. టి20ల్లో అత్యధికపరుగులుసాధించినభారత బ్యాటర్ల జాబితాలో నాలుగోస్థానంలో ఉఆన్నడు. ఈ జాబితాలో వెటరన్ బ్యాటర్‌శిఖర్ ధావన్‌ను అధిగమించాడు. సూర్యకుమార్‌యాదవ్ అంతర్జాతీయ టి20ల్లో ఇప్పటివరకూ 49 ఇన్నింగ్స్‌లో 1780 పరుగులుచేసాడు.స్ట్రైకరేటు 174కపైగా ఉంది. శిఖర్‌ధావన్ 68 మ్యాచ్‌ల్లో 126కుపైగాస్ట్రైక్‌రేటుతో 1759 పరుగులుసాధించాడు. అంతకుముందు రోహిత్‌శర్మ, కోహ్లీలు కూడా అంతర్జాతీయ టి20ల్లో వంద సిక్సులు బాదారు. రోహిత్‌శర్మ 140 ఇన్నింగ్సలో 182 సిక్సర్లు బాదితే కోహ్లీ 107 మ్యాచ్‌ల్లో 117 సార్లు సిక్స్‌లుకొట్టాడు. కెఎల్‌రాహుల్ 99, యువరాజ్‌సింగ్ 74, హార్థిక్ పాండ్య 68 సిక్స్‌లు సాధించారు.

## ఐసిసి ర్యాంకింగ్స్‌లోకి తిలక్‌వర్మ ఎంట్రీ!



**న్యూఢిల్లీ:** విండీస్‌తో జరుగుతున్న ఐదు టి20 మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా తరపున అరంగేట్రంచేసిన తిలక్‌వర్మ ఐసిసి ర్యాంకింగ్స్‌లోకి వచ్చాడు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకూ జరిగిన మూడు మ్యాచ్‌ల్లో తిలక్‌వర్మ మంచి ఆటప్రదర్శించాడు. వరుసగా మూడుసార్లు 30కిపైగా స్కోర్లుచేసాడు. ఈ ప్రదర్శనలతో ఐసిసి ర్యాంకింగ్స్‌లోకి ప్రవేశించి 46వ స్థానంలో నిలిచాడు. స్పిన్నర్ కులదీప్ యాదవ్ టి20 ర్యాంకింగ్స్‌లో ఏకంగా 36 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం ఆతడు 51వ స్థానంలో ఉన్నాడు. వెస్టిండీస్‌పై భారత్ మూడు వన్డేల సిరీస్‌ను 2-1 తేడాతో కైవసంచేసుకుంది. ఈ సిరీస్‌లో సత్తాచాటిన ఇషాన్‌కిషన్, శుభ్‌మన్‌గిల్ వన్డే ర్యాంకింగ్స్‌లో కెరీర్‌లో బెస్ట్ రేటింగ్ పాయింట్లు సాధించారు. శుభ్‌మన్‌గిల్ 743 రేటింగ్‌పాయింట్లతో ఐదోస్థానంలో ఉంటే బాబర్ అజామ్ 886తో అగ్రస్థానంలో ఉన్నాడు. దక్షిణాఫ్రికా ఆటగాడు డసెన్ 777తో రెండోస్థానంలో ఉన్నాడు. పాక్ ఆటగాళ్లు ఫకర్‌జమాన్ 755, ఇమామ్ ఉల్ హక్ 745 పాయింట్లతో మూడునాలుగుస్థానాల్లో ఉన్నారు. ఇషాన్‌కిషన్ తొమ్మిదిస్థానాలు మెరుగుపడి 36వ స్థానంలో ఉన్నాడు. ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్య బ్యాటర్ల విభాగంలో పదిస్థానాలు మెరుగుపడి 71వస్థానంలో ఉంటే ఆల్‌రౌండర్ల కేటగిరీలో ఐదుస్థానాలు పెరిగి 11 వస్థానంలో ఉన్నాడు. బౌలర్ల విబాగానికొస్తే విండీస్‌పై వన్డే సిరీస్‌లో ఎనిమిది వికెట్లు తీసిన శార్దూల్‌ఠాకూర్‌మూడుస్థానాలు మెరుగుపడి 30వస్థానానికి వచ్చాడు. కుల్‌దీప్‌యాదవ్, నాలుగుస్థానాలు మెరగుపడి పదోస్థానంలో ఉన్నాడు.




## ఊహించినట్లే భారత్ పాక్ మ్యాచ్ రీషెడ్యూల్

### మొత్తం తొమ్మిది మ్యాచ్‌లు రీషెడ్యూలుచేసిన ఐసిసి

**న్యూఢిల్లీ:** ముందునుంచి ఊహిస్తున్న విధంగానే భారత్ పాకిస్తాన్‌లమధ్య జరగాల్సిన మ్యాచ్ రీషెడ్యూలు అయింది. ఈమ్యాచ్‌తోపాటు మొత్తం తొమ్మిది మ్యాచ్‌లను రీషెడ్యూలుచేసారు. కొత్తషెడ్యూలును అధికారికంగా ఐసిసిప్రకటించింది. అక్టోబరు1 5న భారత్ పాకిస్థాన్‌మ్యాచ్ జరగాలి. భద్రతా కారణాలరీత్యా ఒకరోజుముందుగానే అంటే అక్టోబరు 14న మ్యాచ్‌నిర్వహిస్తారు. వేదికలో ఎలాంటిమార్పులేదు. తొలుతప్రకటించిన షెడ్యూలులో కేటాయించిన వేదికల్లోనే మ్యాచ్‌లుంటాయి. ఢిల్లీ వేదికగా అక్టోబరు 14న జరగాల్సిన అఫ్ఘన్ ఇంగ్లండ్ మ్యాచ్ అక్టోబరు 15న జరగనున్నదిజ. హైదరాబాద్‌లో 12వ తేదీ జరిగే పాకిస్థాన్ శ్రీలంక మ్యాచ్ రెండురోజుల ముందే నిర్వహిస్తారు. అక్టోబరు 13న లక్నోలో జరిగే ఆస్ట్రేలియా పాకిస్థాన్ మ్యాచ్‌ను అక్టోబరు 12న నిర్వహిస్తారు. చెన్నై వేదికగా అక్టోబరు 14న జ రిగే న్యూజిలాండ్ బంగ్లాదేశ్ మ్యాచ్ అక్టోబరు 13న జరుగుతుంది.ధర్మశాలలో నవంబరు 11న డే అండ్‌నైట్‌మ్యాచ్‌గాజరిగే ఇంగ్లండ్ బంగ్లాదేశ్ మ్యాచ్ ఉదయం పదిన్నరకే ప్రారంభిస్తారు. ఆస్ట్రేలియా బంగ్లాదేశ్ మ్యాచ్ ఒకరోజు ముందు అంటే నవంబరు 11న నిర్వహిస్తారు. ఇంగ్లండ్ పాకిస్థాన్ మ్యాచ్ ఒకరోజు ముందుగా నవంబరు 11న జరగనుండగా భారత్‌నెదర్లాండ్‌మధ్య బెంగళూరు వేదికగాజరిగే మ్యాచ్ ఒకరోజు ఆలశ్యంగా నవంబరు 12వ తేదీకి రీషెడ్యూలుచేసారు.

## ఒక్క యేడాదిలో రూ.1159 కోట్లు ట్యాక్స్ కట్టిన బిసిసిఐ




**న్యూఢిల్లీ:** ప్రపంచక్రికెట్‌లో అత్యంత సంపన్నమైన బోర్డు బిసిసిఐఅని ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ఒకదశలో జట్టుకు జీతం కూడా ఇవ్వలేనిస్థితిలో ఉన్న బిసిసిఐ తర్వాత అనూహ్యంగాపెరిగింది. ప్రస్తుతం సంపాదనలో ఇతర క్రికెట్‌బోర్డులకు అందనంత ఎత్తులో ఉంది. అలాగే ప్రభుత్వానికికట్టే పన్నులు కూడాపెరిగాయి. ఈ లెక్కలను ప్రభుత్వం తాజాగా వెల్లడించింది.2021-22 సంవత్సరంలో బిసిసిఐ ఏకంగా 1159 కోట్ల ఆదాయపు పన్ను చెల్లించిందని తెలిపింది. అంతకుముందు ఏడాదికంటే 37శాతం ఎక్కువ అని తెలిపింది. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్‌చౌదరి వివరాలిస్తూ గతఐదేళ్లలో బిసిసిఐనుంచి ప్రభుత్వానికి పన్నులరూపంలో వచ్చిన వివరాలను ఆయన తెలిపారు. మొత్తం 4298 కోట్లరూపాయలు పన్నుచెల్లించిందన్నారు. 2021లో కరోనావల్ల 844.92 కోట్లు కట్టిన బోర్డు 2019-20లో 882.29 కోట్లు, 2019లో 815.08 కోట్లు, 2017లొఒ 596.63 కోట్లు కట్టింది.2021-22లో 1159 కోట్లు ఒకేమొత్తంచెల్లించింది. 2022లో 7606 కోట్లు ఆదాయం వస్తే 3064 కోట్లు ఖర్చుచేసింది. ఇతరత్రా వచ్చిన మొత్తంనుంచి 1159 కోట్లు కేంద్రానికి పన్నులుచెల్లించింది. బిసిసిఐ వద్ద గతేడాదికి 4542 కోట్ల మిగులునిధులు ఉనానయని, 2021లో అది 1650 కోట్లుకాగా 2019-20లో 2700 కోట్లు అని ఆ మొత్తాలకు బోర్డు పన్నుకట్టిందని కేంద్ర మంత్రి వివరించారు. 2023నుంచి ఐదేళ్లపాటు ఐపిఎల్ మీడియా హక్కులను 48,390 కోట్లకు విక్రయించింది. ప్రపంచంలోనే రెండో సంపన్న లీగ్‌గా ఐపిఎల్ వచ్చింది. అంతకుముందు సోనీకి మీడియా హక్కులు 8200 కోట్లకు అమ్మింది. తర్వాత ఐదేళ్లకు 2018-22 వరకూ స్టార్‌స్పోర్ట్స్ 16,347.50కోట్లు చెల్లించి ఐపిఎల్ హక్కులుసాధించింది.

## ఆసియాకప్ వన్డే టోర్నీకి పాక్‌జట్టు ఇదే..

**కొలంబో:** శ్రీలంక వేదికగా ఆగస్టు 22నుంచి 26వరకూ ఆఫ్ఘనిస్థాన్‌తోజరిగే మూడు మ్యాచ్‌లవన్డేసిరీస్‌కోసం, ఆగస్టు 20నుంచి సెప్టెంబరు 17వరకూ పాకిస్థాన్ శ్రీలంక దేశాలు సంయుక్తంగా నిర్వహించే ఆసియాకప్ వన్డే టోర్నీకోసం పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు జట్టును ప్రకటించింద.ఇ ఈజట్టుకు బాబర్ ఆజమ్ నాయకత్వం వహిస్తాడు. షాదాబ్‌ఖాన్ వైస్‌కెప్టెన్‌గా ఉంటాడు. ఈజట్టులోకొత్తగా ఫహీమ్ ఆష్రాఫ్,సౌద్‌షకీల్, తయ్యాబ్ తాహిర్‌లో చోటుసాధించారు. పేలవ ఫామ్‌కారణంగా షాన్‌మసూద్‌పై వేటుపడింది. గాయంనుంచి రికవరీకాని ఇహసానుల్లాను ఇంజమామ్ నేతృత్వంలోని సెలక్టర్లు ఎంపికచేయలేదు. జట్టులో అబ్దుల్లా షఫీక్, ఫహీమ్ అష్రాఫ్,ఫకర్‌జమాన్, హారీస్ రౌఫ్; ఇఫ్తికార్ అహ్మద్, బాబర్ ఆజమ్, ఇమామ్ ఉల్ హక్, మహ్మద్ హ్యారీస్, మహ్మద్‌ణవాజ్, మహ్మద్ రిజ్వాన్, షాదాబ్‌ఖాన్, మహ్మద్ వసీం జూనియర్,నసీంషా, ఆఘా సల్మాన్, సౌద్‌షకీల్, షాహీన్ ఆఫ్రిది,తయ్యాబ్ తాహిర్, ఉసామా మీర్‌లు ఉంటారు. మూడు వన్డేల్లో రెండు హంబన్‌తోట్టైలోను, మరోటి కొలంబోలో జరుగుతాయి.

## నాలుగో టి20లో అమీతుమీకి సిద్ధం

**గయానా:** వెస్టిండీస్ గడ్డపై రెండు వరుస పరాజయాలతర్వాత నిలదొక్కుకున్న టీమిండియా నాలుగో టి20కి సిద్ధం అవుతోంది. మూడో టి20లో ఏడు వికెట్లు తేడాతో విజయంసాధించిన భారత్‌జట్టు మూడురోజులబ్రేక్ తర్వాత శనివారం నాలుగో టి20 విండీస్‌తో ఆడుతుంది. నాలుగోమ్యాచ్ విజయం సాధిస్తే ఐదు టి20ల సిరీస్‌ను 2-2తో సమంచేసి ఆఖరిపోరును డిసైడర్‌గా మార్చాలని హార్థిక్‌సేన భావిస్తోంది. నాలుగో టి20లో గెలిచి మరోమ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసంచేసుకోవాలని విండీస్ మొండిపట్టుతో ఉంది. నాలుగో టి20 మ్యాచ్ ఇపుడు ఆసక్తిగా మారింది. మూడోట ఇ20లో కీలక మార్పుచేసిన టీమిండియా అదే కాంబినేషన్‌కొనసాగిస్తోంది. ఇషాన్‌పై వేటువేసిన మేనేజ్‌మెంట్ యశస్వికి ఛాన్స్ ఇచ్చినా నిరాశపరిచాడు.

ఆతనికి మరో ఛాన్స్ ఇస్తారనిఅంచనా. అయితే బౌలింగ్‌లో ఎలాంటి మార్పులుండవు. ఆవేశ్‌ఖాన్,ఉమ్రాన్‌మాలిక్‌లను తీసుకుంటేముకేష్‌ను పక్కనపెడతారు. సిరీస్ రేసులో నిలవాలంటే గెలిచేమ్యాచ్‌కావడంతో టీమిండియా ప్రయోగాలకు రాదని అంచనా. తిలక్‌వర్మ, సూర్యకుమార్‌లు మంచి ఫామ్‌లోకి రావడం నాలుగోమ్యాచ్‌కు కలిసొచ్చే అంశం. జైస్వాల్, గిల్‌లు బోణీచేస్తే భారత్‌కు భారీ స్కోరే వస్తుంది. బౌలర్లలో కుల్దీప్ యాదవ్, చాహల్‌మంచి ప్రదర్శన చేసారు. అదేజోరు కొనసాగిస్తే టీమిండియాకు తిరుగే ఉండదు. కీపర్ సంజూశాంసన్‌కూడా సత్తాచాటితే భారత బ్యాటింగ్‌కు ఢోకా ఉండదు. ఇక తుదిజట్టుపరంగాచూస్తే యశస్విజైస్వాల్,శుభ్‌మన్‌గిల్, సూర్యకుమార్‌యాదవ్, తిలక్‌వర్మ, హార్థిక్ పాండ్యా, సంజూశాంసన్, అక్షర్‌పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్షదీప్‌సింగ్,ముకేష్‌కుమార్‌లు ఉంటారని తెలుస్తోంది.



# వాణిజ్యం

## టిసిఎస్‌తో ప్రభుత్వం డీల్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఇ-కామర్స్ దిగ్గజ కంపెనీలతో పోలిస్తే గవర్నమెంట్ ఇ-మార్కెట్ ప్లేస్ ద్వారా పలు ఉత్పత్తులు సరస మైన ధరలకే లభిస్తాయి. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ప్రభుత్వ రంగ సంస్థల (పిఎస్‌యు) ఉద్యోగులకు మాత్రమే ఈ పోర్టల్‌లో కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. ఈ సేవలను మరింత మెరుగుపరిచేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. దేశీయ టెక్ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌తో భారత ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. మార్కెట్ ప్లేస్‌ను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా మార్చేందుకు తమతో భాగస్వామ్యం కుదిరినట్లు టిసిఎస్ ప్రకటించింది. సమయానుగుణంగా కొత్త సాంకేతికతతో ప్లాట్‌ఫారమ్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని పేర్కొంది. ఇప్పుడున్న ఇ-మార్కెట్ ప్లేస్ నియమాల సమ్మేళనంగామార్చనున్నట్లు టిసిఎస్ తెలిపింది. వివిధ భాషల్లో సేవలు అందించనున్నట్లు వెల్లడించింది. ఓపెన్ సోర్స్, ఓపెన్ ఎఐ కాంబినేషన్ నిర్మాణాన్ని తీసుకు రానున్నట్లు చెప్పింది. ఇంటర్ ఆపరేబిలిటీ, క్లౌడ్ న్యూట్రాలిటీని రూపొందిస్తామని వివరించింది. రాబోయే రోజుల్లో 6 రెట్ల జిఎంవి పెరుగుదలను అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. చిన్న, మధ్యతరహా




సంస్థల భాగస్వామ్యాన్ని మరింత పెంచే విధంగా జిఇఎం లో మార్పులు చేయనున్నట్లు టెక్ దిగ్గజం వెల్లడించిం ది. కొత్త విక్రేతలకు సులభ ఆన్ బోర్డింగ్ సహా వైవిధ్యమైన సెల్లర్ బేస్ తయారీకి ప్రయత్నిం చనున్నట్లు తెలిపింది. సప్లై చైన్, డేటా అనాలసిస్ మెరుగుపరచేందుకు, సంభావ్య మోసాలను అరికట్టేందుకు అధునాతన ఎఐ,ఎంఎల్ సాంకేతికలను వినియోగించనున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం మార్కెట్ ప్లేస్‌కు 70వేల కంటే ఎక్కువ కొనుగోలు సంస్థలు, 65 లక్షల ప్రొవైడర్స్, 8లక్షల చిన్న, మధ్య తరహా పరిశ్రమల సపోర్ట్ ఉంది. యేటా 2 లక్షల కోట్ల గ్రాస్ మర్చండైజ్ వాల్యూ (జిఎంవి) కలిగి ఉంది.

## 'ఎంపిఎల్' ఉద్యోగులకు ఉద్వాసన

**ముంబై, ఆగస్టు 9:** ప్రముఖ ఆన్‌లైన్ గేమింగ్, ఫాంటసీ స్పోర్ట్స్ స్టార్టప్ మొబైల్ ప్రీమియం లీగ్ మరోసారి ఉద్యోగులను తీసివేయనున్నట్లు తెలిసింది. తమ సంస్థలో పనిచేస్తున్న వారిలో 350 మంది ఉద్యోగులపై వేటు వేయనున్నట్లు తెలుస్తోంది. ఇది భారత్‌లో పనిచేస్తున్న వారిలో 50శాతానికి సమానం. ఆన్‌లైన్ గేమింగ్, క్యాసినో, గుర్రపు పందేలపై 28శాతం పన్ను విధించాలని జిఎస్ కౌన్సిల్ ఇటీవల నిర్ణయించింది. ఈ ప్రకటన చేసిన వారం తర్వాత ఎంపిఎల్ లేఆఫ్స్ వార్తలు రావడం విశేషం. జిఎస్‌టి కౌన్సిల్ తీసుకున్న నిర్ణయంతో పన్ను భారం 350 శాతం నుంచి 400 శాతానికి పెరిగింది. ఏదైనా కంపెనీ తన వ్యాపారంలో 50శాతం లేదా 100 శాతం




పన్ను భారం పెరిగినా భరిస్తుంది. కానీ ఒకే సారి ఇంతటి భారాన్ని భరించడం కష్టం. కంపెనీ వ్యయాలను తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. ఇలాంటి సమయంలో కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి రావచ్చు' అని ఎంపిఎల్ సహ వ్యవస్థాపకులు సాయి శ్రీనివాస్, సుధా మల్హోత్రా ఇ-మెయిల్ ద్వారా తమ సంస్థ ఉద్యోగులకు సందేశాలు పంపినట్లు తెలుస్తోంది. బెంగళూరు కేంద్రంగా పనిచేసే ఈ స్టార్టప్ ఈ యేడాదిలో ఉద్యోగుల తొలగింపులు చేపట్టడం ఇది రెండోసారి. గతేడాది మేలో ఇండోనేషియా మార్కెట్ నుంచి బయటకు వచ్చినప్పుడు 100 మందికిపైగా ఉద్యోగులను తమ సంస్థ నుంచి తీసివేసిన విషయం విదితమే. సాయి శ్రీనివాస్, సుధా మల్హోత్రా కలిసి 2018లో ఎంపిఎల్‌ను ప్రారంభించారు. ఆండ్రాయిడ్, ఐఫోన్లలో డైలీ ఫాంటసీ స్పోర్ట్స్, క్విజ్జింగ్, బోర్డ్ గేమ్స్, పజిల్, క్యాజువల్ గేమ్స్‌తో పాటు దాదాపు 60కిపైగా ఆన్‌లైన్ గేమ్స్‌ను ఈప్లాట్‌ఫాం నిర్వహిస్తోంది. ఆసియా, ఐరోపా, ఉత్తర అమెరికాల్లో కలిపి ఏకంగా 90 మిలియన్లకుపైగా యూజర్లు తమ యాప్‌లో రిజిస్టర్ అయినట్లు కంపెనీ తెలిపింది.

## 13% క్షీణించిన డీజిల్ వినియోగం

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ఈ యేడాది మే నెలలో చారిత్రాత్మక గరిష్టానికి చేరిన తర్వాత జూన్, జులై నెలల్లో దేశీయ పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గింది. దేశవ్యాప్తంగా వర్షాకాలం మొదలవడంతో మైనింగ్, నిర్మాణ కార్యకలాపాలు పరిమితం కావడంతో ఇంధన వినియోగం నెమ్మదించింది. పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ (పిపిఎసి) జులై నెలకు సంబంధించిన డేటా ప్రకారం, భారత్ డీజిల్ వినియోగం నెలవారీగా 13శాతం తగ్గి 69 లక్షల టన్నులకు పడిపోయింది. పెట్రోల్ కూడా 9శాతం క్షీణించి 29 లక్షల టన్నులకు చేరుకుంది. ఎల్‌పిజి వినియోగం 9శాతం పెరిగి 24 లక్షల టన్నులకు చేరింది. విమాన ఇంధన వినియోగం 3శాతం పెరిగి 6,64,000 టన్నులకు పెరిగింది. వాహన ఇంధనాలను తక్కువ డిమాండ్ ప్రయాణాలపై ప్రభావాన్ని ప్రతిబింబిస్తుంది. రుతుపవనాలు మైనింగ్, నిర్మాణ కార్యకలాపాలను ప్రభావితం చేశాయి. దీనికి తోడు వ్యవసాయ రంగం నుంచి డీజిల్ డిమాండ్ నెమ్మదించింది. ప్రయాణ, పర్యాటక కార్యకలాపాలు తగ్గుముఖం పట్టడంతో జూన్‌తో పోలిస్తే జులై ఇంధన గిరాకీ తగ్గిందని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ అధికారి ఒకరు తెలిపారు. రానున్న రోజుల్లో వ్యవసాయ రంగంలో నాట్లు వేసే సమయంలో డీజిల్ డిమాండ్ పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.



వర్షాల కారణంగా రాబోయే రెండు నెలల్లో వినియోగం తక్కువగానే ఉంటుందన్నారు. ఇక సాధారణంగా జూన్-సెప్టెంబర్ మధ్య తక్కువ మైనింగ్, నిర్మాణ కార్యకలాపాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

## రోజంతా నష్టాలు..చివర్లో లాభాలు

**ముంబై, ఆగస్టు 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఆరంభంలో నష్టాలు చవిచూసినప్పటికీ, ఆఖర్లో కొనుగోళ్లు కలిసొచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, విదేశీ పెట్టుబడులు ఔట్‌ఫ్లో కొనసాగడం వంటి పరిణామాలతో ఉందయం సూచీలు నష్టాల్లో కొనసాగాయి. మరోవైపు ఆర్‌బిఐ పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు, యుఎస్ ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా అప్రమత్తతకు కారణమయ్యాయి. చివరికి సెన్సెక్స్ 149.31 పాయింట్లు పెరిగి 65,995.81 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 61.70 పాయింట్లు పెరిగి 19,632.55 పాయింట్ల నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.83గా ఉంది. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, ఐటిసి వంటి షేర్లు పుంజుకున్నాయి. బజాజ్ ఫైనాన్స్, మారుతి సుజుకి, ఐసిఐసిఐ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ విల్మర్ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ఓ దశలో దాదాపు 5శాతం మేర నష్టపోయిన షేర్లు చివరికి ఎన్ఎస్ఇలో 3.88 శాతం క్షీణించి 377.70 రూపాయల వద్ద నిలిచాయి.



## అదానీ విల్మార్ వాటాల విక్రయం?

**ముంబై, ఆగస్టు 9:** అదానీ ఎంటర్‌ప్రైజెస్ విల్మార్ ఇంటర్నేషనల్ వాటాలను విక్రయించాలని అన్వేషిస్తున్నట్లు ఒక నివేదిక వెల్లడించింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ కొన్ని నెలలుగా అదానీ విల్మార్‌లో తన 44శాతం వాటాను సంభావ్య విక్రయాన్ని పరిశీలిస్తోంది. గౌతమ్ అదాన, ఆయన కుటుంబం వాటాల విక్రయం తర్వాత మైనారిటీ వాటాలను కలిగి ఉండొచ్చని వెల్లడించింది. గత వారం జూన్ త్రైమాసిక ఫలితాలను వెల్లడించిన అదానీ విల్మార్ మొదటి త్రైమాసికంలో నష్టాన్ని నివేదిందిచింది. వంట నూనెల ధరలు తగ్గుదలతో కంపెనీ లాభదాయకత దెబ్బతింది. అలాగే అదానీ విల్మార్ షేర్లు ఈ సంవత్సరం దాదాపు 36శాతం క్షీణించడంతో కంపెనీ విలువ సుమారు 6.2బిలియన్ డాలర్లకు చేరుకుంది. అదానీ కంపెనీలపై అమెరికా రీసెర్చ్ సంస్థ హిండెన్ బెర్గ్ అదానీ విల్మార్ అత్యంత వేగంగా వృద్ధిచెందుతున్న ఎఫ్‌ఎంసిజి కంపెనీ అంటూ నివేదికలో వెల్లడించింది.



## దిలీప్ బిల్డ్‌కాన్ లాభం రూ.12.31 కోట్లు

**ముంబై, ఆగస్టు 9:** మధ్యప్రదేశ్‌కు చెందిన దిలీప్ బిల్డ్‌కాన్ తొలి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను విడుదల చేసింది. తొలి త్రైమాసికంలోని మూడు నెలల్లోనే కంపెనీ విక్రయాలు రూ.2,200 కోట్లుగా నమోదయ్యాయి. ఈ క్రమంలో కంపెనీ లాభం రూ.12.31 కోట్లు నికర లాభాన్ని నమోదు చేసింది. ఇదే క్రమంలో ఎంపి ప్రభుత్వం నుంచి రూ.700 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్‌ను సంస్థ దక్కించుకున్న తర్వాత ఫలితాలు వెలువడ్డాయి. ఈ కంపెనీని 1987లో దిలీప్ సూర్యవంశీ స్థాపించారు. ప్రస్తుతం ఆయన దిలీప్ బిల్డ్‌కాన్ లిమిటెడ్‌లో ఛైర్మన్



అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ వ్యాపారంలో దిలీప్ దాదాపు 44 యేళ్ల సుదీర్ఘ అనుభవాన్ని కలిగి ఉన్నారు. జబల్పూర్ విశ్వవిద్యాలయం నుంచి సివిల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీని పొందారు. 2006లో కంపెనీ స్టాక్ మార్కెట్లలోకి అడుగు పెట్టింది. ప్రారంభంలో కంపెనీ అసలు పేరు దిలీప్ బుల్డర్స్‌గా ఉండేది. రెసిడెన్షియల్, కమర్షియల్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్‌లను నిర్మించడంలో కంపెనీకి అనుభవం ఉంది.

## 1.67 లక్షల మంది రిలయన్స్‌కు గుడ్‌బై!

**ముంబై, ఆగస్టు 9:** ప్రముఖ డైవర్సిఫైడ్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన రిటైల్, టెలికం విభాగాలకు భారీ ఎత్తున ఉద్యోగాలు రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో జియోకి 41వేల మంది, రిలయన్స్ రిటైల్‌లో లక్ష కంటే ఎక్కువ మంది ఉద్యోగులు రిజైన్ చేసినట్లు తెలిసింది. రిలయన్స్ వార్షిక నివేదిక ప్రకారం, సంస్థలో అట్రిషన్ రేటు 64.8 శాతం పెరిగింది. ఇటీవల కాలంలో రిలయన్స్ కంపెనీ ఇతర రిటైల్ స్టార్టప్‌ల ను కొనుగోలు చేస్తున్న విషయం విదితమే. అయితే ఉద్యోగుల సర్దుబాటు, అదే సమయంలో పెరిగిపోతున్న నియామకాలను అందిపుచ్చుకునేందుకు ఉద్యోగులు సంస్థను వదిలి వెళ్లినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. మొత్తంగా ఆర్థిక సంవత్సరం 2023లో 1,67,391 మంది ఉద్యోగులు రిలయన్స్ నుంచి వైదొలిగారు. ఇందులో రిటైల్, జియో విడిభాగాలు ఉన్నాయి. సంస్థకు రాజీనామా చేసిన వారిలో ఎక్కువ మంది జూనియర్‌లు, మిడ్ మేనేజ్‌మెంట్ స్థాయి ఉద్యోగులు ఉన్నట్లు రిలయన్స్ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగులు సంస్థకు రాజీనామా చేస్తున్నప్పటికీ, రిలయన్స్ ఆర్థిక సంవత్సరం 2023లో 2,62,558 మంది ఉద్యోగులను నియమించుకుంది. కొత్త ఉద్యోగుల్ని తీసుకునే పనిలో పడినట్లు వెలుగులోకి వచ్చిన నివేదికలు హైలెట్ చేస్తున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.